ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-3-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 56, పేజీలు : 10+4 వెల : 6.50

గవర్నర్ నజీర్‌తో సిఎం జగన్ భేటీ 2లో

పోలవరం ప్రాజెక్టు ఎత్తు 47.72 మీటర్లు: కేంద్రం

# పర్యాటకం పరుగులు

## విజయవాడ, విశాఖలో పలు కొత్తప్రాజెక్టులు

## భవానీ ద్వీపం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## టూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజి: సిఎం జగన్



**విజయవాడ. మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యాటక రంగంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఏపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోంది. ఇందులో భాగంగా పర్యాటక ప్యాకేజీని అమలులోకి తీసుకుని వచ్చింది. నది,సముద్ర తీర ప్రాంతాలను గుర్తించి అక్కడ పర్యాటకులను ఆకర్షించే అంశాలను అందుబాటులోకి తీసుకుని వస్తోంది. విశాఖ నగరంలోని బీచ్ తరహాలో సూర్యలంక తదితర బీచ్‌లను అభివృద్ధి చేస్తోంది.టూరిజాన్ని విస్తృతంగా అభివృద్ధి చేసే విధంగా పర్యాటక ప్రాంతాల్లో జాతీయ,అంతర్జాతీయ అతిధ్యేయ సంస్థలను ఆహ్వానిస్తోంది.ఆయా సంస్థలు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సహకారం లభించడంతో రూ.7వేల కోట్లకు పైగా పెట్టుబడులకు ముందుకు వచ్చినట్లు సమాచారం.లంబశింగి తదితర శీతల ప్రాంతాలు సహజసిద్ధ ప్రకృతి సోయగాలతో కూడిన ప్రదేశాలను మరింతంగా పర్యాటకులను ఆకర్షించే దిశలో అభివృద్ధి చేయాలన్న సీఎం జగన్మోహనరెడ్డి లక్ష్యాలకు అనుగుణంగా అక్కడ రిసార్టులు,ఇతర ఆకర్షణీయక అంశాలను ఏర్పాటు చేస్తోంది. ఓబరాయ్ వంటి హోటల్,రిసార్ట్ రంగంలో బ్రాండ్ ఇమేజ్ ఉన్న సంస్థలకు ఆ దిశలో ప్రభుత్వం అవకాశం కల్పించింది.ఇటీవల విశాఖలో జరిగిన జీఐసీలో సైతం కొన్ని పేరున్న సంస్థలు రాష్ట్రంలో పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఎంవోయిలను చేసుకున్నాయి.తాజాబడ్జెట్‌లో ప్రభుత్వం రూ. 1700కోట్లుపైగా పెట్టుబడులను కేటాయించింది.ఈ అంశాలన్ని దృష్టిలో ఉంచుకుని పర్యాటక రంగంలో తీసుకుని వచ్చే సంస్కరణలను దృష్టి పెట్టాలన సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటుగా నూతనంగా ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఈ విషయంలో అధికారులు ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రపంచ పర్యాటకరంగంలో ఏపికి తగిన స్థానం కల్పించాలన్నారు.రాజస్థాన్‌కు ధీటుగా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, పర్యాటకరంగానికి ఏపీ చిరునామాగా మారాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు. ఆతిధ్య రంగంలో సుప్రసిద్ధ కంపెనీల భాగస్వామ్యం తీసుకోవాలన్నారు.రాష్ట్రంలో 12నుండి 14 ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, అరకులో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలని సిఎం జగన్ సూచించారు. ఇతర ప్రాంతాలనుంచి వచ్చేవారికి చక్కటి అతిధ్యం,అంతకు మించి ఆయా ప్రాంతాలకు సంబంధించిన విశేషాలను వివరంగా తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఇందుకు హాస్పిలాలిటీలో శిక్షణ అవసరం ఉందన్నారు.ఆయా దేశాలు,రాష్ట్రాలనుంచి వచ్చిన వారి అభిరుచులను, మానసిక ఆసక్తిని గమనించి తదనుగుణంగా వారిని ఆహ్వానించాల్సి వుంటుందన్నారు.ఇందుకోసం హాస్పిలాలిటీ మేనేజ్‌మెంట్ కోర్సులతో కూడిన మంచి కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కళాశాలలో చదివి బయటకు ≫2



# దర్యాప్తు ఇంకా ఎంత కాలం?

## వివేకా హత్య కేసులో సిబిఐని ప్రశ్నించిన 'సుప్రీం'

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్త ప్రతినిధి:**మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్యకేసులో భారత అత్యున్నత న్యాయస్థానం సిబిఐపై అసహనం వ్యక్తంచేసింది. కేసును ఎంత కాలం దర్యాప్తు చేస్తారంటూ సిబిఐని ప్రశ్నించింది.మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో దర్యాప్తు అధికారిని మార్చాలంటూ దాఖలైన పిటిషన్‌పై సోమవారం సుప్రీంకోర్టులో విచారణజరిగింది.ఈ హత్య కేసులో ఏ5 నిందితునిగా ఉన్న శివశంకర్‌రెడ్డి భార్య తులసమ్మ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఈ విచారణను చేపట్టింది.తులసమ్మ దాఖలు చేసిన పిటిషన్‌పై గత విచారణ సందర్భంలో దర్యాప్తు పురోగతిపై సీల్డ్‌కవర్‌లో నివేదిక అందించాలని సీబీఐని ధర్మాసనం ఆదేశించింది.ఈక్రమంలో సీబీఐ ఈ కేసును విచారణ చేపట్టింది .సీబిఐ దర్యాప్తు తీరు చాలా అభ్యంతరకరంగా ≫2

# ప్రభుత్వ బంగ్లా ఖాళీ చేయండి



## అనర్హత వేటుతో రాహుల్‌కు లోక్‌సభ హౌసింగ్ కమిటీ నోటీసు

## రద్దుకానున్న ఇతర సదుపాయాలు?

**న్యూఢిల్లీ, మార్చి 27:** లోక్‌సభ ఎంపీ సభ్యత్వంపై అనర్హత వేటు పడిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి మరో షాక్ తగిలింది. ఆయన నివాసముంటున్న ప్రభుత్వ బంగ్లా ఖాళీ చేయాలని లోక్‌సభ హౌసింగ్ కమిటి నోటీస్ జారీ చేసింది. ఏప్రిల్ 22లోగా ఖాళీ చేసి వెళ్లిపోవాలని అందులో పేర్కొంది. ఎంపీగా అనర్హత వేటు పడినందున ప్రభుత్వ బంగ్లాలో ఉండేందుకు అర్హత లేదని స్పష్టం చేసింది. 2004 నుంచి లోక్‌సభకు ఎన్నికవుతున్న రాహుల్‌కు ఢిల్లీలోని తుగ్లక్‌మార్గ్‌లోని 12వ నెంబర్ బంగ్లాను కేటాయించారు. ఇటీవల రాహుల్‌కు ఓ కేసులో సూరత్ కోర్టు రెండేళ్ల జైలుశిక్ష విధించిన విషయం తెలిసిందే. కోర్టు తీర్పు వెల్లడైన మరుసటి రోజే రాహుల్ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ లోక్‌సభ సెక్రటేరియట్ నోటిఫికేషన్ జారీచేసింది. రాహుల్ ఎంపీ సభ్యత్వాన్ని కోల్పోవడంతో ఆయనకు ప్రభుత్వం కల్పించే సదుపాయాలు, ఇతర ప్రయోజనాలు కూడా రద్దు కానున్నాయని తెలుస్తోంది.

దేశంలోని దొంగల ఇంటిపేర్లన్నీ మోడీనే ఉంటున్నాయెందుకు? అంటూ 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దీనిపై గుజరాత్ బిజెపి ఎమ్మెల్యే ఒకరు పరువు నష్టం దావా వేశారు. సూరత్ కోర్టు రాహుల్‌ను దోషిగా తేల్చి రెండేళ్ల శిక్ష విధించింది. అయితే, తీర్పు వెలువడ్డ మరుసటి రోజే రాహుల్ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం పట్ల దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పుపై ఉన్నత న్యాయస్థానానికి వెళ్లే ఆలోచనలో రాహుల్ ఉన్నట్లు సమాచారం. ఏప్రిల్ 22లోగా పై కోర్టులో రాహుల్‌కు అనుకూలంగా తీర్పు వస్తుందా? లేదా? అన్నది వేచి చూడాలి. ఈలోగా ఏదైనా అనూహ్య పరిణామం జరిగితే తప్ప, రాహుల్‌కు కేటాయించిన ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేయక తప్పని పరిస్థితి.



సోమవారం సిఎం జగన్‌తో భేటీ అయిన ప్రపంచబ్యాంకు ఇండియాడైరెక్టర్ ఆగేస్టేతానె కౌమి

# కీలక రంగాల్లో ప్రపంచబ్యాంకు సాయం

## ఎపి దేశానికి ఆదర్శనీయంగా ఉందన్న ప్రపంచబ్యాంక్ డైరెక్టర్

## సిఎం జగన్‌తో బ్యాంకు ప్రతినిధుల భేటీ

**విజయవాడ. మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** విద్య, వైద్యం,వ్యవసాయరంగాల్లో ఏపీ ప్రభుత్వం ప్రపంచబ్యాంకు భాగస్వామ్యాన్ని ఆశిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శనీయంగా రూపొందించాలన్నదే తమ లక్ష్యమన్నారు.రాష్ట్రంలో మొత్తం పాఠశాలల రూపురేఖలను మారుస్తున్నామని,12 రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. భారత్‌లో ప్రపంచబ్యాంకు డైరెక్టర్ ఆగేస్టేతానె కౌమీ నేతృత్వంలోని బృందం సీఎం జగన్‌తో సోమవారం ఆయన మజిలీ కార్యాలయంలో భేటీ అయింది. ఈ సందర్భంగా ప్రపంచబ్యాంకు డైరెక్టర్ ఆగేస్టేతానె కౌమీ తాము రాష్ట్రానికి రావడం ఇదే తొలిసారని తెలిపారు.వివిధరంగాల్లో రాష్ట్రం వివిధరంగాల్లో ఏపీ ప్రభుత్వం చేరుకున్న లక్ష్యాలను నేరుగా గమనించినట్లు తెలిపారు.అందుకు సీఎం జగన్‌ను అభినందించారు. మంచివైద్యం, ఆరోగ్యం, మంచి విద్యను ఎలా అందించవచ్చు అన్న అంశానికి మీరు చక్కటి మార్గదర్శకంగా ఉన్నారని ప్రశంసించారు.నిర్దేశిత సమయంలోగా సేవలను పౌరులకు అందించడంలో మీరు గొప్ప ఉదాహరణగా నిలిచారన్నారు.దేశంలో దాదాపు 22 రాష్ట్రాలకు మేము రుణాలను ఇస్తున్నామన్నారు,వివిధ రంగాల్లో వృద్ధికోసం ఈ రుణాలు ఇస్తున్నామ న్నారు. మీ రాష్ట్రాన్ని ముందుకు సాగవచ్చునని ప్రపంచ బ్యాంకు డైరెక్టర్ ఆగేస్టేతానె కౌమీ వ్యాఖ్యానించారు.దేశంలో దాదాపు 22 రాష్ట్రాలకు తాము రుణాలను అందిస్తున్నామని తెలిపారు.వివిధ రంగాల్లో వృద్ధి కోసం ఈ రుణాలను ఇస్తున్నామన్నారు. మీ రాష్ట్రాన్ని మిగిలిన రాష్ట్రాలు ఆదర్శంగా,ఉదాహరణగా తీసుకుని ముందుకు కొనసాగవచ్చునన్నారు.రాష్ట్రంలో మా భాగస్వామ్యం చాలారోజులుగా కొనసాగుతుంది. వచ్చే పాతికేళ్లలో మీ విజన్, మీ మిషన్‌కు మా ≫2

# 21 రోజుల్లోనే భూ కేటాయింపులు

## పరిశ్రమల స్థాపనకు సత్వర చర్యలు

## వేర్ హౌసింగ్‌కి ఇండస్ట్రియల్ స్టేటస్

## పిపిపి కింద కొత్త ఇండస్ట్రియల్ పార్కులు

## వైఎస్సార్ ఎపి1 యాప్ ద్వారా 21 రోజుల్లో 96 క్లియరెన్స్‌లు

### 2023-27 ఇండస్ట్రియల్ పాలసీ ఆవిష్కరణ సభలో మంత్రి అమర్నాథ్ వెల్లడి



సోమవారం విశాఖలో నూతన పారిశ్రామిక విధానాన్ని ఆవిష్కరిస్తున్న పరిశ్రమల మంత్రి అమర్నాథ్, తదితరులు

**విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త:** సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ పారిశ్రామిక విధానాలను ఐదేళ్లకోసారి ప్రకటిస్తాయి. చాలావరకు ప్రభుత్వాలు పాలసీ కాలపరిమితి పూర్తయినప్పటికీ కూడా కొత్త పాలసీని తీసుకువచ్చేందుకు కొంత సమయం తీసుకుంటుంది. దీనివలన పారిశ్రామికవేత్తలు పలురకాల అసౌకర్యాలకు గురవుతుంటారు ఈ పరిస్థితికి స్వస్తిపలికి, ప్రస్తుత ఇండస్ట్రీయల్ పాలసీ కాలపరిమితి పూర్తి కాకుండానే 2023-27 సంవత్సరానికి సంబంధించి నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందించి రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి, ఉద్యోగ ఉపాధి కల్పనపై తనకున్న నిబద్ధతను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చాటుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు నూతన పారిశ్రామిక విధానాన్ని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సోమవారం విశాఖలో ఆవిష్కరించారు. అలాగే పరిశ్రమల అనుమతులకు సంబంధించిన వైయస్సార్ ఏపీ1 యాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసిన రంగాలకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈ కొత్త ఇండస్ట్రీయల్ పాలసీలో పెద్దపీట వేసిందని అన్నారు. అంతేకాకుండా పరిశ్రమల స్థాపనకు అవసరమైన 96 క్లియరెన్స్‌లను కేవలం 21రోజుల్లోనే మంజూరు చేసేందుకు వైయస్సార్ ఏపీ 1 అనే కొత్త యాప్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చిందని చెప్పారు. విశాఖ కేంద్రంగా వైఎస్సార్ ఏపీ 1 సెంటర్‌ని అందుబాటులో తీసుకురానున్నామని రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలలో జిల్లా పరిశ్రమల కేంద్రాలలో సబ్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నామని మంత్రి అమర్నాథ్ వివరించారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి కనబరిచే వారికి 21 రోజుల్లోనే భూ కేటాయింపులు చేస్తామని తెలియజేశారు. రాష్ట్రంలోని పారిశ్రామిక అభివృద్ధి అన్ని జిల్లాలకు విస్తరించనున్నామని చెప్పారు. పారిశ్రామిక అభివృద్ధి అన్నిజిల్లాలకు విస్తరించనున్నామని చెప్పారు. పారిశ్రామిక రంగంలో బీసీ ఎస్సీ, ఎస్టీ మైనారిటీ ఉమెన్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నామని మంత్రి వివరించారు. ఇటీవల జరిగిన గ్లోబల ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో 14సెక్టార్లను పరిగణలోకి ≫2

# వెంకన్న దర్శన టిక్కెట్ల కోటాకు 'కోత'!

## సామాన్యభక్తులకు అధికప్రాధాన్యత కోసమేనని టిటిడి 2లో

## వారాంతంలో పూర్తిగా విఐపి బ్రేక్ సిఫార్సులు రద్దుదిశగా యోచన!?



# వడ్డీకాసుల వాడికే జరిమానా!

## రూ.1014 కోట్లు చెల్లించాలని కేంద్రం హుకుం జారీ

### విదేశీ అజ్ఞాత భక్తుల కానుకలపై ఆర్‌బిఐ కన్నెర్ర

**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ భక్తులు వడ్డీకాసుల వేంకటేశ్వరునికి మొక్కుబడుల రూపంలో ముడుపు కట్టి కానుకలు,విరాళాలు చెల్లిస్తుంటారు. ఇలా విదేశాల్లో స్థిరపడిన భారతీయులు తమ ఇష్టదైవాన్ని, కులదైవాన్ని దర్శించుకునేందుకు తిరుమలకు వస్తున్నవారేగాక స్వయంగా రాలేని భక్తులు తమ ముడుపులను, కానుకలను విరాళాల రూపంలో వడ్డీకాసులవానికి పలు రకాలుగా చెల్లిస్తారు. ఇలా విదేశీభక్తులు ఆన్‌లైన్ ద్వారా (ఈ హుండీవిధానంలో) నగదు రూపంలో కానుకలు పంపుతారు. విరాళాల చెల్లింపుల్లో కొందరు భక్తులు తమ పేర్లను వెల్లడించడానికి ఇష్టపడరు. గోప్యత చూపుతారు. ఇలా వివరాలు వెల్లడించని సుమారు 26కోట్ల రూపాయలు అందాయి. ఆ మొత్తాన్ని ఎస్‌బిఐ టిటిడి ఖాతాలో జమచేయకుండా మూడేళ్ళుగా పక్కన పెట్టింది. దీనిపై నెలకొన్న సందిగ్ధత,సమస్యను పరిష్కరించాలని కోరుతూ టిటిడి కేంద్రానికి లేఖ రాసింది. లేఖలను పరిశీలించిన కేంద్ర హోంమంత్రిత్వశాఖ టిటిడికి 2019 సంవత్సరానికి సంబంధించి 1.014కోట్లు జరిమానా చెల్లించాలని పేర్కొంది. ఇటీవల కేంద్ర ఎఫ్‌సిఆర్‌ఎ విభాగం వార్షిక రిటర్న్‌లో ఇ హుండీలో కానుకలు వేసిన వారి చిరునామాలు లేవని ఉన్నతాధికారులకు లేఖ రాసింది. దీనిపై ఆర్‌బిఐ టిటిడికి మొత్తం 3.19 కోట్ల రూపాయలు జరిమానా విధించింది. ధార్మిక సంస్థకు కేంద్రం జరిమానా విధించడంపై కాంగ్రెస్ సీనియర్‌నేత జైరామ్‌రమేష్ ట్వీట్ ≫2

# అచ్చెన్న హత్యకేసులో ముగ్గురి అరెస్ట్


**కడప క్రైం, మార్చి 27, ప్రభాతవార్త:** కడప పశువైద్యశాల డిప్యూటీ డైరెక్టర్ అచ్చెన్న హత్య కేసులో ముగ్గురిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. అక్కడే పని చేస్తున్న తన కింది స్థాయి అసిస్టెంట్ సర్జన్ డా.సుభాష్‌చంద్రబోస్, కలసపాడుకు చెందిన అతని బావమరిది మావలూరు చెన్నకృష్ణ, అన్నమయ్య జిల్లా గుర్రంకొండ ఇందిరమ్మ కాలనీకి చెందిన బాలాజీ నాయక్‌లను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలోని పెన్నార్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ ఈ హత్యకు గల కారణాలను వివరించడంతో పాటు నిందితులను మీడియా ఎదుట హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పశువైద్య శాలలో పని చేసే అసిస్టెంట్ డైరెక్టర్ అచ్చెన్నకు అసిస్టెంట్ సర్జన్‌గా పని చేస్తున్న సుభాష్ చంద్ర బోస్‌లకు డ్యూటీ విధులకు సంబంధించి గత కొంత కాలంగా మనస్పర్థలు కొనసాగుతున్నాయని ఇందులో భాగంగా సుభాష్‌చంద్రబోస్‌కు జీతం రాకుండా అతని బ్యాంకు ఖాతాకు చెందిన సీఎంఎస్ మరియు ఎఫ్ఆర్ఎస్ సిస్టంల నుంచి అతన్ని తొలగించడంతో పాటు ప్రభుత్వానికి సరెండర్ చేయడం కారణంగానే సుభాష్‌చంద్ర అచ్చెన్నపై కక్ష పెంచుకొని ఎలాగైనా హత్య చేయాలన్న ఉద్దేశంతో అచ్చన్న హత్యకు పథకం రూపొందించి ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైందన్నారు. అచ్చెన్న ఈనెల 12వ తేదీ స్థానిక సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు ముగించుకొని బయటకు రాగానే సుభాష్‌చంద్రబోస్, అతని బావమరిది చెన్నకృష్ణ, బాలాజీ నాయక్‌లు కిడ్నాప్ చేసి ఓ కారులో ఎక్కించుకొని మద్యం సేవించుకుంటూ రాయచోటికి వెళ్లి అక్కడి నుంచి తిరిగి గువ్వల చెరువు ఘాట్ వద్దకు తీసుకెళ్లి అక్కడే కొట్టి చంపి పారేశారని ఎస్పీ తెలిపారు. అంతేకాకుండా అతన్ని సెల్‌ఫోన్‌ను సి.కె.దిన్నె కొండల్లో పారేశారన్నారు. అయితే ఈనెల 14వ తేదీ అచ్చన్న కుమారుడు తన తండ్రి కనిపించలేదని వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేయడంతో కిడ్నాప్ కేసు నమోదు చేసి ఆ కోణంలో కేసు దర్యాప్తును సీఐ నాగరాజు వారి సిబ్బంది ప్రారంభించడం జరిగిందన్నారు. విచారణలో భాగంగా అచ్చన్న సెల్ ఫోన్ కాల్ డేటా పరిశీలించి టవర్ లొకేషన్ మేరకు దర్యాప్తును ప్రారంభించగా ఇతని సెల్‌ఫోన్‌తో కనెక్ట్‌తో ఉన్న అదే విధంగా ఉన్న అసిస్టెంట్ డైరెక్టర్ సుభాష్‌చంద్రబోస్ అని తెలియడంతో అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా వాస్తవాలు బయటపడ్డాయన్నారు. తనకు జీతం రాకుండా చేయడంతో పాటు తన సహోద్యోగుల మధ్య అవమానకరంగా భావించి అచ్చెన్నను హత్య చేయాలనే ఉద్దేశంతో ఈనెల 11న పోరుమామిళ్ల లాడ్జిలో సుభాష్‌చంద్రబోస్,కలసపాడుకు చెందిన అతని బావమరిది చెన్నకృష్ణ, గుర్రంకొండకు చెందిన బాలాజీ ≫2



నిందితులను అదుపులోకి తీసుకుని మీడియాకు చూపుతున్న ఎస్పీ

### మరికొందరి పాత్రపై కొనసాగుతున్న దర్యాప్తు

### హత్యలో ప్రమేయం ఉన్న వారిని వదలం: ఎస్పీ అన్బురాజన్





సోమవారం ఎపి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలుసుకున్న ఏపీ హైకోర్టు జస్టిస్ జి.రామకృష్ణ ప్రసాద్

## కీలక రంగాల్లో ప్రపంచబ్యాంకు సాయం

≫ సహకారం కొనసాగుతుందని ప్రపంచబ్యాంకు డైరెక్టర్ ఆగేస్టేతానె కౌమీ తెలిపారు.మీ రాష్ట్రంలో డైనమిక్ పారిశ్రామిక రంగం, వైద్యరంగాలు ఉన్నాయి,మీరు జాతీయస్థాయిలో ఆదర్శనీయంగా చేస్తున్న ఈ కార్యక్రమాలన్నింటికి మా సహకారం ఉంటుందని ప్రపంచబ్యాంకు డైరెక్టర్ ఆగేస్టేతానె కౌమీ తెలిపారు.విద్యారంగంలో మీరు సాధిస్తున్న ప్రగతి అద్భుతమని ప్రపంచబ్యాంకు డైరెక్టర్ ఆగేస్టేతానె కౌమీ ప్రశంసించారు. ప్రపంచబ్యాంకు డైరెక్టర్ ఆగేస్టేతానె కౌమీ మాట్లాడిన తరువాత రాష్ట్రంలో ఆయా రంగాల్లో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వివరించారు.విద్యారంగంలో 12 రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ఆరవ తరగతి నుంచి ఐఎఫ్పీ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.వచ్చే జూన్ కల్లా వీటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు.దీంతో పాటుగా బోధనా పద్ధతులను పూర్తిగా మారుస్తున్నామన్నారు. పాఠశాలల్లో డిజిటలైజేషన్ చేపట్టామన్నారు.8వ తరగతి నుంచి ట్యాబ్‌లను అందించి విద్యావిధానంలో ఒక మార్పును తీసుకుని వచ్చామన్నారు. తమకు ఆర్థికంగానే కాకుండా మంచి విధానాలను అమలు చేయడంలో సాంకేతికంగా సహకారం అందించాలన్నారు. ప్రపంచబ్యాంకు డైరెక్టర్ ఆగేస్టేతానె కౌమీను సీఎం జగన్ సముచిత రీతిన రాష్ట్ర ప్రభుత్వం తరపున సత్కరించారు.సుదీప్ మొంజిదార , కార్తీక్ ప్యెంటల్,అండ్రూ డి గుడ్‌ల్యాండ్,హూన్ సాహిబ్‌షో,జూన్ ఒనిషీ,ట్రీనా ఎస్ హకీ, భావన భాటియా తదితం ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు సీఎం జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

**విశాఖ,తిరుపతి, పులివెందుల్లో అంతర్జాతీయ స్కూళ్లు:** రాష్ట్రంలోని పులివెందుల, విశాఖ,తిరుపతిల్లో అంతర్జాతీయ స్కూళ్ళ ఏర్పాటుకు శ్రీస్వామినారాయణ గురుకుల్ ట్రస్టు సభ్యులు ప్రతినిధులు ముందుకు వచ్చారు.వారు సీఎం జగన్‌ను ఆయన వ్యక్తిగత కార్యాలయంలో కలుసుకున్నారు.రాష్ట్రంలో విద్యారంగంలో అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం చేస్తున్న కృషిని వారు అభినందించారు. స్వామినారాయణ్ గురుకుల్ ట్రస్టుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నప్పుడు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో 100 ఎకరాల భూమిని ఇచ్చినట్లు వారు సీఎం జగన్ తెలిపారు.అక్కడ అత్యంత ప్రతిష్టాత్మక స్వామినాయక్ గురుకుల్ విశ్వవిద్యాలయం స్థాపించామన్నారు.తమ ట్రస్టు తెలంగాణ,మహారాష్ట్ర, గుజరాత్, చత్తీస్‌గడ్,రాజస్తాన్, న్యూఢిల్లీ,యూఎస్ఏ,యూకె.కెనడా ఆస్ట్రేలియాలతో 52 విద్యాసంస్థలు ఉన్నట్లు తెలిపారు.వారికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని సీఎం జగన్ తెలిపారు.స్వామి నారాయణ్‌ట్రస్టు ప్రతినిధులు సుఖ్‌వల్లభ్‌స్వామి,మంత్ర స్వరూప్‌స్వామి,శ్రవణ్‌స్వామి, విషుద్ధీవన్ స్వామి, మాజీ మంత్రి జలగం ప్రసాదరావు, విజయవాడ ఎంఎల్ఏ మల్లాది విష్ణులు సీఎం జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# పర్యాటకం పరుగులు

≫వస్తే తప్పనిసరిగా ఉద్యోగం వస్తుందనే విశ్వాసం, నమ్మకం విద్యార్థులకు ఉండాలన్నారు. కచ్చితంగా ఈ కోర్సు పూర్తి చేసి బయటకు వచ్చే వారికి పర్యాటకశాఖలో ఉద్యోగాల కల్పనకు అన్ని విధాలుగా అవకాశాలుంటాయన్నారు.మన పుణ్య క్షేత్రాలు తిరుపతి,శ్రీశైలం,విజయవాడలకు సంబంధించిన అవగాహన కల్పించాల్సి వుందన్నారు. విజయవాడ నగరంలో పర్యాటక రంగాన్ని ఆకర్షించే అంశాలతో పాటుగా సమీపంలోని కొండపల్లి తదితర ప్రాంతాలను అభివృద్ధి చేయడం కీలకంగా తీసుకోవాలని,ఆయా ప్రాంతాలకు విజయవాడ నగరం నుంచి ప్రత్యేక టూరిజం సర్వీసులను ఏర్పాటు చేయడం కీలకంశంగా తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించినట్లు సమాచారం.విజయవాడ నగరంలో అంబేద్కర్ 125 విగ్రహం ఏర్పాటు, దానితో పాటు స్మృతివనం ప్రపంచ పర్యాటకులను కీలకంగా బౌద్ధులను ఆకర్షించే దిశలో చర్యలు చేపట్టాలన్నారు.మన గిరిజన ప్రాంతాల్లోని ఆహ్లాదకర వాతావరణం,లంబసింగి తదితర ప్రాంతాల విశిష్టతను అందరికి వివరించాలన్నారు. మనం పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసే ప్రతి చోట అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు.అవసరమైన వసతితో పాటు,ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు. ఇప్పటికి మనం అనుకున్నట్లు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్న చోట సెవన్ స్టార్,ఫైవ్ స్టార్ హోటళ్ళు అభివృద్ధి చెందాలన్నారు. విజయవాడ, విశాఖ నగరాలను మరింత సుందరవంతంగా తీర్చిదిద్దాల్సి వుందన్నారు.ఎక్కడెక్క ్డడ పర్యాటక రంగాభివృద్ధికి అవకాశాలున్నాయో తదనుగుణంగా కార ్చరణను రూపొందించాలన్నారు.విజయవాడ భవాని ద్వీపాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు సఫారీ ఏర్పాటు ప్రతిపాదనలకు తగిన సదుపాయాలు.అవకాశాలు గమనించి నివేదికను ఇవ్వాలన్నారు.మనం అనుకున్నట్లుగా రాజస్తాన్‌కు పోటీనిచ్చేరీతిలో రాష్ట్రాన్ని పర్యాటక ఆకర్షనీయంగా తీర్చిదిద్దా ్లన్నారు,ఇందుకు అనుగుణంగా పొరుగు రాష్ట్రాలో ్లని పరా ్యటకంశాలను,విదేశాల్లోని అంశాలపై అధ్యయనం అవసరమన్నారు.మనకున్న అన్ని చారిత్రాత్మక ప్రాంతాలను ఖచ్చితంగా పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నారు.అందులో భాగంగా ఆ ప్రాంత చరిత్ర,ఇతర ప్రాధాన్యతలను తెలిపే రీతిలో ప్రదర్శనశాలలు ఆడియో.వీడియోల ద్వారా ప్రదర్శించాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు టూరిస్టు ప్యాకేజీని అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. బోటింగ్ సదుపాయాలున్న ప్రాంతాల్లో ఇప్పటికే మనం అనేక కట్టుదిట్టమైన ఏర్పాటు చేపట్టామన్నారు.కంట్రోలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చామన్నారు.విజయవాడ నగరంలో కృష్ణాతీరాన్ని వేగవంతంగా సుందరీకరించాల్సి వుందన్నారు.మనకు గుర్తింపులో వున్న బీచ్‌లను అభివృద్ధి చేస్తునే ఇతర బీచ్‌లను గుర్తించి అభివృద్ధి చేయాలన్నారు.కీలకంగా అక్కడ ఆకర్షనీయకంశాలతో పాటు పరిశుభ్రత,స్వచ్ఛత ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ దృష్టిని ఆకర్షించే రీతిలో ఏపీ పర్యాటక రంగంలో గుర్తింపు రావాలన్నారు.సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి మనం ఇంకా మెరుగైన రీతిలో వ ్యవహరించాలంటూ సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.విశాఖ నగరాన్ని పర్యాటకులను ఆకర్షించే దిశలో తీర్చిదిద్దాలన్నది సీఎం జగన్ ఆదేశించారు.రాష్ట్రంలో నగర కేంద్రాలన్నింటి చారిత్రక, ఆధ్యాత్మిక నేపథ్యాలున్నందున ఆయా ప్రదేశాలపై ఆసక్తి కలిగించి పర్యాటకుల ఆకర్షించాలని సీఎం జగన్ ఆదేశించారు.



## గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో సీఎం జగన్ భేటీ

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో సీఎం వైఎస్ జగన్ సోమవారం మర్యాదపూర్వకంగా సోమవారం సాయంత్రం భేటీ అయా ్యరు.తాడేపల్లి నుంచి విజయవాడలో రాజ్‌భవన్‌కు చేరుకున్న సీఎం జగన్‌కు అక్కడి సిబ్బంది ఘన స్వాగతం పలికారు.అనంతరం గవర్నర్‌తో సీఎం జగన్ దాదాపు గంటన్నర మాట్లాడారు.పలు అంశాలపై వారి నడుమ బేటీలో చర్చ జరిగింది.తాజా రాజకీయ పరిస్థితులపై సీఎం జగన్‌ను గవర్నర్ అబ్దుల్ నశీర్ అడిగి తెలుసుకున్నారు.వైఎస్సార్ ఆసరాతో పాటుగా 2023-24ఆర్థిక సంవత్సరంలో అమలు చేసే పలు సంక్షేమ కార్యక్రమాలు, సంబంధిత క్యాలెండరు ఇతరంశాలపై సీఎం జగన్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు వివరించారు.అసెంబ్లీ సమావేశాలు.ఎంఎల్‌సీ ఎన్నికలు ఇతర రాజకీయాంశాలపైన సీఎం జగన్.గవర్నర్ అబ్దుల్ నశీర్ నడుమ చర్చకు వచ్చినట్లు సమాచారం.గవర్నర్‌తో భేటీ అనంతరం సీఎం జగన్ తాడేపల్లిలోని తన నివాసగృహానికి చేరుకున్నారు.గవర్నర్‌తో బేటీ సందర్భంలో ఆయనను సీఎం జగన్ సత్కరించారు.ఆయనకు ప్లాంట్ మెమొంటోను అందజేసారు.



సోమవారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఆహ్వాన పత్రిక అందిస్తున్న టిటిడి ఇఒ ధర్మారెడ్డి

## గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** టీటీడీ ఈవో ఏపీ ధర్మారెడ్డి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నశీర్‌ను కలుసుకున్న సందర్భంలోనే ఆయనను వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీకోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానిస్తూ శుభపత్రికను అందజేసారు.ఒంటిమిట్టలో శ్రీకోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 30 నుంచి వచ్చే నెల 9వ వరకు జరుగుతాయి.ఉత్సవాలను విశిష్టతను గురించి ఈవో ధర్మారెడ్డి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్‌కు వివరించారు. గవర్నర అబ్దుల్ నశీర్‌ను టీటీడీ తరపున ఈవో సత్కరించారు.ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.రామకృష్ణ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు.సమకాలీన పరిస్థి తులపై కొద్దిసేపు గవర్నర్ అబ్దుల్ నశీర్‌తో జస్టిస్ జి.రామకృష్ణప్రసాద్ ముచ్చటించినట్లు సమాచారం.

## అచ్చెన్న హత్యకేసులో ముగ్గురి అరెస్ట్

≫ నాయక్ ముగ్గురు కలిసి హత్యకు కుట్ర పన్నారని ఎస్పీ తెలి పారు. ఈ నేపథ్యంలో ఈనెల 24వ తేదీ గువ్వల చెరువు ఘాట్‌లో ఒక గుర్తు తెలియని మృతదేహం లభించడంతో ఆ మృతదేహాన్ని పరిశీలించగా అచ్చన్నది భావించి రామాపురం పోలీసు స్టేషన్ పరిధిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహంలోని కొన్ని ఆధారాలను ఎఫ్ఎస్ఎల్ రిపోర్టుకు పంపించామన్నారు. పోస్టుమార్టం నివేదిక రాగానే మరికొందరిని విచారించి హత్యలో సంబంధం ఉన్న వారిని అరెస్టు చేస్తామని ఎస్పీ తెలిపారు. వీరి ముగ్గురిని రిమాండ్‌కు తరలించనున్నట్లు ఆయన తెలిపారు. విచారణ కొనసాగుతోందని ప్రమేయం ఉన్న ఎవరినీ వదిలిపెట్టమని వివరించారు. **సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలి : మందా కృష్ణ మాదిగ:** అచ్చన్న హత్యపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందా కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. అచ్చన్న హత్యకు గురైన రామాపురం గువ్వల చెరువు ఘాట్‌లోని సంఘటనా స్థలాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజును కలిసి అచ్చన్న హత్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యాలయ ఉద్యోగులు హత్య పాల్పడితే దళిత ఉద్యోగులకు రక్షణ ఎక్కడని ఆయన ప్రశ్నించారు. ఈ హత్య వెనక అధికారి ప్రమేయం కూడా వెలికితీయాలని ఎస్పీని కోరారు. కడప అనంతపురం, విశాఖ, కాకినాడలో దళిత ఉద్యోగులు హత్యకు గురి కావడం చూస్తుంటే రాష్ట్రంలో దళితుల పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోందన్నారు. కడపలో అచ్చన్న తనకు ప్రాణాపాయం ఉందని లోకాయుక్తకు ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ హత్య వెనక ఉన్న ఉన్నతాధికారుల హస్తం బయటపడాలంటే హైకోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. కాగా ఫిర్యాదు చేసిన వారిలో ఒక్కరినీ విచారిం చలేదని తెలిపారు. మృతదేహం లభ్యమయ్యాకే హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేశారన్నారు. నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని క్రిష్ణ మాదిగ హెచ్చరించారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:27/03/23

DAY - SINGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 925118
2nd Prize Rs.7000/- 27125
3rd Prize Rs.3500/-
18818 29506 42229 44503 47484
59212 69448 75319 89862 92546
4th Prize Rs.200/-
1352 2088 3260 3336 4500 6288 7242
7477 8385 9101
5th Prize Rs.100/-
0387 1309 3928 3956 4266 5362 7064
7640 8209 9209
6th Prize Rs.50/-
0014 1647 3559 4792 6168 7286 8871
0104 1659 3579 4828 6226 7455 8949
0113 1751 3611 4837 6254 7520 8990
0138 1808 3767 4900 6320 7602 9308
0254 2090 3912 4957 6363 7709 9463
0255 2177 3943 5035 6430 7781 9479
0279 2260 3955 5131 6532 8014 9507
0284 2836 4024 5157 6644 8185 9795
0302 2920 4179 5346 6771 8280 9842
0360 2962 4388 5498 6873 8436 9930
0726 2998 4517 5520 6906 8473
0940 3346 4640 5566 7005 8491
1130 3480 4657 5763 7021 8602
1250 3484 4720 5764 7129 8831
1504 3507 4752 5939 7168 8868

DAY - KUIL SERIES Dr No:180
1st Prize Rs.100000/- 726529
2nd Prize Rs.7000/- 34792
3rd Prize Rs.3500/-
08946 10067 20573 35545 51161
52135 58833 61256 77040 80811
4th Prize Rs.200/-
0574 1601 1865 3247 3340 6972 7042
7265 9233 9723
5th Prize Rs.100/-
0725 0870 0899 1362 3094 5331 5465
6856 8605 9730
6th Prize Rs.50/-
0006 1640 3183 4983 6328 7382 9424
0070 1645 3208 5125 6338 7401 9485
0105 1715 3322 5141 6383 7443 9560
0188 1885 3396 5264 6486 7578 9700
0330 1992 3501 5349 6501 7853 9721
0348 2111 3670 5627 6534 7977 9722
0549 2480 3875 5750 6660 8229 9799
0754 2517 3892 5857 6757 8278 9869
0785 2802 4007 5863 6834 8316 9963
0893 2884 4024 5953 6896 8432 9977
0955 2953 4107 6051 6912 8560
1053 2974 4169 6115 7056 8750
1337 3026 4597 6146 7127 8883
1591 3043 4738 6162 7177 8985
1594 3057 4776 6295 7213 9091

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:27/03/23

DAY - ROSA SERIES Dr No:180
1st Prize Rs.100000/- 213247
2nd Prize Rs.7000/- 70125
3rd Prize Rs.3500/-
02480 08159 17013 38621 51528
67133 68033 73460 75356 80738
4th Prize Rs.200/-
1175 1182 1702 3829 3900 4035 5045
5168 5790 8498
5th Prize Rs.100/-
0173 1689 2627 3749 4868 7237 8256
8681 8723 8938
6th Prize Rs.50/-
0161 1692 2778 3704 5473 6813 8829
0359 1696 2817 3727 5521 7050 8892
0480 1801 2871 3754 5531 7369 8978
0497 1868 3025 3780 5669 7435 9112
0539 1887 3179 4073 5696 7573 9116
0611 1906 3225 4202 5714 7768 9117
0661 1913 3228 4314 5800 7789 9446
0716 2002 3230 4548 5815 7812 9776
0732 2006 3312 4664 6075 8049 9837
0788 2284 3422 4673 6188 8499 9947
0875 2314 3446 4965 6192 8540
1025 2343 3544 5153 6481 8666
1139 2576 3627 5200 6717 8731
1242 2603 3630 5227 6792 8798
1378 2714 3674 5426 6808 8824

DAY - DEAR SERIES Dr No:180
1st Prize Rs.100000/- 578964
2nd Prize Rs.7000/- 69847
3rd Prize Rs.3500/-
10145 14517 24739 45662 48615
56954 58425 59235 87853 94632
4th Prize Rs.200/-
1583 2091 2350 2419 5650 6237 6630
6824 9699 9719
5th Prize Rs.100/-
0096 0593 0832 3130 3600 3829 5596
7907 8101 9182
6th Prize Rs.50/-
0051 1393 2604 4874 6526 7870 9121
0108 1711 2632 5507 6585 7905 9189
0138 1853 2849 5549 6781 8088 9295
0202 1854 2944 5666 6834 8148 9509
0350 1957 3393 5745 6869 8178 9553
0370 2049 3606 5755 6981 8198 9583
0401 2093 3804 5817 7025 8254 9629
0402 2193 3873 5849 7038 8260 9640
0406 2214 4080 5873 7107 8548 9647
0817 2294 4171 5927 7316 8653 9995
0835 2306 4229 6004 7399 8723
0999 2428 4684 6163 7717 8797
1154 2491 4751 6248 7811 8893
1155 2529 4756 6265 7815 9034
1205 2543 4837 6384 7855 9100

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:27/03/23

DAY - THANGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 664395
2nd Prize Rs.7000/- 11470
3rd Prize Rs.3500/-
03244 17759 36865 57579 58688
60639 67701 72465 82590 86069
4th Prize Rs.200/-
2480 2601 3163 4393 5534 5739 6792
7161 7303 7747
5th Prize Rs.100/-
0331 3154 3866 5084 6968 7328 8830
8840 9070 9806
6th Prize Rs.50/-
0014 1616 3104 4058 5580 7447 9218
0044 1662 3120 4081 5617 7728 9388
0064 1696 3234 4101 5764 7830 9423
0091 1872 3264 4257 5906 7883 9534
0113 1933 3273 4335 6010 7954 9554
0138 1959 3315 4456 6019 8325 9618
0277 2109 3397 4722 6086 8459 9624
0439 2111 3548 4812 6330 8568 9639
0459 2244 3618 4851 6524 8581 9785
0663 2353 3694 5034 6706 8648 9894
0670 2404 3776 5173 6730 8816
0865 2502 3803 5437 6764 8918
0868 2600 3889 5456 7243 8968
1013 2948 4023 5462 7266 9008
1200 3101 4050 5496 7402 9091

DAY - VAIRAM SERIES Dr No:39
1st Prize Rs.50000/- 512986
2nd Prize Rs.7000/- 91990
3rd Prize Rs.3500/-
01923 18804 20395 20872 37575
42994 44693 66453 93707 95035
4th Prize Rs.200/-
2057 2136 3483 3612 3930 4287 7452
7533 7583 7833
5th Prize Rs.100/-
1337 1495 3857 4129 4453 6869 6903
7772 9121 9136
6th Prize Rs.50/-
0021 1319 2910 5058 6671 7863 9192
0111 1595 3176 5151 6688 7888 9285
0131 1633 3213 5215 6819 7974 9397
0173 1667 3412 5328 6870 8048 9431
0235 1693 3477 5353 6904 8118 9449
0236 1713 3913 5549 6991 8179 9452
0248 2010 4122 5564 7051 8279 9499
0303 2085 4139 5649 7054 8726 9691
0325 2132 4231 5687 7080 8727 9807
0333 2453 4434 5781 7127 8802 9909
0412 2498 4490 5960 7183 8821
0891 2678 4575 6018 7266 8853
0946 2733 4807 6174 7297 9110
1039 2751 4810 6297 7629 9179
1219 2908 5043 6327 7745 9181

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:27/03/23

DAY - NALLANERAM SERIES Dr No:180
1st Prize Rs.50000/- 223157
2nd Prize Rs.7000/- 49822
3rd Prize Rs.3500/-
16843 18945 20259 31454 41199
48001 51823 92484 93123 99060
4th Prize Rs.200/-
0209 1894 2518 4636 5398 6005 6935
7640 9373 9587
5th Prize Rs.100/-
1346 1533 1877 3205 6566 6931 7487
7934 9265 9789
6th Prize Rs.50/-
0344 1408 2930 4532 5376 8010 9013
0391 1515 3138 4671 5469 8066 9241
0418 1536 3606 4906 5711 8090 9286
0680 1696 3622 4930 5879 8202 9308
0711 1861 3725 4956 5884 8355 9537
0730 1881 3763 5039 5982 8356 9543
0745 1943 3796 5046 6010 8406 9569
0747 1966 3952 5091 6361 8455 9708
0956 2021 4032 5105 6526 8494 9787
0961 2217 4041 5116 6552 8593 9868
1020 2514 4118 5181 6586 8606
1073 2724 4150 5202 6856 8685
1221 2767 4233 5229 7040 8955
1304 2773 4325 5266 7757 8957
1336 2880 4516 5277 8009 8958

DAY - MANI SERIES Dr No:39
1st Prize Rs.50000/- 437582
2nd Prize Rs.7000/- 07730
3rd Prize Rs.3500/-
05833 07550 27319 29302 32188
50980 52728 56017 63914 84771
4th Prize Rs.200/-
1854 2124 3988 3997 4505 4830 4861
7748 7942 9207
5th Prize Rs.100/-
0196 1337 2426 2901 3065 3377 3523
7673 9372 9898
6th Prize Rs.50/-
0344 1758 2956 3928 5654 7452 9275
0381 1761 2996 4302 5665 7461 9291
0498 1836 3067 4303 5821 7488 9399
0683 1877 3112 4317 6213 7515 9435
0800 1906 3390 4342 6326 7692 9464
0820 1953 3432 4372 6370 8481 9532
0839 2102 3492 4532 6419 8585 9626
0859 2104 3625 4562 6485 8587 9807
0925 2327 3684 4594 6560 8670 9867
1103 2334 3722 4671 6661 8826 9913
1152 2449 3737 5027 6937 8883
1301 2477 3773 5235 6954 8910
1320 2541 3865 5273 7067 8958
1573 2794 3885 5339 7098 8988
1682 2830 3897 5448 7162 9106

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:27/03/23

DAY - KUMARAN SERIES Dr No:180
1st Prize Rs.50000/- 375914
2nd Prize Rs.7000/- 37587
3rd Prize Rs.3500/-
09154 24698 47528 47622 56767
60328 67718 77590 78532 95418
4th Prize Rs.200/-
4245 4470 5707 6388 6515 7309 7828
7956 9139 9683
5th Prize Rs.100/-
1759 1767 3383 3444 4550 5553 5633
6813 8108 9953
6th Prize Rs.50/-
0030 0977 3361 4743 6211 7412 9065
0097 1037 3516 5002 6324 7467 9142
0113 1125 3570 5286 6325 7565 9224
0223 1131 3647 5417 6423 7709 9283
0265 1959 3721 5587 6505 7889 9359
0327 2048 3804 5670 6657 8095 9376
0401 2354 3837 5671 6685 8131 9435
0435 2395 3892 5700 6720 8432 9688
0466 2746 3990 5846 6915 8555 9909
0513 2795 3999 5937 7060 8649 9934
0526 2800 4063 5954 7074 8699
0536 2817 4076 5957 7151 8807
0607 2842 4268 5965 7208 8848
0672 3063 4359 6088 7238 8886
0871 3282 4495 6152 7345 8932

DAY - VISHNU SERIES Dr No:180
1st Prize Rs.50000/- 968593
2nd Prize Rs.7000/- 46735
3rd Prize Rs.3500/-
00791 14862 21862 29702 35567
41676 82719 90219 92775 96857
4th Prize Rs.200/-
0651 2761 4101 4276 4439 8160 9068
9422 9539 9569
5th Prize Rs.100/-
0382 0805 0918 1416 4518 5820 7145
7209 7808 7860
6th Prize Rs.50/-
0019 1219 2368 3771 5475 6984 9024
0030 1302 2400 3803 5503 7005 9034
0033 1311 2431 3891 5524 7190 9043
0149 1315 2474 3965 5939 7351 9081
0153 1393 2574 4115 5969 7584 9263
0249 1406 2661 4142 6085 7612 9691
0270 1717 2832 4262 6178 7657 9700
0430 1817 2833 4843 6391 7836 9756
0456 1845 2967 4857 6409 7926 9872
0547 1965 3112 5126 6558 7930 9957
0686 2000 3152 5220 6567 8063
0711 2009 3339 5276 6652 8141
0736 2125 3472 5305 6672 8641
0828 2150 3516 5317 6674 8725
0879 2338 3647 5324 6909 9017

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:27/03/23

DAY - SWARNALAXMI SERIES Dr No:180
1st Prize Rs.50000/- 126542
2nd Prize Rs.7000/- 17594
3rd Prize Rs.3500/-
18509 25567 28564 39675 47290
59375 74938 85742 90453 97323
4th Prize Rs.200/-
0068 0237 1392 1599 4238 4555 4580
5055 5374 9107
5th Prize Rs.100/-
0060 1670 2326 4342 6461 6551 7920
8710 9678 9875
6th Prize Rs.50/-
0009 1528 3003 4922 6083 7535 8782
0028 1643 3036 5068 6090 7536 8852
0057 2012 3056 5223 6356 7797 8953
0106 2021 3109 5289 6479 7907 9054
0403 2064 3200 5295 6502 7919 9144
0503 2310 3511 5300 6531 7921 9269
0589 2322 3590 5522 6673 7993 9279
0659 2379 3976 5536 6819 8110 9603
0883 2446 4304 5559 6821 8127 9736
0898 2737 4400 5598 6881 8160 9741
0976 2780 4438 5687 7070 8473
0994 2825 4443 5772 7273 8495
1005 2880 4520 5800 7413 8558
1173 2934 4587 5943 7471 8682
1433 2964 4813 5961 7521 8737

DAY - LION SERIES Dr No:39
1st Prize Rs.50000/- 745845
2nd Prize Rs.7000/- 59632
3rd Prize Rs.3500/-
12247 14684 24783 35063 35478
58341 63280 73509 84342 96361
4th Prize Rs.200/-
1566 1715 4899 5804 6256 7166 7271
7731 8320 9471
5th Prize Rs.100/-
0104 0808 2465 2723 3922 5079 6884
8539 8970 9162
6th Prize Rs.50/-
0008 1160 2940 3651 5750 7434 8470
0268 1261 2983 3683 5842 7463 8623
0466 1517 2987 3972 5955 7469 8839
0483 1738 3128 4089 6022 7479 8938
0517 1909 3146 4254 6172 7511 8954
0539 1970 3278 4324 6183 7745 8988
0556 2000 3302 4446 6571 7883 9179
0587 2019 3345 4648 6592 7947 9230
0653 2158 3371 4781 6823 7979 9462
0658 2385 3525 4951 6961 8159 9964
0703 2430 3602 4992 7052 8285
1041 2464 3613 5065 7090 8332
1052 2485 3620 5174 7204 8348
1122 2558 3642 5185 7244 8390
1128 2699 3646 5604 7395 8464

# వెంకన్న దర్శన టిక్కెట్ల కోటాకు 'కోత'!

**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న వేసవిసెలవులు, శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తరలిరానున్న అశేషసంఖ్య భక్తులను దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్ 15వతేదీ నుంచి జులై 15వరకు మూడునెలలు అన్ని రకాల దర్శన టిక్కెట్ల సంఖ్యను కుదించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానమ్ కార్యాచరణ సిద్ధం చేస్తోంది. వేసవిసెలవుల్లో దేశవిదేశాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందనేది టిటిడి పెద్దల అభిప్రాయం. ఇప్పటికే కోవిడ్ పూర్తిగా నిర్వీర్యం కావడంతో గత ఏడాది ఏప్రిల్ నుంచి అశేషసంఖ్యలో తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ రద్దీని ముందుగానే అంచనావేస్తున్న టిటిడి అధికారులు ఈ ఏడాది వేసవిసెలవులు మొదలయ్యే ఏప్రిల్ 15నుంచి జులై 15వరకు సామాన్యభక్తులకు అధిక ప్రాధాన్యతకల్పించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా సిఫార్సు లేఖలపై జారీచేస్తున్న విఐపి బ్రేక్ దర్శనాలు, శ్రీవాణి బ్రేక్, పర్యాటకశాఖకు ఇస్తున్న ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, వర్చువల్ సేవలు, ఆన్‌లైన్‌లో,సిఫార్సులపై ఆఫ్‌లైన్‌లో జారీచేస్తున్న 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లనుకూడా తగ్గించే దిశగా టిటిడి అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఏప్రిల్ 15వతేదీ తిరుమలలో జరగనున్న టిటిడి పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకుని అమలుచేస్తామని సోమవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియాప్రతినిధుల సమావేశంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. భక్తుల సూచనలు పరిగణనలోనికి తీసుకుని ఏప్రిల్ 1నుంచి దివ్యదర్శనమ్ టోకెన్లు జారీచేస్తామని,వేసవిసెలవుల్లో సామాన్యభక్తులకు త్వరగా, వెంకన్న దర్శనమ్ కల్పించేందుకు అన్నిరకాల సిఫార్సులకోటా తగ్గిస్తామన్నారు. విఐపిలు కూడా రానున్న మూడునెలలు సిఫార్సులేఖలను తగ్గించాలని కోరారు. దీనివల్ల సామాన్యభక్తులు వెంకన్న దర్శనం కోసం ఎక్కువ సమయం వేచివుండకుండా త్వరితగతిన దర్శనం కల్పించడానికి అవకాశం కలుగుతుం దన్నారు. తిరుమలలో వసతి కల్పనకు సంబంధించి 7,500 గదులు ఉన్నాయని, ముఖగుర్తింపు సాంకేతికత ఆధారంగా గదులు కేటాయింపు జరుగుతుండటంతో 85శాతం గదులు సామాన్యభక్తులకు కేటాయిస్తు న్నామన్నారు. తిరుమలలో భక్తులకు సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉంచుతున్నా మన్నారు. వేసవిసెలవుల్లో భక్తుల రద్దీకి తగ్గట్లు సేవలందించేందుకు మరింతమందిఎక్కువగా శ్రీవారిసేవకుల సహాయం అందుకుంటామన్నారు. భక్తులకు అదనపు లడ్డూలు సిద్ధం చేస్తామన్నారు. వేసవిసెలవుల్లో ఇబ్బందులు లేకుండా సామాన్యభక్తుల దర్శనాలకు ప్రాధాన్యతనిస్తామని ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఒ ధర్మారెడ్డి వెల్లడించారు. ఈ మీడియా సమావేశం లో డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, విజిఒ బాలిరెడ్డి, ఏసిఆర్ఒ నీలిమా,కేటరింగ్ అధికారి జిఎల్ఎన్ శాస్త్రి పాల్గొన్నారు.

## వడ్డీకాసులవాడికే జరిమానా!

≫చేయడం సంచలనంగా మారింది.

**ఆర్‌బిఐ జరిమానా చెల్లిస్తాం:టిటిడి:** దీనిపై తాజాగా సోమవారం మధ్యాహ్నం తిరుమలలో మీడియా సమావేశంలో ఆర్‌బిఐ వేసిన జరిమానాను కట్టిస్తామని ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. విదేశాల నుంచి త్వరలో ఎఫ్‌సిఆర్ఎ లైసెన్స్ కాలపరిమితి ముగియడంతో రెన్యూవల్ చేయమని కోరామన్నారు. వెంకన్న హుండీలో కానుకల ద్వారా టిటిడి ఖజానాలో 30కోట్ల రూపాయలు విదేశీ కరెన్సీ ఉందని చెప్పారు.



సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిటిడి చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి

# 21 రోజుల్లోనే భూ కేటాయింపులు

≫ తీసుకున్నామని ఆయా సెక్టర్లలో పెట్టుబడులు రాబట్టనున్నామని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, మెడికల్ డివైసెస్ తయారీ గ్రీన్ హైడ్రోజన్ రెన్యువబుల్ ఎనర్జీ రంగాలలో పెద్దఎత్తున పెట్టుబడులు రానున్నాయని ఆయన చెప్పారు. అదేవిధంగా డిఫెన్స్ ఎరోస్పేస్ రంగాలలో 15వందల కోట్ల రూపాయల జాయింట్ వెంచర్ ప్రారంభించనున్నామని మంత్రి తెలిపారు. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మిట్లో పాల్గొన్న దేశ విదేశాలకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్తలు 13 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చారు అంటే.. రాష్ట్రంలోన సుస్థి ర ప్రభుత్వం సంస్కరణలతో కూడిన పారిశ్రామిక విధానమే కారణమని ఆయన అన్నారు నూతన పారిశ్రామిక విధానంలో ఇటు ప్రభుత్వానికి పారిశ్రామిక వేత్తలకు ప్రయోజనం కలిగే విధంగా చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి నూతన పారిశ్రామిక విధానం అద్దం పడుతుందని వివరించారు. ఉపాధి కల్పనకు పెద్దపీట వేశామని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని 947కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోబోతున్నమని తీరం వెంబడి పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టడంతో పాటు వీటిని ఆనుకుని సుమారు 48వేల ఎకరాలలో పోర్టు ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. రోడ్డు రవాణా వాడకాన్ని తగ్గించి జల రవాణాను ప్రోత్సహించనున్నామని ఆయన చెప్పారు. ఇదిలా వుండగా పబ్లిక్ ప్రైవేట్ పార్ట నర్షిప్ కింద కొత్త ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నట్లు అమర్నాథ్ తెలియజేశారు. ఇప్పటికే శ్రీ సిటీ ఇండస్ట్రియల్ పార్క్ ప్రపంచానికి ఒక ఉదాహరణగా నిలిచిందని ఆయన అన్నారు. అలాగే ప్రైవేట్ ఎం ఎస్ ఎం ఈ పార్కులను అభివృద్ధి చేయనున్నామని కూడా మంత్రి చెప్పారు. ఇతర రాష్ట్రాలు, దేశాలు ఆశ్చర్యపోయే విధంగా మన రాష్ట్రంలో సరికొత్త ప్రొడక్షను తీసకురానున్నామని ఆయన చెప్పారు.ఐటీ రంగంలో మాదిరిగా వాక్ టు వర్క్ కన్సెప్ట్‌ని మిగిలిన పరిశ్రమలకు తీసుకురానున్నామని ఆయన చెప్పారు. ఇన్నోవేషన్ రంగాన్ని ప్రోత్సహించేందుకు విశాఖలో ఐ స్పేస్ పేరుతో ఐకానిక్ టవర్ను నిర్మించనున్నామని తెలియజేశారు. కాగా రాష్ట్రంలోని వేర్ హౌసింగ్ కు పరిశ్రమల హోదా కల్పిస్తూ నూతన పారిశ్రామిక విధానంలో దానిని పొందు పరిచామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో లోకాస్ట్‌లో రిస్క్ బిజినెస్ ప్రధానంగా పాలసీని తీసుకువస్తున్నామని అమర్నాథ్ వివరించారు. ఈ పారిశ్రామిక విధానాన్ని సద్వినియోగం చేసుకుని పారిశ్రామికవేత్తలు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వల్లవన్ మాట్లాడుతూ పరిశ్రమలను ఆంధ్రప్రదేశ్లోనే ఎందుకు ఏర్పాటు చేయాలి?ఇక్కడ ప్రత్యేకతలు ఏమిటి? తదితర అంశాలు పారిశ్రామికవేత్తలకు తెలిసే విధంగా నూతన పారిశ్రామిక విధానాన్ని రుపొందించామని పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వల్లవన్ అన్నారు. ఏపీ పారిశ్రామిక విధానం, ఈ రంగంలో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు బాగున్నాయని కేంద్ర ప్రభుత్వం గుర్తించిందని ఆయన వివరించారు. రాష్ట్రంలోని పారిశ్రామిక విధానంపై ఆరా తీసిన తర్వాతే పారిశ్రామికవేత్తలు 13 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా ఏ దేశాలకు ఏఏ వస్తువులు అవసరమవుతాయి అన్న సమాచారాన్ని సేకరించి అందుకు తగ్గట్టు ఉత్పత్తులను తయారు చేయాలని పారిశ్రామికవేత్తలకు ఆయన సూచించారు. పరిశ్రమల శాఖ డైరెక్టర్ సుజనా మాట్లాడుతూ ప్లగ్ అండ్ ప్లే ఫెసిలిటీని కొత్త ఇండస్ట్రియల్ పాలసీ ఆపరేషన్ గైడ్‌లో లైన్లలో లో పొందుపరిచామని చెప్పారు. నూతన పారిశ్రామిక విధానంలో పోర్టు ఆధారిత పరిశ్రమలకు ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ సలహాదారు శ్రీధర్ శ్రావణి షిప్పింగ్ అధినేత సాంబశివరావు, ఏపీ ఐడిసి చైర్పర్సన్ బండి పుణ్యశీల, సిఐఐ వైస్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దర్యాప్తు ఇంకా ఎంతకాలం?

≫ మారిందని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. హత్యకు గల ప్రధాన కారణాలు,ఉద్దేశాలు ముందు సిబిఐ బయట పెట్టాలని ఆదేశించింది.ఎన్నాళ్ళు నుంచి విచారిస్తున్నారు.హత్యకు కారణాలు గురించి ఏమీ తెలుసుకున్నారో వెల్లడించండని ప్రశ్నించింది.ఈ కేసులో సిబిఐ దర్యాప్తు అధికారి ఎం చేస్తున్నారు.ఆయనను వెంటనే మార్చండి.ఇంకో అధికారిని నియమించండంటూ ఆదేశించండి.కాదు ఇప్పుడున్న అధికారినే విచారణ అధికారిగా కొనసాగించాలనుకుంటే అలానే చేయండి,కేసు దర్యాప్తు ఎందుకు జాప్యం అవుతుందో వెల్లడిం చాలని ధర్మాసనం వ్యాఖ్యానించింది.ఈ కేసులో సిబిఐ డైరెక్టర్ నుంచి ఒక కీలక నిర్ణయం తీసుకోవాలని కోరింది.సీబీఐ దాఖలు చేసిన సీల్డ్ కవర్ నివేదిక ఆసాంతం చదివామని ధర్మాసనం పేర్కొంది. కేసు అంతా రిపోర్టులో రాజకీయశత్రుత్వంతో జరిగిందని రాసారని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.మేరిట్స్ మీద ఎటు వంటి ఉత్తర్వులు ఇవ్వడం లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది.ఈ కేసు విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.

## వారం - వర్జ్యం

**28-3-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరాభాద్ర
సప్తమి రా.08-24; మృగశిర సా.06-59
వర్జ్యం తె.04-05 ల 05-49
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ప్రముఖులను సందర్శిస్తారు. రుణాలు తీర్చి ప్రశాంతత పొందుతారు.

**వృషభం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**మిథునం:** ఆరోగ్యం బాగుంటుంది. ఉద్యోగాలు ఆశించిన ఫలితాలుంటాయి.

**కర్కాటకం:** ఉద్యోగులకు స్థానచలనం. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**సింహం:** వ్యాపారులకు బాగుంటుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కన్య:** సామాన్య ధన లాభం. మానసిక అలసటకు లోనవుతారు.

**తుల:** శుభ కార్య ఆలోచనలు ఫలిస్తాయి. సంతాన ప్రాప్తి. ఆర్థికం బాగుంటుంది.

**వృశ్చికం:** విద్యార్థులకు శ్రమ అధికం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. బంధువులను కలుసుకుంటారు.

**మకరం:** సామాన్య ధన లాభం. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**కుంభం:** వృధా కాలక్షేపం చేస్తారు. కుటుంబ సౌఖ్యం. చర్చలు ఫలిస్తాయి.

**మీనం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. శుభ యోగం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నకిలీ పోలీసు అరెస్టు


### ఎస్ఐ టి.జి.నరేంద్రప్రసాద్ వెల్లడి

**రాజవొమ్మంగి, మార్చి 27, ప్రభాతవార్త:** పోలీసు అం టూ నమ్మించి మోటార్ బైకులు చోరీ చేస్తున్న నకిలీ పోలీసును అల్లూరి సీతా రామరాజు జిల్లా రంప చోడవరం డివిజన్ రాజవొ మ్మంగి పోలీసులు సోమ వారం రాజవొమ్మంగి శివా రున పట్టుకుని అరెస్టు చేసి రంపచోడవరం కోర్టు లో హాజరుపర్చగా రిమాం డ్ విధించారని ఎస్ఐ తోట్లపాటి గోపి నరేంద్రప్రసాద్ తెలిపారు. ఎస్ఐ తెలి పిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 23 తేదీన రాజవొమ్మంగి పోలీసులకు కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన దూరి వేణుప్రసాద్ తన మోటార్‌బైక్ ను పోలీసు అంటూ ఈనెల 23 తేదీన చోరీ కాజేసిందని ఫిర్యాదు చేసారన్నారు. 27తేదీ రాజవొమ్మంగి గ్రామశివారున మోటార్‌బైక్‌తో నకిలీపోలీసు అయిన కాకినాడ జిల్లా శంఖవరం మండలం వేళంగి గ్రామానికి చెందిన వెలుగుల వెంకటరమణను పట్టుకున్నామన్నారు, అరెస్టు కాబడిన ముద్దాయి గతంలో కాకినాడ, నక్కపల్లి, శ్రీకాకుళం, ఏలూరు, సత్తెనపల్లి ప్రాంతాల్లో 20 మోటార్ బైక్‌లను పోలీసు అంటూ చోరీ చేసి పట్టబడి జైలు శిక్షను అనుభవించడం జరిగిందని ఎస్ఐ గోపి నరేంద్రప్రసాద్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రమణ, కానిస్టేబుల్‌లు చంద్ర, బాలాజీలు విధులను నిర్వహించారు.

# నేటి నుంచి విశాఖలో జి-20 వర్కింగ్ గ్రూప్ సమావేశాలు



**విశాఖపట్నం, మార్చి 27 ప్రభాతవార్త:** జి-20 ఇండియన్ ప్రెసిడెన్సీలో రెండవ జి-20 ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ (ఐడబ్ల్యుజి) సమావే శాలు 2023 మార్చి 28, 29 తేదీల్లో విశాఖ పట్నంలో జరుగుతాయి. జి-20 సభ్య దేశాలు, ఆహ్వానిత దేశాలు, అంతర్జాతీయ సంస్థల నుం చి దాదాపు 63 మంది ప్రతినిధులు ఈ సమా వేశంలో పాల్గొనే అవకాశం ఉంది. భారత జి-20 ప్రెసిడెన్సీలో 2023మౌలిక సదుపాయాల ఎజెండాపై చర్చిస్తారు. దీనికి జనవరి 2023లో పుణేలో జరిగిన మొదటి సమా వేశంలో జరి గిన చర్చలను సమీక్షిస్తారు. ఆదేవిధంగా జి-20 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్‌కు సంబంధించిన వివిధ అం శాలపై చర్చ జరుగుతుంది. ఇందులో మౌలిక సదుపాయాలను త్వరితగతిన అభివృద్ధి చేయ డంపై నిర్ణయాలు ఉంటాయి. నాణ్యమైన మౌలి కసదుపాయాల పెట్టుబడిని ప్రోత్సహించడం, మౌలిక సదుపాయాల పెట్టుబడి కోసం ఆర్థిక వనరులను సమీకరించడానికి వినూత్న సాధ నాలను గుర్తించడానికి ప్రాధాన్యత ఇస్తారు. ఇన ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూపు ఫలితాలు జి-20 ఫైనాన్స్ ట్రాక్ ప్రాధాన్యతలకు నమోదు చేస్తారు. మౌలికసదుపాయాల అభివృద్ధిని ఈ సమావే శాలు ప్రోత్సహిస్తాయి. ఇండియన్ జి-20 ప్రెసి డెన్సీ యొక్కథీమ్ ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు అనే అంశంపై చర్చిస్తారు. చర్చల కేంద్రఎజెండా, ఇది స్థితిస్థా పకంగా కలుపుకుని, స్థిరంగానిర్మించడం జరుగుతుంది. రెండు రోజులపాటు జరిగే ఈ సమావేశంలో ప్రతినిధు ల కోసం పలుఅధికారిక సమావేశాలు, సాంస్కృ తిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అధికారిక చర్చలతోపాటు, ప్రతినిధులు విశాఖపట్నం యొక్క గొప్ప సంస్కృతి, అందమైన ప్రకృతి దృశ్యాలను వీక్షించే అవకాశం కల్పిస్తారు.



ఒంటిమిట్ట కోదండరామస్వామి కల్యాణానికి సీఎం జగన్‌ను ఆహ్వానిస్తున్న టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ధర్మారెడ్డి

# ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి కల్యాణానికి సిఎం జగన్‌కు ఆహ్వానం

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి కల్యాణ మహోత్సవంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని ఆయన నివాసంలో టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డిలు సోమ వారం కలిశారు.స్వామి వారి కల్యాణోత్సవాలకు సీఎం జగన్ సతీసమేతంగా హాజరు కావాలని కోరారు.శ్రీ కోదండరామస్వామి కల్యాణ మహోత్స వాహ్వాన శుభపత్రికను సీఎం జగన్‌కు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డిలు అందజేశారు.ఏప్రిల్ 5వ తేదీన రాత్రి 8గంటల నుంచి 10గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం జరుగుతుంది.ఈ నెల 30వ తేదీ నుంచి ఏప్రిల్ 9తేదీ వరకు ఒంటిమిట్టలో శ్రీరామనవమి సందర్భంగా బ్రహ్మోత్స వాలు జరుగుతాయి.ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక విశిష్టత ఉంది.అన్ని రామాలయాల్లో మాదిరిగా ఇక్కడ శ్రీరామనవమి రోజున స్వామి కల్యాణం జరగదు.ఇది సంప్రదాయంగా వస్తున్న కార్యక్ర మం.శ్రీరాముని కల్యాణం ప్రత్యేక సుముహూర్తాన్ని అనుసరించి బ్రహ్మోత్స వాల్లో అంతర్భాగంగా జరుగుతుంది.రాష్ట్రం నుంచే కాకుండా కర్ణాటక, తమిళ నాడు, తెలంగాణ సరిహద్దు జిల్లాల నుంచి ఒంటిమిట్టలో శ్రీరాముని కల్యా ణానికి పెద్ద సంఖ్యలో హాజరవుతారు.

# దర్శనాల్లో చిన్నచిన్న తప్పిదాలుంటే రాజకీయం చేయడం తగదు

### అన్నా రాంబాబు వ్యాఖ్యలపై సొంతపార్టీ ఎమ్మెల్యే వాసుబాబు కౌంటర్

**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిబంధనలకు అనుగుణంగా ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, అధికారులు తిరుమలకు వచ్చి శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం చేసుకోవాలిగానీ, చిన్నచిన్న తప్పిదాలు ఉంటే రాజకీయం చేయడం తగదని సొంతపార్టీ వైసిపి ఎమ్మెల్యే వాసుబాబు ,ఆ పార్టీ ఎమ్మెల్యే అన్నారాంబాబు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చాడు. తిరుమల పవిత్రత కాపా డాలని, రాజకీయనాయకులు మంచిగా ప్రవర్తించాలన్నారు. అంతేగానీ దర్శ నాల విషయంలో రాద్ధాంతం చేసి, రాజకీయంగా వ్యాఖ్యలు చేయకూడ దన్నారు. సోమవారం ఉదయం వైసిపి ఎమ్మెల్యే వాసుబాబు కుటుంబంతో తిరుమలకుచేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకు న్నారు. సామాన్యభక్తులకు టిటిడి చక్కటి దర్శన సౌకర్యం కల్పిస్తోందన్నారు.

# కాలినడక భక్తులకు 'దివ్య' దర్శనం షురూ!



### ఏప్రిల్ 1నుంచి రోజుకు 15వేల టోకెన్లు జారీ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దేశవిదేశాల్లోని హిందూ భక్తులు తమకు ఏదేని ఆపదకలిగినా, కష్టాలు ఎదురైనా....ఇబ్బందుల నుంచి గట్టెక్కితే కాలినడకన తిరుమలకు వస్తామని మొక్కుకుని, ఆపదలు తొలగిన తరు వాత భక్తులు మొక్కుతీర్చుకునేందుకు తిరుపతి నుంచి అలిపిరి మెట మార్గంలోగానీ, చంద్రగిరి శ్రీవారిమెట్టుమార్గంలో కాలినడకన ఏడుకొండలకు చేరుకుంటున్నారు. ఇలా రోజువారీగా సుమారు 15వేలమంది నుంచి 20 వేల మంది వరకు సామాన్యభక్తులు మెట్ల మార్గంలో తిరుమలకు వస్తు న్నారు. ఈ భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి, అధికా రులు శుభవార్త చెప్పారు. కాలినడకన కొండకు వస్తే త్వరగా, సాఫీగా సంతృప్తికర వెంకన్న దర్శనమ్ కల్పించేందుకు దివ్యదర్శనం' టోకెన్లు జారీని పునరుద్దరిస్తోంది. ఈ టోకెన్లు ఏప్రిల్ 1వతేదీ శనివారం వేకువ జాము నుంచి మంజూరుచేసేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రణాళికలు సిద్దం చేశారు. తిరుపతి అలిపిరి మెట్ల మార్గంలో రోజుకు 10వేల దివ్యదర్శనమ్ టోకెన్లు, శ్రీవారిమెట్లమార్గంలో రోజుకు 5వేల టోకెన్లు జారీ చేస్తారు. ఈ టోకెన్లు కాలినడకన మెట్ల మార్గంలో వచ్చే భక్తులు ఎలాంటి దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేనివారికే జారీచేసేలా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేశారు. ఆధార్‌కార్డు ఆధారంగా జారీచేసే టిక్కెట్లు, టోకెన్లను సామా న్యభక్తులు అందుకుని ఇష్టదైవమ్ దర్శనం చేసుకునేలా కసరత్తు పూర్తి చేశారు. ఆ దిశగా కాలినడక భక్తులకు రోజుకు 15వేల టోకెన్లు జారీ చేస్తారు. వేసవిసెలవుల్లో ఈ టోకెన్లు భక్తులు అందుకుని కొండకు చేరు కుంటే మూడునాలుగుగంటల్లోపు గోవిందుడిని దర్శనం చేసుకునే భాగ్యం కలగనుంది. 2020ఏడాదిలో కరోనా వైరస్ వ్యాప్తితో భక్తులను తిరుమలకు అనుమతించడం నిలుపుదల చేశారు. దీంతో ఈ దివ్యదర్శనమ్ టోకెన్లు కూడా రద్దయ్యాయి. ఆ తరువాత భక్తుల విజ్ఞప్తుల మేరకు టిటిడి తాజాగా దివ్యదర్శనమ్ టోకెన్ల జారీని పునరుద్దరించింది. ఏప్రిల్ 1వతేదీ శనివారం ఉదయం నుంచి ఈ టోకెన్లు భక్తులు అందుకునేలా ఇఒ ధర్మారెడ్డి ఆదే శాలిచ్చారు. తిరుమలకు వచ్చే సామాన్యభక్తుల సౌకర్యార్థం టిటిడి అధికప్రా ధాన్యత కల్పిస్తున్నట్లు ఇఒ తెలిపారు.గతంలో రోజువారీగా 15వేలమందికి పైగా భక్తులు కాలినడకన వచ్చేవారు. ఇక వారాంతం శుక్ర,శని,ఆదివారాల్లో నడకమార్గాల్లో20వేలమంది భక్తులు సంఖ్య దాటిన సందర్భాలు ఉన్నాయి.

**భక్తుల మనోభావాలకు అనుగుణంగా:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ విచ్చేస్తున్న లక్షలాదిమంది భక్తుల మనోభావాలకు అనుగు ణంగా కాలినడక భక్తులకు దివ్యదర్శనమ్ టోకెన్లను టిటిడి పునరు ద్ధరించింది. ఈ టోకెన్లు అందుకున్న భక్తులకు స్వామివారి దర్శనా నంతరమ్ ఒక ఉచిత లడ్డూ అందుకునే వెసలుబాటు కలుగుతుంది. గతం లో లాగా కాలినడక భక్తులకు 20రూపాయలు సబ్సిడీతో రెండు లడ్డూలు, 70 రూపాయలకు 4లడ్డూలు అందుకునే విధానాన్ని రద్దుచేసిన విషయం విదితమే. అయితే వెంకన్న భక్తులు మాత్రం తమ మొక్కుబడుల్లో భాగంగా కాలినడక మొక్కులు తీర్చుకునే విశ్వాసంతోనే తిరుమలకు చేరుకుంటామని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్1వతేదీ నుంచి జారీకానున్న 15వేల దివ్యదర్శనమ్ టోకెన్లు సామాన్యభక్తులు అందుకునే విధంగా టిటిడి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది.

# డ్రగ్స్ కట్టడికి పక్కా చర్యలు

### అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ ఆదేశం

**చిత్తూరు, మార్చి 27 ప్రభాతవార్త:** డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై పక్కా చర్యలు తీసుకోవాలని అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ పోలీసు అధికారులను ఆదేశించారు. అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ సోమ వారం చిత్తూరు, తిరుపతి, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల ఎస్పీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో డిఐజి రవిప్రకాష్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా కేసుల్లో తయారీ, సరఫరా, విక్రయం, కొనుగోలు వరకు సంబంధం వున్న ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కేసుల్లో పలు రకాల నిందితులు వుంటారని, ఈ వ్యవహారంలో కీలక నిందితులు ఎక్కడో వుంటారన్నారు. గంజాయి ఎక్కడో పండించి అమ్మేవారు, ఎక్కడో వుండి సరుకు రిసీవ్ చేసుకొనే వారు, ట్రాన్స్‌పోర్టు చేసిన వారితో పాటు లోకల్ పెడ్లర్స్‌ను నిందితులుగా చేర్చాలన్నారు. అలాగే కమర్షియల్ క్వాంటిటీ కేసుల్లో 20 కేజీల కంటే ఎక్కువ మోతాదులో గంజాయి వుంటే లోకల్‌గా విక్రయించే వారిని గుర్తించి ఇందుకు సంబం ధించిన కీలక నిందితులు ఎవరనే విషయంను కనిపెట్టి చర్య లు తీసుకోవాలన్నారు. మూడు అంతకంటే ఎక్కు వ ఎన్‌డిపిఎస్ కేసుల్లో నిందితులున్న వారిపై పిడి యాక్ట్ నమోదు చేయాల న్నారు. అలాగే చెక్‌పోస్టులు, ప్రత్యేక దాడులు నిర్వహించి మాదకద్రవ్యాలు కట్టడికి చర్యలు తీసుకో వాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో చిత్తూరుజిల్లా ఎస్పీ రిశాం త్‌రెడ్డి, శ్రీసత్య సాయి,అనంతపురం జిల్లాల ఎస్పీలు పాల్గొన్నారు.

# రూ.18కోట్లతో భక్తుల రవాణాకు 10 'విద్యుత్ ధర్మరథాలు'

### తిరుమలఅంతటా ఉచిత బస్సుల సేవలు

**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలపై పర్యావరణ పరిరక్షణ వాహనకాలుష్యం తగ్గించడానికి ప్రత్యామ్నాయంగా విద్యుత్‌తో నడిచే 'ధర్మరథాలు' ఉచిత విద్యుత్ బస్సులను తిరుమల తిరుపతి దేవ స్థానం అందు బాటులోకి తీసుకు వచ్చింది. హైదరా బాద్ మెఘా సంస్థ 18కోట్ల రూపాయలు విరాళాల తో 10 విద్యుత్ బస్సులను ఉచితంగా అందించింది. సోమ వారం మధ్యాహ్నం ఈ ధర్మ రథాలను రాంభగీచా అతిది గృహాల వద్ద టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, ఒలెక్ట్రా సంస్థ సిఎండి కెవి ప్రదీప్, రవాణా జిఎం శేషారెడ్డి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. టిటిడి సిఇ నాగే శ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, తిరుమల అదనపు ఎస్‌పి ముని రామయ్య, టిటిడి డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ విద్యుత్ ధర్మరథాలు ఏప్రిల్ 15వతేదీ నుంచి భక్తులకు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ బస్సులను నడిపేందుకు టిటిడి డ్రైవర్లకు తగిన శిక్షణ, తిరుమలలోని వర్కుషాప్ సమీపంలో విద్యుత్ బస్సులకు ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు కూడా హైదరాబాద్‌కు చెందిన మేఘా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ చర్యలు తీసుకుంటుం దన్నారు మొదటి దశలో తిరుమలలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు 35కార్లు విద్యుత్‌తో నడిచేవి ఇచ్చా మన్నారు. ఆ తరువాత ఆర్టీసి యాజ మాన్యం 60బస్సులను విద్యుత్‌తో నడిచేవి అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఈ బస్సులు ఘాట్‌లో భక్తులను సాఫీగా, సురక్షితంగా ప్రయాణిస్తున్నాయని ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు.



# ఉండవల్లి శ్రీదేవి నమ్మకద్రోహం చేసారు: మాజీ మంత్రి పేర్ని నాని



**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** తాడికొండ ఎమ్మెలే ఉండవల్లి శ్రీదేవిది నమ్మక ద్రోహమని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) ఆరోపించారు. ఆమెకు నియోజకవర్గంలో ఆదరణ తగ్గిందన్నారు.నియోజకవర్గంలో ప్రజల మధ్యకు ముఖ్యంగా గడప,గడపకు వెళ్లలేని పరిస్థితి అన్నారు.ఆమెకు టిక్కెట్లు వచ్చే ఎన్నికల్లో ఇవ్వడం సాధ్యపడే పరిస్థితి కాదని పార్టీ అంతర్గత సమావేశాల్లో సీఎం జగన్ స్పష్టంచేసారన్నారు.పద్ధతి మార్చుకుని ప్రజల వద్దకు వెళ్లాలని చెప్పారన్నారు.ఆమెకు సీఎం జగన్ ఇచ్చిన గౌరవం, ప్రాధాన్యతను మరిచిపోయి ఇప్పుడు మాట్లాడుతున్నారన్నారు.ఉండవల్లి శ్రీదేవి శాసనమండలి ఎన్నికల్లో నమ్మక ద్రోహం చేసింది కాక, అవమానించారంటూ అసత్యాలు మాట్లాడుతున్నారన్నారు.ఆమె పట్ల నియోజకవర్గంలో ప్రజల్లో ఎలాంటి అభి ప్రాయం ఉందో సీఎం జగన్ నేరుగా ఆమెకే తెలిపారన్నారు.చంద్రబాబు గురిం చి పదే,పదే మాట్లాడాలన్న చికాకు అనిపిస్తుందన్నారు.అతని చరిత్ర అంతా కొనుగోలు రాజకీయమేనని నాని ఆరోపించారు. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడి చింది చంద్రబాబేనన్నారు.ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు.ఓటుకు కోట్లు కేసులో దొరికిన చరిత్ర చంద్రబాబుది కాదా? అని ప్రశ్నించారు. చంద్ర బాబు హైదరాబాద్ నుంచి పారిపోయి వచ్చింది నిజం కాదా అన్నారు. కొన డం,అమ్మడం చంద్రబాబు విజయ రహస్యమని ధ్వజమెత్తారు.23 మంది ఎం ఎల్ఎలను కొనుగోలు చేసిన చరిత్ర చంద్రబాబుదన్నారు. చంద్రబాబు అంటేనే నయవంచన,నమ్మకద్రోహం, వెన్నుపోటు అని అభియోగించారు.



ఎంఓయు పత్రాలు మార్చుకుంటున్న దృశ్యం

# ఎంఓయు, ప్రెస్ అకాడమీ సంయుక్తంగా జర్నలిజం డిప్లమో కోర్సు

### మూడేళ్ల అనుభవం, ఇంటర్ అర్హతతో ప్రవేశాలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి27, ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల్లో వృత్తి నైపుణ్యం పెంచడం లక్ష్యంగా సి.రాఘవాచారి ఏపి ప్రెస్ అకాడమీ జర్నలిజంలో డిప్లమో కోర్సులను ప్రారంభించనుందని ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. జర్నలిజంలో డిప్లమో కోర్సు ఏర్పాటుపై ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని జర్నలిజం విభాగంతో సోమవారం ఎంఓయు కుదుర్చుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6నెలల వ్యవధితో కూడిన డిప్లమో కోర్సుకు ఇప్పటికే సిల బస్‌ను రూపొందించినట్లు చెప్పారు. ఈ కోర్సులో ప్రవేశాలు పొందాలంటే జర్నలిజంలో 3ఏళ్ళ అనుభవం ఉండి, ఇంటర్ అర్హత కలిగినట్లయితే ఈ కోర్సులో ప్రవేశాలు పొందవచ్చునన్నారు. ప్రధానంగా గ్రామీణప్రాంత విలేక రులు జర్నలిజంలో డిప్లమో పూర్తిచేయడం ద్వారా తమ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చునన్నారు. దాంతోపాటుగా విద్యార్హత కూడా వస్తుం దన్నారు. ఈ కోర్సు ఆన్‌లైన్ విధానంలో అందిస్తున్నట్లు చెప్పారు. నాగార్జున యూనివర్సిటీ పరీక్షలు నిర్వహించడం డిప్లమో సర్టిఫికెట్ ఇవ్వడం వంటి అకడమిక్ అంశాలను నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం నిర్వహి స్తుందన్నారు. నాగార్జున యూనివర్సిటీ అకడమిక్‌గా ప్రతిష్టాత్మక కోర్సులతో ఉన్నత విద్యను అందిస్తుందని పేద విద్యార్థులు అధికసంఖ్యలో ఇక్కడ విద్యనభ్యసించడం జరుగుతుందని అభినందించారు. ఇక్కడ విద్యార్థుల ఎంతో మంది ఉన్నత శిఖరాలు అదిరోహించారని కొనియాడారు. రానున్న రోజుల్లో నాగార్జున యూనివర్సిటీ సెంట్రల్ యూనివర్సిటీగా రూపాంతరం చెందాలని ఆకాంక్షించారు. వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ మాట్లాడుతూ జర్నలిజంలో డిప్లమో కోర్సు ఏర్పాటుతో ఎంఓయు కుదుర్చుకున్నందుకు ప్రెస్ అకాడమీకి, చైర్మన్‌కు ధన్యవాదాలు తెలిపారు. అకడమిక్ అంశాల్లో తమ వర్సిటీ పూర్తిస్థాయిలో సహకరిస్తుందన్నారు. ఇప్పటికే జర్నలిజం కోర్సు చేసిన విద్యార్థులు దేశ వ్యాప్తంగా అనేక మీడియా సంస్థల్లో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. దాదాపు 100వాతం ఉద్యోగ అవకాశాలు ఉన్న కోర్సుల్లో జర్నలిజం మొదటిస్థానంలో ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ బి.కరుణ, ప్రెస్ అకాడమీకార్యదర్శి ఎం.బాలగంగా ధర్‌తిలక్‌లు ఎంఓయు పత్రాలు మార్చుకు న్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగాధిపతి డా॥అనిత, డా॥మధుబాబు, డా॥మాణిక్యరావు, ఆచార్య ఉదయ కుమార్, ఆచార్య చెన్నారెడ్డి, డా॥ నాగ రాజు, ఆచార్య శ్రీనివాసరెడ్డి, డా॥నాగకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమికి ముస్తాబవుతున్న మందిరాలు



సీతారాముల కల్యాణోత్సవం చిత్రం(ఫైల్)

**శ్రీకాళహస్తి, మార్చి 27 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తి పట్టణంలోనూ, పరిసర గ్రామాల్లో శ్రీరామమందిరాలు నవమి ఉత్సవాలకు ముస్తాబౌతున్నాయి.ఈ నెల 30 శ్రీరామనవమి కావటంతో గ్రామాల్లో సందడి నెలకొంది. అంతేకాక శ్రీకాళహస్తీశ్వరాలయంలో కూడా శ్రీరాముని కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ ఏడాది కూడా ధర్మకర్తల మండలి చైర్మెన్ సారథ్యంలో ఉత్సవాలు నిర్వహించనున్నారు.ఇందుకు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికె సాగర్‌బాబులు భారీ ఎత్తున నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు.

**గ్రామాల్లో సందడే సందడి:** సాధారణంగా శ్రీరామనవమి ఉత్సవాల్ని పట్టణంలోనే కాకుండా పల్లెల్లో కూడా అంగరంగవైభవంగా నిర్వహించటం ఆనవాయితీ. ఒక్కొక్క మందిరం పరిధిలోని అన్ని కుటుంబాల వారు భాగస్వాములుగా ఉభయాల్ని అందించటం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో శ్రీరామనవమి అంటే పల్లెల్లో ఎక్కడ లేని సంబరాలు, పోటీలు పడి ఉత్సవాలు నిర్వహిస్తారు. అయితే రెండేళ్ళ పాటు ఈ సంబరాల్ని కోవిడ్ మింగేసింది. ఈ ఏడాది భక్తుల భాగస్వామ్యంతో ఉత్సవాల నిర్వహణకు సన్నాహాలుచేస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న నెహ్రూవీధిలోని శ్రీ పట్టాభిరామ మందిరంలో బ్రహ్మోత్సవాలుగా నిర్వహించటం ఆనవాయితీ.ఈ ఉత్సవాల్ని నేడు నిర్వహించనున్నారు. ఇప్పటికే మందిరంను శుభ్రం చేసి చలువ పందిళ్ళు వేశారు. శ్రీకాళహస్తి పట్టణంలో సుమారు 70 మందిరాలు ఉన్నాయి. ఒక్కొక్క మందిరంలో పురాతన కాలం నాటి సీతారామలక్ష్మణుల చిత్రపటాలున్నాయి. ఆ రోజుల్లోనే ఉభయదారులు చిత్రపటాల్లోని శ్రీరాముని చిత్రాల్ని బంగారు పూతతో తయారు చేయించుకున్నారు. వాటిని గుర్తించిన దొంగలు కొందరు చిత్రపటాల్ని తీసుకెళ్ళారు. ఇటీవల కాలంలో సన్నిధివీధి, గాంధీవీధి, వైష్ణవకోనేరు వద్ద శ్రీరామమందిరాలు జీర్ణోద్ధారణ గావించారు. ఉత్సవాల్ని ప్రతి వీధిలోనూ ఘనంగా నిర్వహించటం ఆనవాయితీ. సన్నిధివీధి, అగ్రహా రంలోని మందిరంలో భారీ ఎత్తున ఉత్సవాలు నిర్వహించటం జరుగు తుంది. దేవస్థానం సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ సీతారాముల కళ్యా ణాన్ని ప్రసన్న వరదరాజస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించే వారు. ఇదో పండగ వాతావరణం చోటు చేసుకునేది. ఇప్పటికే రామమందిరాలు ముస్తాబు అయ్యాయి.శ్రీకాళహస్తి పరిసర గ్రామాల్లో శ్రీరామనవమిని ఎంతో ఘనంగా నిర్వహి స్తారు. ప్రతి గ్రామంలో రెండు మూడు రామమందిరా లుంటున్నాయి. ఇక్కడ ఉభయదారులు కూడా అధిక సంఖ్యలో ఉంటున్నారు.ప్రతి రోజూ రాత్రి వేళల్లో ఉభయదారులు పోటీలు పడి ఉత్సవాల్ని నిర్వహిస్తారు. కొన్ని గ్రామాల్లో 15రోజుల పాటు ఉత్సవాల్ని నిర్వహిస్తారు. ఏ రోజుకారోజు పో టీలుపడి సంబరాలు జరుపుతారు. ముఖ్యంగా పట్టాభిషేకం, కళ్యా ణోత్స వం, వసంతోత్సవం అంటే పండగల కన్నా అత్యధిక ప్రాధాన్యత ఇస్తారు. శ్రీకాళహస్తిలోని రామమందిరాల్లో చిత్రపటాలుంటే సన్నిధివీధిలో సీతారా మలక్ష్మణ భరతశత్రుఘ్నుల విగ్రహాల్నితయారు చేసి పూజలు జరుపుతున్నారు.

# బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లుతెరవాలి

### కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన

**విజయవాడ, మార్చి 27, ప్రభాతవార్త :** బిజెపి ప్రభుత్వం రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రాస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో లెనిన్ సెంటర్‌లో సోమవారం కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఇప్పటికైన ప్రభుత్వం కళ్ల తెరవాలని ఆయన హితవు పలికారు. సస్పెండ్ చేసిన రోజునే రాహుల్ గాంధీని క్వార్టర్స్ కూడా ఖాళీ చేయమని చెప్పడం దుర్మార్గపు చర్య అని రుద్రరాజు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్యనిర్వా హక అధ్యక్షులు సుంకర పద్మశ్రీ, నగర అధ్యక్షులు నరహరశెట్టి నర సింహారావు, లీగల్ సెల్ చైర్మన్ వి. గురునాథం, పి.వై కిరణ్, గొల్లకృష్ణ, లామ్ తాంతియా కుమారి మేడా సురేష్, మీసాల రాజేశ్వర రావు తదితరులు పాల్గొని కాగడాల ప్రద ర్శనను విజయవంతం చేశారు.





# ఇంటర్ పరీక్షాకేంద్రంలో చీఫ్ సూపరిండెంట్‌తో సహా 8 మంది ఇన్విజిలేటర్లు మార్పు

**రాజవొమ్మంగి, మార్చి 27, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంప చోడవరం డివిజన్ రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల లో జరుగుతున్న ఇంటర్ పరీక్షాకేంద్రంలో చీఫ్ సూపరిండెంట్‌తో బాటు 8 మంది ఇన్విజిలేటర్లు మార్పు జరిగిందని నూతన చీఫ్ సూపరిండెంట్ ఈపూరి ఈశ్వరప్రసాద్ సోమవారం తెలిపారు. స్థానిక కళాశాలలకు చెందిన లెక్చరర్లు ఇన్విజిలేటర్లుగా ఉండకూడదని ఉన్నతస్థాయి అధికారులు ఆదేశాల ప్రకారం ఈమార్పు జరిగిందని ఆయన అన్నారు. సోమవారం జరిగిన పరీక్షలకు 15 మంది విద్యార్థులు గైర్హాజర్ అయ్యారని చీఫ్ సూపరిండెంట్ తెలిపారు.


OFFICE OF THE RECOVERY OFFICER-II
**DEBTS RECOVERY TRIBUNAL**
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, A.P.

**FORM – 17**
(See Rule No. 53 of the Second Schedule to the Income Tax Act, 1961)
**NOTICE FOR SETTLING A SALE PROCLAMATION**
R.P. No.92 of 2017 in OA No.517 of 2016
Canara Bank (e-Syndicate Bank), Machilipatnam Branch, Krishna Dist
Versus
Sri Uttamvalli Elish Raju

To
(CD-1) Sri Uttamvalli Elish Raju, S/o Late Gopala Rao, D.No.20-579/3, Lakshmanaraopuram, Machilipatnam-521001

Whereas in execution of Recovery Certificate dated 30.01.2017 in O.A No.517/2016 for Rs. 11,65,079.35 Ps. with future interest @ 12.25% p.a. with half yearly rests from 24.05.2016 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

**SCHEDULE FILED ON BEHALF OF THE APPLICANT:**
An 1/2 unspecified extent of 133.55 Sq.Yds out of total extent of 267 Sq Yds of site together with an Building constructed in Ground Floor with plinth area of 778 Sq.Ft with all rights of easement and fixtures annexed to it situated in Lakshmanaraopuram municipal old ward no.17, present ward no.20, door no.20/579-3, Chilakalapudi, Machilipatnam town, SRO Machilipatnam, Krishna Dstrict having the following boundaries: A-Schedule Property: East: Municipal road, South: Damsmu peddanna land, West: Sudani Nancharamma land, North: Orsu venkata guruvulu land. B-Schedule Property: East: Vendee joint land, South: Vendee joint land, West: Vendee joint land, North: Vendee joint land.

**Given under my hand and seal of this Tribunal on the 1st March, 2023**
(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam



**FORM NO.14**
{See Regulation 33(2)}
OFFICE OF THE RECOVERY OFFICER-II
**DEBTS RECOVERY TRIBUNAL**
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**DEMAND NOTICE**
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/409/2018 06-03-2023
Canara Bank (e-Syndicate Bank), Machilipatnam Branch, Machilipatnam, Krishna District
Versus
Sri Syed Moulali & Another

To
(CD-1) Sri Syed Moulali, S/o Baaji, 5/101, Fathullabad, Machilipatnam, Bandar Mandal, Krishna District.
(CD-2) Sri Syed Khaja, S/o Baaji, 5/252, Fathullabad, Machilipatnam, Bandar Mandal, Krishna District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in OA/47/2017 an amount of **Rs. 18,10,449/- (Rupees Eighteen Lakhs Ten Thousand Four Hundred Forty Nine Only)** along with pendentellite and future interest @ 14.25% p.a. with yearly rests from 05/01/2017 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 26/04/2023 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

**Given under my hand and the seal of the Tribunal, on this date: 06/03/2023**
(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer

వార్త

పోరాటం ద్వారానే ప్రగతి లభిస్తుంది. ప్రపంచంలోని తుఫానులు, ఒత్తిళ్ల ద్వారానే సత్ఫలం ఏర్పడుతుంది.

-విల్‌డ్యూరాంట్

# రాబడికోసం భద్రతకు నీళ్లు!

దేశంలో రహదారులు రక్తసిక్తం అవుతున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి క్షేమంగా ఇంటికి వచ్చేది గ్యారంటీ లేని అభద్రతాభావం రోజురోజుకు పెరిగిపోతున్నది. 'ఏ నిమిషానికి ఏమి జరుగునోనన్నట్లు' ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొచ్చి ప్రాణాలు పోతాయే మోననే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. దేశంలో యేటా సగటున ఐదులక్షల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు అంచనా. దేశవ్యాప్తంగా 2021లో మొత్తం నాలుగు లక్షల పన్నెండువేలకుపైగా రహదారి ప్రమాదాలు చోటుచేసుకోగా వీటిలో లక్షయాభైనాలుగువేల మంది మరణించారు. మరో మూడులక్షల ఎనభైనాలుగు వేల మందికిపైగా గాయపడినట్లు జాతీయ నేరగణాంక సంస్థ (ఎన్‌సీఆర్బీ)స్పష్టం చేసింది. మృతుల్లో దాదాపు డెబ్భైవేల మందికిపైగా ద్విచక్ర వాహనదారులేనని వివరించింది. కారు ప్రమాదాల్లో ఇరవైమూడువేల ఐదువందల మందికిపైగా మరణించగా, లారీ, భారీ వాహనాల ప్రమాదాల్లో పధ్నాలుగువేల ఆరువందల మంది మృత్యువాత పడినట్లు ఎన్‌సీఆర్బీ నివేదిక వెల్లడించింది. ఆ యేడాది ద్విచక్రవాహనాల ప్రమాదాల్లో అత్యధికంగా తమిళనాడులో ఎనిమిదివేల రెండువందల యాభైమందికిపైగా మరణించారు. దేశంలో జాతీయ రహదారుల అభివృద్ధి, విస్తరణ, శరవేగంగా సాగుతున్నది. కొన్ని ప్రాంతాల్లో ఆరు, ఎనిమిది వరుస రహదారులు కూడా నిర్మిస్తున్నారు. మరొకపక్క అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో మెరుపు వేగంతో ప్రయాణించే సామర్థ్యం ఉన్న వాహనాలు అందుబాటులోకి వస్తున్నాయి. దీంతో వాహనాలపై వేగం నియంత్రణ కోల్పోయి ప్రమాదాలకు గురవుతున్నారనే ఆ నివేదిక వెల్లడించింది. రహదారిప్రయాణం అత్యంత ప్రమాదకరంగా పరిణమించిన దేశాల జాబితాలో ప్రస్తుతం ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో నిలిచింది. రెండు, మూడు స్థానాల్లో నిలిచి చైనా, బ్రెజిల్ దేశాల్లో రోడ్డుప్రమాదాల మృతులను కలిపి లెక్కించినా వాటి సంఖ్య లక్షలోపేఉంది. గత పదేళ్లలో దాదాపు పదిహేను లక్షల మందికిపైగా కేవలం ప్రమాదాల్లోనే మృతిచెందారు. ఇక క్షతగాత్రుల సంఖ్యకు అంతేలేదు. యేటా నాలుగైదు లక్షలమంది ఈ ప్రమాదాల్లో క్షతగాత్రులవుతున్నారు. గాయపడిన వారు కొందరు శాశ్వతంగా అంగవికలురై మంచానికే పరిమితమై కుటుంబానికి భారమవుతున్నారు. అభివృద్ధికి సోపానాలైన రోడ్లే మృత్యువుమార్గాలై మానవాళిని కబళిస్తుంటే ప్రమాదాలను నివారించలేమా? ఇందుకు ఎవరు బాధ్యులు? లోపం ఎక్కడున్నది? అనే ప్రశ్నలకుజవాబులు అందరికితెలిసినా ఆకోణంలో చర్యలు తీసుకోలేకపోతున్నారు. ప్రమాదాల నివారణకు అడపాదడప ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. అధ్యయనాలు జరిగాయి. నివేదికలు తెప్పించుకున్నారు. కారణాలు ఏమిటో, కారకులు ఎవరో కూడా నిపుణులు అధ్యయనం చేసి రిపోర్టులు ఇచ్చారు. కానీ ఆ నివేదికలు అటకెక్కించారనే చెప్పొచ్చు. ఎవరైన ముఖ్యులు చనిపోయినప్పుడు పెద్దసంఖ్యలో పేద ప్రజలు, కూలీనాలి జనాలు రహదారి ప్రమాదాల్లో మరణించినప్పుడు వీటి గురించి చర్చించడం, చర్యలు తీసుకుంటున్నట్లు పునరావృతం కాకుండా చేస్తామని హామీలు ఇవ్వడం ఆనవాయితీగా మారిపోయింది. ఇది ఇప్పటినుంచి కాదు మూడు, నాలుగు దశాబ్దాలుగా జరుగుతూనే ఉంది. సమీక్షల మీద సమీక్షలు చేస్తున్నారు. ఆదేశాలు ఇస్తున్నారు. అవేమీ అమలుకు నోచుకోవడం లేదనే చెప్పొచ్చు. ప్రమాదాలనివారణ విషయంలో చిత్తశుద్ధి ఉన్నట్లు కన్పించడం లేదు. ఎవరు ఎలాపోయినా, ఎంత మంది ప్రాణాలు అర్థాంతరంగా గాలిలో కలిసిపోయినా, ఎన్నిలక్షల కుటుంబాలు వీధిన పడినా ధనార్జనే ధ్యేయంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేం. ఎన్నిసార్లు నిబంధనలను ఉల్లంఘించినా, కాలంచెల్లిన వాహనాలతోకాసులు దండుకుంటున్నా తమకు డబ్బుకడితే చాలునని అధికారులు వ్యవహరిస్తుంటే మహా అయితే జరిమానా చెల్లిస్తే చాలు అనే ధీమాతో వాహనచోదకులు బరితెగిస్తున్నారు. ఖజానాకు డబ్బువస్తే చాలునన్నట్లు పాలకులు వ్యవహరిస్తున్నారు. ప్రమాదాల నివారణకు నిర్దిష్ట శాశ్వత చర్యలు చేపట్టని పాలకులు నిబంధనలను అతిక్రమించి, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపేవారి నుండి జరిమానా వసూలు చేయాలనే అధికారులకు లక్ష్యాలను నిర్దేశిస్తున్నది. ప్రమాదాలు జరగకుండా చూడడంకంటే నిబంధనలను అతిక్రమించిన వారిపై కేసులు పెట్టి జరిమానాలు విధించడం తద్వారా ప్రభుత్వ ఖజానాకు రాబడి ఇబ్బడిముబ్బడిగా పెంచడమే ఉద్దేశ్యంగా ప్రభుత్వాలు ఆదేశాలు ఇస్తున్నాయి. నెలనెలా ఎన్ని కేసులు పెట్టాలో, ఎంత వసూలు చేయాలో లక్ష్యాలు నిర్ణయిస్తున్నది. గత నాలుగైదు యేళ్లుగా చలాన్ల రూపంలో వసూలు చేస్తున్న డబ్బు ఎన్ని రెట్లు పెరిగిందో మరెన్ని కోట్ల రూపాయలకు చేరుకున్నదో రికార్డులు చూస్తే విస్తుపోవాల్సి వస్తున్నది. ఇదే సమయంలో సందట్లో సడేమియా అన్నట్లు కొందరు అధికారులు ఈ పేరుతో సొంత ఖజానాను నింపుకుంటున్నారు. దీంతో ప్రమాదాల నివారణ అందుకుకారణమయ్యే వాహనాల కట్టడి అనే లక్ష్యం నీరుగారిపోతుంది. మద్యం, మాదకద్రవ్యాలు కూడా మరొక ప్రధానకారణంగా చెప్పొచ్చు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు కళ్లుతెరవాలి. మద్యం సేవించో, లేక అలక్ష్యం, నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావనపోగొట్టాలి. అమెరికాతోపాటు కొన్ని దేశాల్లో లాగా మొదటితప్పుకు హెచ్చరిక, రెండోతప్పుకు మూడు నెలల లైసెన్సుసస్పెన్షన్ ఆ తర్వాత కూడా అలాగే చేస్తే ఆ వ్యక్తి జీవితంలో స్టీరింగ్ పట్టుకునే అవకాశం లేకుండా చేయడం వంటి నిబంధనలను అమలు చేయాలి. అందుకు అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి.

ఒక జెండా ఉంటే చాలు, జనాన్ని ఎక్కడకు కావాలంటే అక్కడకు తీసుకుపోవచ్చు.



థియోడర్ హెర్జల్

ప్రభుత్వ పదవిని చేపట్టిన ప్రతి వ్యక్తి తనను తాను ప్రజల ఆస్తిగా భావించుకోవాలి.



థామస్ జఫర్సన్

# రాహుల్ అనర్హతలో రాజకీయ కోణం!

**నేర నిర్ధారణనుకాక, శిక్ష అమ లును మాత్రం నెల రోజులు వాయిదావేసి అప్పీలుకు వీలు కల్పించారు. ఆ వెనువెంటనే ఆగమేఘాలమీద పరిణామాలు సంభవించి, మరునాడే రాహుల్‌ను పార్లమెంటు సభ్యత్వం నుంచి అనర్హుడిగా లోక్‌సభసచివాలయం ప్రకటించింది. మొత్తం విషయంలో న్యాయ పరమైన వివాదాంశాలు అనేకం ఉన్నాయి. కానీ అంతా సజావుగానే జరిగిందనుకున్నప్పటికీ, రాహుల్‌ను ఎంపిగా తప్పించడానికి వ్యవస్థ లో ఎంతో ఆతృత, శ్రద్ధ, పట్టింపు, వేగం కనిపించాయి. రాజకీయ దృష్టితోనే ఇంత హడావిడి అనర్హత జరిగిందన్న అభిప్రాయం కలు గుతోందంటే అందులో అసహజం ఏమీలేదు. దీనికి బిజెపికిఉండే కారణం దానికి ఉందని వ్యాఖ్యానాలు వస్తున్నాయి.**



మన్నారం నాగరాజు

రాజకీయాల్లో హత్యలుండవు, ఆత్మహత్యలే ఉంటాయ్! అనే బలమైన నానుడి ఒకటి ఉంది. ప్రస్తుతం రాహుల్ గాంధీ ఉదంతంలో బిజెపి చర్యలు కూడా అందుకు నిదర్శనమని చెప్పవచ్చు. ఇలా సూరత్ కోర్టు తీర్పు రాగానే అలా ఆగమేఘాల మీద రాహుల్‌ను చట్టసభ సభ్యత్వానికి అనర్హుడిగా ప్రకటించడంలో మోడీ ప్రభుత్వానికి ఉన్న ఆతృత అందరికి తెలిసిందే. గత సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో చేసిన ఒక వ్యాఖ్యలో కొందరు మోడీల మీద విమర్శ ఉన్నదా, అందరు మోడీల మీద నింద ఉన్నదా, నిజానికి మోడీలకు అంటూ ఒక గుంపు, కులం, కోవ ఉన్నాయా? ఈ ప్రశ్నల మీద రాజకీయ విశ్లేషకులు ఇంకా చర్చిస్తూనే ఉన్నారు. నేర నిర్ధారణనుకాక, శిక్ష అమలును మాత్రం నెల రోజులు వాయిదావేసి అప్పీలుకు వీలు కల్పించారు. ఆ వెనువెంటనే ఆగమేఘాలమీద పరిణామాలు సంభవించి, మరునాడే రాహుల్‌ను పార్లమెంటు సభ్యత్వం నుంచి అనర్హుడిగా లోక్‌సభసచివాలయం ప్రకటించింది. మొత్తం విషయంలో న్యాయ పరమైన వివాదాంశాలు అనేకం ఉన్నాయి. కానీ అంతా సజావుగానే జరిగిందనుకున్నప్పటికీ, రాహుల్‌ను ఎంపిగా తప్పించడానికి వ్యవస్థలో ఎంతో ఆతృత, శ్రద్ధ, పట్టింపు, వేగం కనిపించాయి. రాజకీయ దృష్టితోనే ఇంత హడావిడి అనర్హత జరిగిందన్న అభిప్రాయం కలుగుతోందంటే అందులో అసహజం ఏమీలేదు. దీనికి బిజెపికిఉండే కారణం దానికి ఉందని వ్యాఖ్యానాలు వస్తున్నాయి. ఆయన్ను పార్లమెంట్ నుంచి బయటికి పంపిస్తే ఇక లోక్‌సభలో గౌతమ్ అదానీ గురించి గట్టిగా నిలదీసే ఒక పెద్ద నాయకుడు ఉండడు. వేరే పార్టీ నాయకులు ఎవరూ అంత సాహసం చేయరు. చేసినా ఇటువంటి గతి పట్టిస్తామని మోడీసర్కారు ఈ వ్యవహారాన్ని తెర పైకి తీసుకొచ్చిందో తెలియదు. ఈ పరిణామం మాత్రం రాజకీయంగా బిజెపికి లబ్ధి చేకూరుస్తుందని ఎవరూ చెప్పలేరు. 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో కర్ణాటకలోని కోలార్‌లో రాహుల్ ప్రధానిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలుఉన్నాయి. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 499,500ల కింద రాహుల్‌పై కేసు నమోదైంది. ఈ సెక్షన్ల ప్రకారం సూరత్ దిగువ కోర్టులో నేరం రుజువైనట్టు తీర్పువచ్చింది. ఆ వ్యాఖ్యలు చేసినందుకు గాను ఆయనకు రెండేళ్ల జైలు శిక్షపడింది. రాహుల్‌ను దోషిగా గుర్తించి, తీర్పు ప్రకటించిన తర్వాత కోర్టు ఆయనకు బెయిలు ఇచ్చింది. పై కోర్టులో అప్పీలు చేసుకొనేందుకు 30 రోజుల గడువు ఇచ్చింది. రాహుల్‌పై ఫిర్యాదు దాఖలు చేసింది. బిజెపి ఎమ్మెల్యే పూర్ణేశ్ మోడీ అని అందరికి తెలిసిందే. నాలుగేళ్ల క్రితం నాటి ఒక క్రిమినల్ పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ కోర్టు తీర్పునివ్వడంతో, దాన్ని కారణంగా చూపిస్తూ ఎంపిగా ఆయనపై అనర్హత వేటు వేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 102(1), ప్రజాప్రాతినిధ్యం చట్టం 1951ప్రకారం రాహుల్ గాంధీని అనర్హుడిగా ప్రకటిస్తున్నట్లు లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ నోటీసులు జారీ చేయడంతో వివాదం షురూ అయింది. కేరళలోని వాయనాడ్ నుంచి ఎంపిగా గెలుపొందిన రాహుల్‌తాజా పరిణామాల నేపథ్యంలో లోక్‌సభలో తన ప్రాతినిధ్యాన్ని కోల్పోవలసి ఉంటుంది. ప్రతిపక్ష పార్టీనేతలు, ఎంపిలు ఈ విషయంలో ఐక్యంగా పోరాడితేనే రేపు బిజెపియేతర పక్షాలు రాజకీయంగా బతికి బట్టకడతాయని చెప్పకతప్పదు. రాహుల్‌గాంధీ వంటి నేతనే సాంప్రదాయాలకు భిన్నంగా అనర్హుడిని బిజెపి ప్రభుత్వం చేసిందంటే ప్రాంతీయ పార్టీలు చిన్నాచితక పార్టీల పరిస్థితి ఏవిధంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. సుమారు నాలుగు నెలల పాటు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా భారత్‌జోడో యాత్ర చేపట్టారు. ఈ యాత్రకు దేశంలోనేకాదు అంతర్జాతీయంగా మంచి పేరులభించింది. ఈ పాదయాత్రపైముఖ్యంగావిదేశీ మీడియా కూడా ఆసక్తి కనబరిచింది. జర్మనీకి చెందినప్రభుత్వ మీడియా ఛానల్ డిడబ్ల్యు గత డిసెంబర్ రెండోవారంలో ఒక అద్భుత కథనం ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ ఈ యాత్ర ద్వారా



రాహుల్ గాంధీ

ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, మతపరమైన సమస్యలను లేవనెత్తుతూ కోల్పోయిన రాజకీయ ప్రాబల్యాన్ని తిరిగి పొందాలని కోరుకుంటోంది. రాహుల్ గాంధీని మాస్‌లీడర్‌గా నిలబెట్టాలని కూడా అనుకుంటోంది. తన 100సంవత్సరాల సుదీర్ఘచరిత్రలో చాలావరకు భారత రాజకీయాలకు మార్గనిర్దేశం చేసిన రాజకీయపార్టీ ఇప్పుడు 2024 సాధారణ ఎన్నికలకు ముందు ఏదోఒక విధంగా పునరుజ్జీవం పొందడానికి ప్రయత్నిస్తోంది. ఒకప్పుడు భారత రాజకీయాలను శాసించిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం భారతదేశంలోని మొత్తం31రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో కేవలం మూడింటిలో మాత్రమే ప్రభుత్వాన్ని నడుపుతోంది. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ హిమాచల్‌ప్రదేశ్‌లలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఉంది. అదే సమయంలో తమిళనాడు, బీహార్, జార్ఖండ్‌లలో ప్రాంతీయ భాగస్వామ్య పార్టీలతో అధికారం పంచుకుంటోంది. గతంలో కూడా కాంగ్రెస్ అధికారంలో లేనప్పుడు ప్రతిపక్ష పాత్ర పోషించింది. అయితే ప్రతిపక్ష నేత కావడానికి కూడా కాంగ్రెస్‌కు ఎంపిలు లేకపోవడం, ఇదే తొలిసారి అని రాసింది. దాంతోపాటు ప్రముఖ రాజకీయ విశ్లేషకులు జోయాహాసన్ ఇటీవల ప్రచురించిన తన పుస్తకం 'ఐడియాలజీ అండ్ ఆర్గనైజేషన్ ఇన్ ఇండియన్ పాలిటిక్స్'లో కాంగ్రెస్ పతనాన్ని గత దశాబ్దంలో భారత రాజకీయాల్లో వచ్చిన విస్తృత మార్పులతో ముడిపెట్టారు. డిడబ్ల్యుతో హాసన్ మాట్లాడుతూ భారతదేశం గురించి కాంగ్రెస్ పార్టీ ఆలోచనకు హిందూ జాతీయవాదం ఒక ముఖ్యమైన సవాలుగా మారింది. గ్రౌండ్ రియాలిటీ గాని, వ్యూహాత్మకంగా చూసినా మతతత్వంతో కూడిన రాజకీయాల కలయిక కాంగ్రెస్ పార్టీకి ప్రయోజనాలు ఇవ్వదు. అటువంటి పరిస్థితుల్లో రాజకీయ ప్రత్యామ్నాయాన్ని సృష్టించాలి అని అభిప్రాయపడ్డారు. ఇండియాలో ఈ ఏడాది చాలా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. వాటిలో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి ముఖ్యమైన రాష్ట్రాలు కూడా ఉన్నాయి. గతంలో ఈ మూడు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కానీ బిజెపి రాజకీయ వ్యూహం, కాంగ్రెస్ అంతర్గత విభేదాల కారణంగా కాంగ్రెస్ రెండు రాష్ట్రాల్లో మాత్రమే తన ప్రభుత్వాన్ని కాపాడుకోగలిగింది. ఈ ఎన్నికలు ముగిసిన కొన్ని నెలల అనంతరం 2024లో భారత్‌లో సాధారణ ఎన్నికలు జరగనున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ ఏదో విధంగాతమ పార్టీ పట్ల సామాన్య ఓటర్లలో ఉత్సాహం నింపాలని ప్రయత్నిస్తున్నారు. భారతదేశ 75 ఏళ్ల సుదీర్ఘ ప్రజాస్వామ్య రాజకీయ ప్రయాణంలో మూడింట రెండొంతులవరకు కాంగ్రెస్ పార్టీ దేశానికి నాయకత్వం వహించింది. దాదాపు 40 యేళ్ల పాటు భారతదేశాన్ని పాలించిన గాంధీ, నెహ్రూ కుటుంబం ఈ దేశానికి ముగ్గురు ప్రధానులను అందించింది. అయితే రాహుల్ నాయకత్వంలో అదేపార్టీ అసెంబ్లీ ఎన్నికల నుంచి సార్వత్రిక ఎన్నికల వరకు నిరంతర ఓటమిని చవిచూస్తోంది. ప్రస్తుతం భారత పార్లమెంటులో కాంగ్రెస్‌పార్టీ ఎంపిల సంఖ్య 53 మాత్రమే. అయితే బిజెపి ఎంపిల సంఖ్య 303గా ఉంది. వివిధ వర్గాలను ఏకతాటిపైకి తీసుకురావడంలో గాంధీ కుటుంబం విఫలమైన తీరు స్థానికస్థాయిలో స్తబ్దతతోపాటు పెద్ద నాయకులు పార్టీని వీడేందుకు కారణమైందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అని కథనంలోరాశారు. ఇలాంటి పరిస్థితుల్లో తక్షణం అనర్హత వేటుపడకుండా తనను కాపాడగలిగే ఒక ఆర్డినెన్స్‌ను గతంలో రాహుల్‌గాంధీ వ్యతిరేకించిన విషయం తెలిసిందే. ఈరోజు లోక్‌సభ సభ్యత్వం విషయంలో తాను ఎదుర్కొంటున్న సంక్షోభం నుంచి రక్షించగలిగే ఒక ఆర్డినెన్స్‌ను పదేళ్లకిందట రాహుల్ గాంధీ వ్యతిరేకించారు. అసంబద్ధమైనదిగా రాహుల్ గాంధీ 2013 సెప్టెంబర్‌లో అభివర్ణించారు. ఈ ఆర్డినెన్స్‌లోనికొన్ని షరతుల ప్రకారం కోర్టులో దోషులుగా తేలిన తర్వాత కూడా ఎంపిలు, ఎమ్మెల్యేలపై తక్షణమే అనర్హత వేటు వేయరాదని ఆర్డినెన్స్‌లో పేర్కొన్నారు. ఆ సమయంలో కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడిగా రాహుల్‌గాంధీఉన్నారు. కళంకిత ఎంపిలు, ఎమ్మెల్యేలపై యూపిఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను అసంబద్ధమైనదిగా అభివర్ణించిన రాహుల్‌గాంధీ దాన్ని చింపి పారేయాలని అన్నారు. ఆర్డినెన్స్ గురించి రాహుల్ మాట్లాడుతూ ఈ దేశంలోని ప్రజలు నిజంగా అవినీతిపై పోరాడాలనుకుంటే ఇలాంటి చిన్నచిన్న రాజీలను చేయకూడదు. ఇప్పుడు ఒక చిన్న రాజీకి తలొంచితే ముందుముందు అన్నిరకాల ఒత్తిడిలకు తలొగ్గాల్సి ఉంటుంది. ఆ తర్వాత యూపిఏ ప్రభుత్వం ఆ ఆర్డినెన్స్‌ను ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. ఈ ఆర్డినెన్స్‌కు ఆమోదం దక్కి ఉంటే ప్రస్తుత పరిస్థితుల్లో సూరత్‌కోర్టు తీర్పుకారణంగా రాహుల్ గాంధీ ఈ అనర్హత వేటు నుంచి బయటపడి ఉండేవారు. ●

# ఆర్థిక అసమానతలు తొలగేదెలా?

ఐ.ప్రసాదరావు

భారతదేశం అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటుంది. దేశజాతీయ స్థూల ఉత్పత్తి రోజురోజుకు పెరుగుతూ, జిఎస్టీ రాబడి నెలకు దాదాపు లక్షాయాభైవేల కోట్ల రూపాయలకు చేరుతూ ఇన్‌కంటాక్స్ రిటర్న్లు పెరుగుతూ సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్న తరుణంలో మరోవైపు సెన్సెక్స్, నిఫ్టీ సూచి పెరుగుతున్నాయి. అయినా దేశంలో పేదరికం, ఆకలికేకలు, నిరుద్యోగం, అనారోగ్యం వెంటాడుతూ ఉన్నాయి. కనీస సౌకర్యాలు లేకపోవడం గమనార్హం. నేటికీ ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం నిర్వహించే మానవ అభివృద్ధి సూచికలో 2021-22లో 132 స్థానంలో భారత్ నిలుచుట గమనార్హం. దీనికి కారణాలు నేటి ప్రభుత్వాలు విశ్లేషణ చేయాలి. అధికార పక్షం క్రాస్ ఓటింగ్ ద్వారా తన బలాన్ని పోగొట్టుకున్న వానివలే, అంకెలు చూసుకొని అభివృద్ధి చెందినామని ప్రభుత్వాలు భావిస్తే బోర్లా పడ్డట్టే. కావున ఇకనైనా ప్రజల వాస్తవ జీవితాల్లో మార్పులు వచ్చే విధంగా ప్రభుత్వాలు కంకణం కట్టుకోవాలి. మానవ అభివృద్ధి సూచికలో ఫిన్లాండ్, స్వీడన్, నార్వే వంటి నార్డిక్ దేశాలు ముందంజలో ఎలా ఉంటున్నాయో ఏయే రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నాయో గ్రహించాలి. ఒకదేశం అభివృద్ధి విద్య, వైద్య రంగాలపై ఆధారపడి ఉంటుందనే విషయం మరువరాదు. గత రెండు సంవత్సరాలుగా వివిధ దేశాల్లో భారత్ ప్రపంచంలో చాలా వెనుకబడి ఉన్నట్లు అంతర్జాతీయ నివేదికలు చెబుతున్నాయి. పేదరికంలో 66వ స్థానం, ఆకలి సూచి 107, మహిళాభద్రతలో 133, నిరుద్యోగ రేటు 23.01 శాతం, అవినీతిలో 85వ స్థానం, సంతోషంలో 139, లింగ వివక్షతలో 140వస్థానంలో ఉండుట గమనార్హం. మానవుడు సగౌరవంగా జీవించడానికి మూడుపుటలా తిండి, కనీస అవసరాలతో జీవించాలి అని అనేక అంతర్జాతీయ చట్టాలు, ఆ మాటకు వస్తే భారత రాజ్యాంగం సమానంగా జీవించేందుకు హక్కు ఇచ్చింది. అయినప్పటికీ ఈ డెబ్భైఐదు సంవత్సరాలపాటు దేశాన్ని పాలించిన ప్రభుత్వాలు, పార్టీలు, నాయకులు, ప్రజలకు కావలసిన కూడు, గూడు గుడ్డ నేటికీ అందించలేకపోవడం దురదృష్టకరం. ఎన్నికలవేళ అనేక వాగ్దానాలు ఇస్తూప్రజలను ప్రలోబాలకు గురిచేస్తూ ఓట్లు దండుకునే పథకాలే అమలు చేస్తూ గద్దెనెక్కుతూ పాలన అందిస్తున్నారు. ఇంకా ఓట్లు అధిక సంఖ్యలో రాబట్టుకునే క్రమంలో ప్రజల మధ్య కుల, మత, జాతి, లింగ, ప్రాంతీయ భాషాచిచ్చులు పెడుతూ లాభం పొందుట పరిపాటిగా మారుతుంది. అంతేగాని దేశ ప్రజలు అందరూ సమానంగా జీవించేందుకు కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో విఫలమవుతున్నారు. కనీసం అందరికీ మంచినీటి సౌకర్యం అందించలేకపోవడం బాధాకరం. అందరికీ సమానమైన నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు కృషి చేయడం లేదు. విద్యావైద్య రంగాలను ప్రైవేటీకరణ చేయడానికి రకరకాల మార్గాలు ప్రవేశపెట్టారు. బడ్జెట్లో నిధుల కేటాయింపులు అరకొరగా ఉండుట గమనార్హం. దీనికిఅంతటికి కారణం దేశంలోని సంపద కొంతమంది చేతుల్లో కేంద్రీకృతమైఉంది. 77శాతం సంపద కేవలం పదిశాతం జనాభా వద్ద ఉండుట గమనార్హం. పబ్లిక్ బ్యాంకులు, ప్రభుత్వాలునిధులు రకరకాల పేర్లతో కార్పొరేట్లకు దోచిపెడుతున్నారు. ధనికులు భూస్వాములు తీసుకున్న రుణాలు మాఫీ చేయడం, వైండప్, రైట్ చేయడం ద్వారా ప్రజలసొమ్మును కార్పొరేట్లకు ధారాదత్తం చేయడం జరుగుతుంది. అందరికీ విద్య అందని ద్రాక్షగా ఉండుట వలన చాలామంది అనేక రంగాల్లో వెనుకబడుట జరుగుతుంది. బడుగు బలహీనవర్గాల ప్రజలు, గిరిజనులు అభివృద్ధి నేటికీ ఆమడదూరంలో ఉండుట గమనార్హం. అందరికీ నాణ్యమైన విద్యవైద్యం అందించేందుకు ప్రభుత్వాలు నేటికీ కృషి చేయడం లేదు. హెల్త్‌కేర్, శానిటేషన్, క్లీన్‌వాటర్, ఎనర్జీ, క్వాలిటీ ఎడ్యుకేషన్, మంచి పర్యావరణం, మహిళాభద్రత, అవినీతి రహిత సమాజం, ఉద్యోగఉపాధి అవకాశాలు, లింగవివక్షత లేని సమాజం ఏర్పాటు చేసే విధంగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా పాటుపడాలి. ప్రభుత్వరంగ సంస్థలు, ప్రజల కనీస అవసరాలు తీర్చే అంశాలపై దృష్టి సారించాలి. బడ్జెట్లో నిధులు కేటాయింపులు పెంచాలి. ప్రస్తుతం అనేక అంతర్జాతీయ సంస్థలకు నాయకత్వం వహిస్తున్న భారతదేశం భవిష్యత్తులో వివక్షతలు, అసమానతలు లేని దేశంగా భారత్‌ను నిలుపగలుగుతారని ఆశిద్దాం. ●

# ఆహారాన్ని వృధా చేయడమూ పెద్ద నేరమే

బి.మధుసూదన్ రెడ్డి

అన్నం పరబ్రహ్మస్వరూపం అన్న వేద భూమి భారతం. మెతుకు విలువ తెలిసిన నేల మన దేశం. పళ్లెంలో ఒక్క మెతుకు కూడా మిగల్చకుండా దేవుడి ప్రసాదంలా భావించే రైతు శ్రమ ఫలం ఆదర్శప్రాయం. ఇలాంటి దేశంలో నిరుపేదలకు రెండుపూటల ఆహారం దొరక్క ఆకలి కేకలు పెడుతున్న ఇండియాలో కూడా ఆహారాన్ని వ్యర్థ పదార్థ రూపంలో డస్ట్‌బిన్ పాలు కావడం శోచనీయం. ప్రపంచవ్యాప్తంగా ప్రతియేటా 931 మిలియన్ టన్నుల ఆహారాన్ని వ్యర్థ పదార్థాంగా, ఇందులో 569 మిలియన్ టన్నుల గృహ వ్యర్థాలు (61శాతం), 244 మిలియన్ టన్నులు ఆహార సేవల వ్యర్థాలు (26శాతం), 118 మిలియన్ టన్నుల రిటేల్ ఆహార వ్యర్థాలు (13శాతం) ఉన్నాయని విశ్లేషించబడింది. ప్రపంచ దేశాల వార్షిక తలసరి వ్యర్థాలు 121 కేజీలు ఉండగా అందులో 74 కేజీలు గృహవ్యర్థాలు, 32 కేజీలు ఆహార సేవల్లో వ్యర్థాలు, రిటేల్‌లో 15 కేజీల ఆహారం వ్యర్థం అవుతున్నది. ఇండియాలో 68.7 మిలియన్ టన్నుల (వార్షిక తలసరి ఫుడ్‌వేస్ట్ 50 కేజీలు) ఆహారాన్ని వ్యర్థ పదార్థంగా ఇంట్లోంచి చెత్తకుప్పల్లో వేస్తున్నారని ఐక్యరాజ్యసమితి ఎన్విరాన్‌మెంటల్ ప్రోగ్రామ్ ఆహార వ్యర్థాల సూచిక-2021 నివేదిక కూడా బహిర్గత పరిచింది. ఏడాదికి 690 మిలియన్ల ప్రజలు ఆకలి కోరల్లో ముఖ్యంగా కొవిడ్-19 కల్లోలం అనంతరం మూడు బిలియన్ల ప్రజలు పోషకాహారానికి దూరంగా ఉన్న వేళ ప్రపంచ ఆహార ఉత్పత్తిలో 17 శాతం ఫుడ్‌వేస్టేజ్ జరగడం విచారకరం. ప్రపంచ ఆకలి సూచీ (గ్లోబల్ హంగర్ ఇండెక్స్) 2022 వివరాల ప్రకారం 121 దేశాల్లో 107వ స్థానంలో భారత్ ఉన్నదని తెలుస్తున్నది. ఇండియాలో వార్షిక తలసరి 50 కేజీల (దేశ ప్రజలు యేడాదికి 68.8 మిలియన్ టన్నులు) ఆహారాన్ని వ్యర్థం చేస్తున్నారని నివేదిక తెలిపింది. అతి తక్కువ ఫుడ్‌వేస్ట్ ఆస్ట్రియాలో వార్షిక తలసరి వ్యర్థాలు 39 కేజీలు ఉండగా, అత్యధికంగా నైజీరియాలో 189 కేజీలుగా నిర్ణయించబడింది. అమెరికాలో తలసరి ఫుడ్‌వేస్ట్ 9 కేజీలు (19.4 మిలియన్ టన్నులు) చైనాలో యేడాదికి తలసరి ఫుడ్‌వేస్ట్ 64 కేజీలు (91.6మిలియన్ టన్నులు)ఉందని తేల్చింది. గృహాలు, హోటల్స్, రిటేల్ ఔట్‌లెట్స్ ద్వారా ఆహారం వ్యర్థం కావడం జరుగుతోంది. భోజనం తరువాత మిగిలిన ఎముకలు, పీచుపదార్థాలు లాంటి తినడానికి వీలుకాని వ్యర్థాలను బయట వేయడం సర్వసాధారణంగా జరుగుతుంది. కానీ కొన్ని సంపన్న



గృహాలు, శుభకార్యాలు, విందుభోజనాల అనంతరం మిగిలిన శుద్ధ ఆహారాన్ని డస్ట్‌బిన్ లేదా పెంటపాలు చేయడం నేరసమానమని గమనించాలి. ఆహార ఉత్పత్తిలో అపార రైతు శ్రమ, నీటి వినియోగం, ఎరువులు, క్రిమిసంహారక మందులు, ఆర్థికవనరులు, వ్యవసాయ వనరులు వినియోగించబడి ఉంటుందని గుర్తుంచుకోవాలి. ఫుడ్‌వేస్టేజ్‌తో వాతావరణ మార్పులు, ప్రకృతి విధ్వంసం, జీవి వైవిధ్యం, కాలుష్యం, వ్యాపారం, నీటి కొరత, భూసారం ఆర్థిక దుష్ప్రభావం, ప్రభుత్వ యంత్రాంగం, నిధుల వినియోగం, పౌర రైతు సేవలు సంబంధాన్ని కలిగి ఉంటాయని గుర్తుంచుకోవాలి. ఆహార వ్యర్థాల ఫలితంగా 8-10 శాతం హరితగృహ వాయువులు విడుదల అవుతున్నాయని విశ్లేషించారు. విపత్తు రివకరీ ప్రణాళికల్లో ఆహార వ్యర్థాలను తగ్గించడం ప్రధాన అంశమని వివరించారు. ఆహారవ్యర్థాలను తగ్గించే యజ్ఞంలో ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, వ్యాపార సామ్రాజ్యాలు, రైతులు, పౌర సమాజం, దాతృత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయవలసి ఉంటుంది. ఆహార పదార్థాలను ఆలోచించి పరిమితంగా కొనడం, తయారు చేసుకోవడం, అవసరం మేరకే వాడడం, సమతుల పోషకాహారాన్ని ఆస్వాదించడం వంటి చర్యలతో ఆహార వ్యర్థాలు తగ్గించబడటంతోపాటు ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ రక్షణ, ఆర్థిక నష్టనివారణ సిద్ధిస్థాయి. ఆహార పదార్థాల వ్యర్థాలను కట్టడిచేయడం ద్వారా మానవాళికి కాకుండా భూగ్రహానికి కూడా ఎంతో మేలు కలుగడంతోపాటుగా ఆహారభద్రత, వాతావరణ సకారాత్మక మార్పులు, డబ్బు ఆదాయ, నీటి లభ్యత, నేల నాణ్యత, పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య స్థాపన, వ్యర్థాల నిర్వహణ లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. అభివృద్ధిచెందిన ధనిక దేశాలతో(తలసరి వార్షిక వ్యర్థాలు 79కేజీలు)పాటు, అభివృద్ధి చెందుతున్న మధ్య ఆదాయ (తలసరి 76 కేజీలు) అల్ప ఆదాయ పేద దేశాల్లో (తలసరి 91 కేజీలు) కూడా గృహ ఆహార పదార్థాలు అతిగా వ్యర్థం కావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ప్రపంచదేశాల్లో తలసరి వార్షిక గృహ ఆహార వ్యర్థాలు అత్యధికంగా నైజీరియాలో 189 కేజీలు, రువాండలో 164 కేజీలు, గ్రీస్‌లో 142 కేజీలు, దక్షిణ ఆఫ్రికాలో 134 కేజీలు, బెహరెన్‌లో 132 కేజీలు, టాంజానియాలో 119 కేజీలు, ఇజ్రాయిల్ 105 కేజీలు, ఆస్ట్రేలియాలో 102 కేజీలు, కెన్యాలో 100 కేజీలుగా నమోదు అయ్యాయి. దక్షిణ ఆసియా దేశాల్లో ఇండియాలో గృహ తలసరి వార్షిక వ్యర్థాలు 50 కేజీలు ఉండగా, అఫ్ఘానిస్థాన్‌లో 82 కేజీలు, భూటాన్‌లో 79 కేజీలు, శ్రీలంకలో 76 కేజీలు, పాకిస్థాన్‌లో 74 కేజీలు, బంగ్లాదేశ్‌లో 65 కేజీలు రికార్డు అయ్యాయి. అన్నాన్ని జీవ ఇంధనంగా భావించి ఒక్కొక్క మెతుకులో దాగిన కర్షక శ్రమను గౌరవించి, ముద్ద ముద్దలో అన్నదాతకు కృతజ్ఞతలు తెలిపి, ఆకలి లేని లోకాన్ని స్వప్నిస్తూ, ఆహార పదార్థాలను వ్యర్థం కాకుండా జాగ్రత్తపడుతూ, ఆరోగ్య మానవాళిని నిర్మించుకుందాం. ●

# ప్రజావాక్కు

## ఇసుక అక్రమాలు!

రాష్ట్రంలో ఇసుకసరఫరాపై అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాలకుల ఆర్భాటప్రచారం శృతిమించిపోయింది. అంతా పారదర్శకం, అవకతవకల్లేవు. అందరికీ అందుబాటులో ఇసుక అంటూ వారం వారం చిట్‌ఫండ్ కంపెనీ లెక్కన ప్రకటనలు గుప్పిస్తున్నారు. అయితే గత తొమ్మిది నెలలుగా ఇసుక డబ్బు ప్రభుత్వ ఖజానాకు చేరని వైనం పత్రికల్లో వచ్చింది. దీనిపై పాలకుల్లో ఉలుకూ లపలుకూలేదు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా నదీగర్భాల నుంచి అర్ధరాత్రి అక్రమతవ్వకాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. పాలకపార్టీలోనే ఈ అక్రమదందాల్లో కొట్లాటలు నిత్యంపత్రికల్లో చూస్తున్నాం. ఇసుక అక్రమ లావాదేవీల్లో చిక్కుకొని ఆత్మహత్యలకుసైతం పాల్పడుతున్నవార్తలు వెలుగు చూస్తున్నాయి. గత ప్రభుత్వంపైఅసత్యఆరోపణలు చేసిబడాయి కబుర్లు చెప్పిన పెద్దలు ప్రస్తుత దుస్థితిపై పెదవి విప్పాలి.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

## జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

రాష్ట్ర హైకోర్టులోనే కాకుండా లోకాయుక్త వద్దకు వేల కొలది ఫిర్యాదులు పరిష్కారం కోసం వస్తున్నాయి. పరిస్థితి తీవ్రతను గుర్తించి ప్రజల సౌలభ్యంకోసం రాష్ట్ర లోకాయుక్త కర్నూల్‌తో పాటువిజయవాడ, విశాఖపట్నం నగరాల్లో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అయితే 15నెలలు గడిచినా ప్రభుత్వం జోనల్ కార్యాలయాల ఏర్పాటు చేయలేదు. ఆ దిశగా ప్రయత్నాలు కూడా లేవు. పాలనా వికేంద్రీకరణ ద్వారా అభివృద్ధి సాధ్యమని చెబుతున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఎందుకు ఏర్పాటు చేయడం లేదు. అలాగే లోకాయుక్త కార్యాలయంలో దాదాపు 70 పోస్టులు భర్తీ చేయాల్సి ఉన్నా గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, మురళీనగర్, విశాఖపట్నం

## రాజధాని భూములు

రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు తీర్పుని ఉల్లంఘిస్తూ అమరావతి ప్రాంతంలో భూముల ఇళ్లస్థలాలకు అమ్మకానికి పెట్టడం వివాదాస్పదం అవుతోంది. ప్రభుత్వం ఈ మేరకు ఇచ్చిన జి.ఓ. లు చెల్లుబాటు కావు. ఈ ప్రభుత్వం ఉండేది ఒక సంవత్సర కాలం మాత్రమే. కొత్త ప్రభుత్వం కోర్టు తీర్పుని గౌరవిస్తూ మాస్టర్ ప్లాన్‌ను అమలుపరిచే చర్యలు చేపడితే స్థలాలు కొన్నవారు చిక్కుల్లో పడే ప్రమాదం ఉంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు న్యాయపరమైన వివాదాలతో కోర్టుల సమీక్షకు వెళ్లడం చూస్తున్నాం. ప్రజలు ఇలాంటి వాటిలో అప్రమత్తంగా ఉండాలి

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## రైతులను ఆదుకోవాలి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో గత రెండురోజులుగా కురుస్తున్న భారీవర్షాలు, వడగళ్ల వానవల్ల అన్నిగ్రామాలలో వడగళ్లవానతో కోట్లాది రూపాయల నష్టం జరిగింది. కోతకి వచ్చిన మామిడి, మిర్చి, పత్తి, అరటిపండ్లతోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అకాల వర్షాలవల్లఅపారనష్టాన్నికలిగించింది. మిరప, వరి, మొక్కజొన్న, మామిడి, టమాటో, వరి, కూరగాయలు వంటి పంటలతోపాటు కొన్ని చోట్ల ఇండ్లు దెబ్బతిన్నాయి. పిడుగుపాటుకు సుమారు 13 దుక్కిటెద్దులు మరణించాయి. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో అధిక నష్టం జరిగింది. నష్టపోయిన రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. అధికారులు పంట నష్టాల అంచనా వేయాలి. వ్యవసాయ, రెవెన్యూ వంటి శాఖల అధికారులు సర్వే నిర్వహించి, పంటనష్టాలు అంచనాలు తేలిన తర్వాత పరిహారం అందించే విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యేల కోటానుంచి రాష్ట్ర శాసనమండలికి సభ్యులను ఎన్నుకోవడానికి ఈ నెల 23వ తేదీన జరిగిన ఎన్నికల్లో నాలుగు అధికార పార్టీ సభ్యులు తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటు వేశారని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అన్ని ఆధారాలతో రుజువైన తర్వాతే చర్య తీసుకున్నామని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు. అయితేరాజ్యాంగ, చట్ట నిబంధనల మేరకు ఓటింగ్ రహస్యంగాజరగాలి. ఎవరుఎవరికి ఓటు వేశారు అనేది బహిర్గతం కాకూడదు. అందుకు విరుద్ధంగా అధికార పార్టీ కోడింగ్ అమలు చేసి నిబంధనలకు వ్యతిరేకంగా అధికార దుర్వినియోగానికి పాల్పడింది. ఇందుకు బాధ్యులైన వారిపై ఎన్నికల సంఘం చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## ఫీజుల జులుం

కార్పొరేట్ పాఠశాలలు ఇప్పుడు కొత్తగా నెలవారి ఫీజులపై కూడా ఫైన్‌లువిధిస్తుండడం దారుణం. నెలవారీ ఫీజుల చెల్లింపులు కొంత ఆలస్యమైతే ఫైన్ వసూలు చేస్తున్నాయి. ముఖ్యంగా వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఫైన్‌తోపాటు పూర్తి ఫీజు చెల్లించకుంటే విద్యార్థిని పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వబోమని హెచ్చరిస్తున్నాయి. కొన్ని ప్రైవేట్‌విద్యాసంస్థల అక్రమాలపై జిల్లా విద్యాశాఖాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఫీజులపై పెనాల్టీలు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# దాల్మియా భారత్ ప్రపంచ నీటి దినోత్సవాలు

**విజయవాడ, మార్చి 27, ప్రభాతవార్త :**
దాల్మియా భారత్ సంస్థ రాష్ట్రంలో పలుచోట్ల ప్రపంచ నీటి దినోత్సవ వేడుకలు నిర్వహించినట్లు కరెన్సీనగర్ బ్రాంచ్ ఆఫీసు వారు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా దాల్మియా సంస్థ పాక్షిక నీటి సదుపాయం కలిగిన ప్రాంతాల్లో ఈ అవగాహన ర్యాలీ నిర్వహించింది. అలాగే సిమెంట్ పరిశ్రమలో నీటి వినియోగం తక్కువే అయినప్పటికి దాల్మియా భారత్, వాటర్ పాజిటివ్‌గా మారడానికి నీటి వినియోగం తగ్గించడం, పునర్వినియోగించడం, రీసైకిల్ చేయడం కోసం అనేక పద్దతులను అవలంబిస్తోంది. ప్రతి వార్షిక దినోత్సవం రోజు ఈ కార్యక్రమం సర్వే ద్వారా ప్రచారం సాగిస్తామని ప్రకటనలో వివరించారు.




# నాపై కేసులు ఎత్తివేయాలి..

## రాయపనేని రమణయ్య నాయుడు

**విజయవాడ, మార్చి 27, ప్రభాతవార్త :**
నెల్లూరుకు చెందిన ఆక్వారైతు రాయపనేని రమణయ్య నాయుడు సోమవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, భర్త కమ్మిల శ్రీధర్ నాపై తప్పుడు కేసులు పెట్టారు. 2017లో పద్మశ్రీ అవార్డు కోసం ఢిల్లీలో పరిచయమైన కమ్మిలి శ్రీదర్‌కు శేషారావు ప్రసన్న లక్ష్మి పరిచయం చేయడం జరిగింది. ఈ పరిచయంలో 50లక్షల రూపాయలు ఉండవల్లి శ్రీదేవికి ఇవ్వడం జరిగింది. మధ్యలో ఉన్నందుకు నాకు చెక్కులు ఇవ్వడం జరిగింది. ఆ చెక్కులపై ఫోర్జరీ సంతకాలు పెట్టి నాపై ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసులు పెట్టడం జరిగింది. దీనిపై సిబిఐ విచారణ జరిపి నాపై తప్పుడు కేసులు ఎత్తివేయాలని, తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, భర్త కమ్మిలి శ్రీదర్‌పై చర్యలు చేపట్టాలని ఆవేదన వ్యక్తం చేశారు.



# చిరుధాన్యాలతో మంచి ఆరోగ్యం..

## పోషణ్ అభియాన్ పోషణ సంబరాల్లో వెల్లడి

**నూజివీడు, మార్చి 27, ప్రభాతవార్త :**
గొల్లపూడిలో శ్రీ అన్నె రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషణ్ అభియాన్ పోషణ సంబరాలను పండుగ వాతావరణంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 9వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మంచి పోషక విలువలు గల ఆహారం తీసుకోవాలని, చిరుధాన్యాలు తీసుకోవాలని కోరారు. చిరుధాన్యాలు రాగులు, సజ్జలు, సామలు, కొర్రలు, అరికలు, ఊదలు వీటిని ఎక్కువగా తీసుకోవటం మంచిదని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రోజా, జయమణి, కుసుమకుమారి, దుర్గ, ఉపాధ్యాయులు, పద్మ, ప్రవీణ్, మనోహరం, సుశీల కుమారి, మల్లేశ్వరి పాల్గొన్నారు. వ్యాసరచన ప్రథమ బహుమతిని ధనలక్ష్మి, ద్వితీయ బహుమతి మనోహర్, తృతీయ బహుమతిని అరుణ సాధించారు.

# ఎన్‌జి రోడ్డుకు డ్రైన్‌ల నిర్మాణం లేక మురుగునీరు పారుదలకు నడుం బిగించిన సర్పంచ్

**ఎ కొండూరు, మార్చి 27, ప్రభాతవార్త :**ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామ సర్పంచ్ మోర్ల లక్ష్మీ సాంబశివరావు ఇటీవల తుఫాన్ వర్షాలకు గ్రామంలో నూజివీడు -



గంపలగూడెం ఆర్ అండ్ బి శాఖ అధికారులు డ్రైనేజి నిర్మాణం చేయకపోవడంతో కొత్తూరు - పాతూరు - తూర్పు బజార్ - మెయిన్‌రోడ్డు ఎన్‌హెచ్-30 జాతీయ రహదారికి ఆనుకొని వరద నీరు, మురుగునీరు రోడ్లపై ఆగిపోవడంతో పారిశుధ్య కార్మికుల ద్వారా డ్రైన్‌లలో సిల్ట్ మురుగును తొలగించే కార్యక్రమానికి నడుము బిగించారు. ఈ ఆర్ అండ్ బి రహదారికి ఎన్‌హెచ్ జాతీయ రహదారి మెయిన్ రోడ్డు వద్ద ఎన్‌జి రోడ్డుకు కల్వర్టు నిర్మాణం గాని సిమెంట్ పెద్ద బొంగలు గాని ఏర్పాటు చేసి వరదనీరు మురుగునీరు పారుదలకు చర్యలు తీసుకోవాలని పరసా వెంకటేశ్వరరావు, పరసా రాంబాబు తదితరులు కోరుతున్నారు. ఈ గ్రామంలో మురుగు కాల్వల నిర్మాణం చేపట్టాలని, దానికోసం గ్రామ పంచాయతీకి నిధులు విడుదల చేయాలని, డ్రైన్‌ల నిర్మాణం వల్ల దోమల నివారణ, అంటువ్యాధులు, విషజ్వరాలు నిర్మూలనకు చర్యలు తీసుకొని ప్రజారోగ్యాన్ని కాపాడాలని వెంకటేశ్వరరావు రాంబాబు తదితరులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక పిఎసిఎస్ చైర్మన్ గుర్రాల వెంకటరావు, సర్పంచ్ లక్ష్మీ సాంబశివరావు వెంట ఉన్నారు.

# 2021వ సంవత్సరం దాళ్వా వరిధాన్యం బకాయిలు ఎస్సీ ఎస్టీ రైతులకు చెల్లించాలి

**ఎ కొండూరు, మార్చి 27, ప్రభాతవార్త :**
ఆరుగాలం కష్టించి పండించిన దాళ్వా వరి ధాన్యానికి సంబంధించిన ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలానికి చెందిన ఎస్సీ ఎస్టీ 14 మంది రైతులకు సంబంధించిన ధాన్యం బకాయి రూ.12లక్షలను వెంటనే చెల్లించి ఆదుకోవాలని విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) ఆదేశాల మేరకు ఎన్‌టిఆర్ టిడిపి ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపిపి వాసం మునియ్య, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్‌రాజు, మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కృఎలఓరెడ్డి నేతృత్వంలో బాధిత రైతులు కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్‌ను సోమవారం కలిసి స్పందన కార్యక్రమంలో ఎస్టీ రైతులు దాళ్వా ధాన్యాన్ని స్థానిక ఎఎంసి మార్కెట్‌యార్డుకు తరలించగా అధికారులు కొనుగోలు చేశారు. 2021 నుండి 14మంది రైతులకు రావలసిన ధాన్యం బకాయి రూ.12 లక్షలు నేటికి అప్పటి ఉమ్మడి కృష్ణాజిల్లా అధికారులు చెల్లించకపోవడంతో తిరిగి ఎంపి నాని ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా, మచిలీపట్నం కలెక్టరేట్‌లోని జెసి కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందనలో అర్జీ అందచేసినట్లు, ప్రభుత్వ ద్వారా బాధిత రైతులకు తగు న్యాయం చేస్తామని జెసి హామీ ఇచ్చారని మునియ్య, కృష్ణారెడ్డి ప్రభాత'వార్త'కు సోమవారం తెలిపారు.



# విజయవాడ వార్త

# పోలీసు సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటాం

**బాపట్లరూరల్,.మార్చి27,ప్రభాతవార్త :** పోలీస్ సిబ్బ ంది కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక పోలీసుప్రధాన కార్యాలయంలో సోమవారం అనారోగ్యంతో మరణించిన ఎఎస్ఐ సతీమణి కె.లక్ష్మికి అడిషనల్ కార్పస్ పండ్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 25వ తేదిన అనారోగ్యంతో మరణించిన ఎఎస్ఐ కె.బ్రహ్మయ్యకు సంబందించి రూ.1లక్ష రూపాయల కార్పస్ పండ్ చెక్కును సతీమణికి అందించటం జరిగిందన్నారు. పోలీస్ శాఖలో అంకిత భావంతో విధులు నిర్వహించే సిబ్బ ంది మరణించటం బాధాకరం అన్నారు. అటువంటి వారి కుటుంబాలకు పోలీసు శాఖ అండగా ఉంటుందన్నారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను కలవవచ్చునన్నారు. పోలీస్ శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం నుంచి పొందవల్సిన ఇతర బెని ఫిట్స్‌ను త్వరిత గతిన అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిపివో బి.సెక్షన్ సూపర్నిడెంట్ కె.రాధిక,సిబ్బ ంది,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఆదుకునేందుకే ఆసరా పథకం

**చాట్రాయి,మార్చి27,ప్రభాతవార్త** మహిళలను అన్ని రకాలుగా ఆదుకునేందుకే తమ ప్రభుత్వం ఆసరా పథకాన్ని ప్రవేశ పెట్టిందని నూజివీడు శాసనసభ్యులు మేకా ప్రతాప్ అప్పారావు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన చాట్రాయి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఆసరా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వా క్రా మహిళలకు ఋణమాఫీ చేస్తామని నాడు పాదయాత్రలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని దీనిలో భాగంగానే మూడో విడత సొమ్ము మహిళల ఖాతాలో జమచేస్తున్నట్లు ఆయన వివరించారు. చాట్రాయి మండలనికి మూడో విడతలో భాగంగా 1119 మహిళా సంఘాలకు గాను 11183మంది మహిళలకు 8కోట్ల 96వేల రూపాయిలు మంజూరు కాగా చెక్కును లబ్దిదారులకు అందచేశారు. మొదటి మరియు రెండో విడతలో ఇప్పటికే షుమారు 19కోట్లు డ్వాక్రామహిలలకు తమతమ ఖాతాలలో జమ చేయటం జరిగిందని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నీ నెరవేర్చే దిశగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని మాట తప్పని మడం తిప్పని ప్రభుత్వం అని మరోసారి ముఖ్యమంత్రి నిరూపించుకున్నారని చెప్పారు. ఎన్నికల హామీలు అన్నీ నెరవేరుస్తుండటంతో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలో గుబులు మొదలు అయిందని అన్ని అమలు చేస్తే అడ్రస్సు గల్లంతు అవుతుందనే ఆందోళనలో ఆ పార్టీ ఉందని ఎద్దేవా చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలకు సూచించారని అందువల్లే నిత్యం అందుబాటులో ఉంటునా న్నమని ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. పార్టీలకు అతీతంగా పథకాలను అమలు చేస్తున్నది కేవలం వైస్సార్ కాంగ్రెస్ పార్టీనేనని దేశంలో ఎక్కడా ఈ పరిస్థితి లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, చెలికాని సత్యధర్మారావు, కాంరగుల శ్రీనివాసరావు, దామెర ప్రసాద్‌బాబు, చింతకుంట్ల వేంకటేశ్వరరావు, మిద్దె బాలకృష్ణ, పర్సా చెన్నారావు, ఎం.డి.ఓ.మురళీమోహన్, తహిశిల్దారు విశ్వనాదం,వెలుగు ఎ.పి.ఎం. శేఖర్, ఎం.పి.పి. లంకా నిర్మల, పుచ్చకాయల అప్పిరెడ్డి, సుబ్బారెడ్డి, దామెర ఉష, సంకు శివకుమారి మండలంలోని వివిధ గ్రామాల డ్వాక్రా గ్రూపు మహిళలు భారీగా పాల్గొన్నారు.



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే

# పది పరీక్షలు పగడ్బందిగా నిర్వహించాలి

**బాపట్ల.మార్చి27,ప్రభాతవార్త :**
తరగతి పబ్లిక్ పరిక్ష నిర్వహణలో ఎటువంటి అవాంతరాలు,అవాంచనీయ సంఘటనలు జరుగుకుండా పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపరు. పదవ తరగతి పరిక్షల నిర్వహణపై సంబంధింత శాఖ అధికారులతో సోమవారం కలెక్టర్ చాంబర్‌లో వీక్షణ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర ్భంగా అమె మాట్లాడుతూ పది పరిక్షల ఏరా ్పట్లలో విద్యార్ధులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరిక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పరిక్షా కేంద్రాల సమీపంలో జిరాక్సు మిషన్‌లను మూసి వేయించి పోలీసు బందోబస్తు ఏరా ్పటు చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పరిక్ష/ నిర్వహించాలన్నారు. పరిక్షలు ముగిసే వరకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. పరిక్షా కేంద్రాలు ,పరిశరాలు,పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పరిక్షా కేంద్రానికి విద్యార్ధులు సకాలంలో చేరుకోవడానికి ఆర్టీసి బస్సులను నడపాలన్నారు.వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రాదమిక వైద్యం కోసం ప్రతి కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు ఐవి సెట్‌లు సిద్దంగా ఉంచుకోవాలన్నారు. పదవ తరగతి పరిక్షలు ముగిసిన అనంతరం బాపట్ల జిల్లాలోనే తొలిసారిగా జవాబు పత్రాల ముల్యాంఖనం నిర్వహించేలా అదికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. పోలీసు స్టేషన్‌లనుంచి ప్రశ్నా పత్రాలు తరలించే సమయంలో పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. సా ్కట్ అధికారులను ప్రత్యేకంగా నియమించాలన్నారు. చీఫ్ సూపర్నిడెంట్‌లు ,డిపార్ట్ మెంట్ అధికారులు ,రూట్ అధికారులు,అసిస్టెంట్ అధికారులు,ఫ్లయింగ్ స్వాడ్ అధికారులు ,ఇన్విజిలేటర్‌లను అధికారులు నియమిస్తూ తక్షణమే ఉత్తర్వులు పంపాలన్నారు.,బాపట్ల జిల్లాలో 17344 మంది విద్యార్ధులు పరిక్షలకు హాజరు అవుతున్నారన్నారు. 103 పరిక్షా కేంద్రాల్లో ,331 పాఠశాలల నుంచి విద్యార్ధులు పరిక్షలకు హాజరవుతున్నారన్నారు. ఏప్రియల్ 3వ తేది నుంచి 18వ తేది వరకు పరిక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 9.30 నుంచి మద్యాహ్నం 12,45 వరకు రెగ్యులర్ విద్యార్ధులకు,పరిక్షలు .జరుగుతాయన్నారు అదే విధంగా మధ్యాహ్నం 2.30 నుంచి సాయింత్రం 5.30 వరకు ఓపెన్ స్కూల్ పరిక్షలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జెసి కె.శ్రీనివాసులు,ఎస్‌పి మహేష్,డిఆర్‌వో కె.లక్ష్మిశివజ్యోతి,డీఈవో పివి రామారావు,వైద్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు,డిపిఓ శంకర్ నాయక్,అనుభంద శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

# మహిళా సంక్షేమమే వైకాపా ధ్యేయం

**బాపట్ల.మార్చి27,ప్రభాతవార్త :** రాజకీయాలు,కుల,మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పధకాలను అందించన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎపి లెజిస్లేటివ్ చీఫ్ విప్,,శాసన మండలి సభ్యులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక వ్యవసాయ కళాశాలలోని బివినాద్ అడిటోరియంలో సోమవారం జగనన్న మూడవ విడత నగదు పంపిణి కార ్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమె ్మల్సీ ఉమ్మారెడ్డివేంకటేశ్వర్లు మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు ఎదగడానికి అన్ని అవకాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కల్పిస్తున్నారన్నారు. మహిళలు ఆర్ధికంగా ఎదగడానికి 32 పధకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నారన్నారు. ఆర్ధిక రాజకీయ రంగంలో మహిళలకు సమాన హాక్కులు,హోదా కల్పించింది జగనేనన్నారు. మహిళలు వాటిని సద్వినియోగం చేసుకుని అడుగులు ముందుకు వేయాలన్నారు. మహిళల సంక్షేమంతోనే రాష్ట్రంలోని అన్ని కుటుంబాలు సంరక్షణలో ఉంటాయన్నారు. మంచి పాలన సాగిస్తూ తక్కువ కాలంలోనే దేశంలో ఒక ప్రత్యేకతను సంతరించుకున్నారన్నారు. ప్రజల మనుసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్ధికంగా ఎదగాలన్నారు.మీ పిల్లల ఉన్నత భవిష్యత్తుకు చక్కని వేయడానికే ప్రభుత్వం ఆర్ధిక సహాయాని ్న అందిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమ ంత్రి ఎన్నికల సమయంలో చెప్పిన హామీలను నూరు శాతం అమలు చేశారన్నారు. మహిళలు ఆర్ధిక ఇబ్బందులు లేకుండా స్థిరపడాలనే లక్ష్యంతో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారన్నారు. మహిళల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఒక ప్రణాళికతో సంక్షేమ పదకాల అమలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. బాపట్ల శాసన సభ్యులు,మాజి డిపూ ్యటీ స్పీకర్ కోనా రఘుపతి మాట్లా ్డుతూ రాష్ట్రంలో నిజాయితి,నిబద్ధతతో పాలన సాగిస్తున్న నాయకుడు వైఎస్ జగన్ అని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అనేక పధకాలకు సంబందించిన నగదును ఎవ్వరికి ఒక్క పైసా లంచం ఇవ్వకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే జమచేస్తున్నారన్నారు. మూడ విడత అసరా పదకంలో బాపట్ల నియోజకవర్గానికి రూ. 41 కోట్ల నిధులు విడుదల అయ్యాయన్నారు. దానిలో బాపట్ల మండలానికి రూ.16 కోట్లు మూడవ విడత అసరా నగదు లబ్దిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందనిఆ ఆయన తెలిపారు. మహిళా పక్షపాతి వైఎస జగన్‌ను ఎవరైనా మర్చిపోతారా అని అన్నారు.వైఎస్ అసరా మూడవ విడత నగదు పంపిణి మహిల జీవితాలను మార్చేస్తుందన్నారు. మహిళ సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తూ మనస్సు ఉన్న ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. అనంతరం లబ్ధిదారులకు నగదు చెక్కు పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి అర్జున్‌రావు,ఎంపిటిసిలు,జడ్పీటీసి,సర ్పంచ్‌లు,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ఆర్ ఆసరా మూడవ విడత నగదు చెక్కును లబ్ధిదారులకు అందిస్తున్న మోపిదేవి,కోనా,ఉమ్మారెడ్డి

## జిల్లాలో కొవిడ్ కేసులు నమోదు అవుతున్నందున

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**బాపట్ల.మార్చి27,ప్రభాతవార్త :** జిల్లాలో కొవిడ్ కేసులు నమోదు అవుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయకృష ్ణన్ తెలిపారు.స్థానిక కలెక్టర్ కార్యాలయం అవరణలోని స్పందన సమావేశపు మందిరంలో సోమవారం స్పందన సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు మూడు కొవిడ్ కేసులు నమోదు అయ్యాయన్నారు. చిన్నపాటి అనుమానం వచ్చినా వైద్య పరిక్షలు చేయించుకోవాలన్నారు. పరిక్షలలో ఒకవేల కొవిడ్ ఉన్నప్పటికి బయపడాల్సిన అవసరం లేదన్నారు. వైద్యలను సంప్రదించి అవసరమైన మందులను వాడుకోవాలన్నారు. ప్రజా సమస్యలపై వచ్చే స్పందన అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు. స్పందన అర్జీలను గడువులోగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. స్ప ందన కార్యక్రమంలో 100 అర్జీలు నమోదు అయ్యాయన్నారు. వీటన్నింటిని సంబందిత శాఖల అధికారులకు పంపించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెసి కె.శ్రీనివాసులు,జిల్లా రెవిన్యూ అధికారి లక్ష్మిశివజ్యోతి,సిపివో భరత్‌కుమార్,గృహానిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్,జిల్లా రవాణాశాఖ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి,ద్వాయా పిడి శంకర్‌నాయక్,గ్రామీణ నీటిసరఫరాశాఖ ఎస్‌ఈ విద్యాసాగర్,మత్స్య శాఖ జెడి సురేష్,పశుసంవర్ధక శాఖ జెడి సురేష్,వ్యవసాయశాఖ జెడి అబ్దుల్ సత్తార్,డిఎం శ్రీలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.



# నాలుగేళ్లుగా లైసెన్స్ కార్డులు లేవు

**చాట్రాయి,మార్చి27,ప్రభాతవార్త**డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకొని లైసెన్స్ పొందినప్పటికీ ఆర్.టి.ఓ. అధికారులు కార్డులు ఇవ్వటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. నాలుగు సంవత్సరాల క్రితం లైసెన్స్ వచ్చినా అధికారులు కార్డులు జారీలో కాలయాపన చేస్తున్నారని ఇదేమి అని అడిగితే కార్డులు కొరత ఉందని చెప్తున్నారని పలువురు తెలియచేస్తున్నారు. చాట్రాయి మండలం నూజివీడు ఆర్.టి.ఓ.పరిధిలోకి వస్తుండగా ఎంతోమంది లైసెన్స్ కార్డుల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. ఆన్‌లైన్ కాగితంపై ప్రింట్ తీసుకోండని అధికారులు చెప్తున్నారని లైసెన్స్ ఫీజులు కట్టి కార్డు పొందకపోవటంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో లైసెన్స్ మంజూరు కాగానే పది రోజుల్లోనే పోస్టులో ఇంటికి చేరేదని నేడు ఆ పరిస్థితి లేదని లైసెన్స్ పైకం కూడా దారి మళ్లించి కార్డులు ప్రింటింగ్ చేయలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని పలువురు విమర్శలు చేస్తున్నారు. అదే విధంగా నూతన వాహనం కొనుగోలు చేసినప్పుడు కూడా సి.బుక్ కూడా కార్డు రూపంలో జారీ చేయాల్సి ఉండగా అవి కూడా రావటం లేదని పలువురు తెలియచేస్తున్నారు. కార్డు ఖర్చు కేవలం పది రూపాయిలే అవుతుండగా దానిని కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించటం విడ్డూరంగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. ఉన్నతాదికారులు దీనిపై స్పందించి వెంటనే లబ్దిదారులందరికీ కార్డులు జారీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

జిల్లాలో కొవిడ్ కేసులు నమోదు అవుతున్నందున

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**బాపట్ల. మార్చి27, ప్రభాతవార్త :** జిల్లాలో కొవిడ్ కేసులు నమోదు అవుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం అవరణలోని స్పందన సమావేశపు మందిరంలో సోమవారం స్పందన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు మూడు కొవిడ్ కేసులు నమోదు అయ్యాయన్నారు.



చిన్నపాటి అనుమానం వచ్చినా వైద్య పరిక్షలు చేయించుకోవాలన్నారు. పరిక్షలలో ఒకవేల కొవిడ్ ఉన్నప్పటికి బయపడాల్సిన అవసరం లేదన్నారు. వైద్యలను సంప్రదించి అవసరమైన మందులను వాడుకోవాలన్నారు. ప్రజా సమస్యలపై వచ్చే స్పందన అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు. స్పందన అర్జీలను గడువులోగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. స్ప ందన కార్యక్రమంలో 100 అర్జీలు నమోదు అయ్యాయన్నారు. వీటన్నింటిని సంబందిత శాఖల అధికారులకు పంపించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెసి కె. శ్రీనివాసులు, జిల్లా రెవిన్యూ అధికారి లక్ష్మిశివజ్యోతి, సిపివో భరత్‌కుమార్, గృహనిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్, జిల్లా రవాణాశాఖ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, డ్వాయా పిడి శంకర్‌నాయక్, గ్రామీణ నీటిసరఫరాశాఖ ఎస్‌ఈ విద్యాసాగర్, మత్స్య శాఖ జెడి సురేష్, పశుసంవర్ధక శాఖ జెడి సురేష్, వ్యవసాయశాఖ జెడి అబ్దుల్ సత్తార్, డిఎం శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలకు పార్టీ రంగులా....

**బాపట్ల. మార్చి27, ప్రభాతవార్త :** బాపట్ల ఏరియా వైద్యశాలకు వైసిపి ప్రభుత్వ రంగులు వేయడం తగదని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఏరియా వైద్యశాలలోని మౌళిక సదుపాయాలు రోగులకు అందిస్తున్న సేవలను గురించి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర ్మ అధ్వర్యంలో సోమవారం పరిశీలించారు.



ఈ సందర్భంగా వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ ప్రజల సోమ్ముతో ప్రజల కోసం నిర్వహిస్తున్న వైద్యశాలను ఒక పార్టీకి ఎవిధంగా పరిమితం చేస్తారని మండిపడ్డారు. పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యశాల దేవాలయంతో సమానమని వైసిపి పార్టీ ప్రచార పిచ్చి కోసం వైద్యశాలను కూడా ఉపయోగించుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. గతంలో ఇదే విధంగా ప్రభుత్వ కార్యాలయాలకు వైసిపి రంగులు వేయడం పట్ల కోర్టు ముట్టికాయలు వేయడం మర్చిపోయారా అని ఎద్దేవా చేశారు. పేరుకే జిల్లా కేంద్ర వైద్యశాలే కాని అందులో కనీసం మౌళిక సదుపాయాలు లేవన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగిని వైద్యశాలకు తీసుకువస్తే సరైన వైద్యం చేయడానికి ఐసియూ కూడా లేదన్నారు. ఇటువంటి వాటి మీద దృష్టి పెట్టాలే కాని ఈ రంగుల పిచ్చి ఏమిటన్నారు. ముఖ్యమంత్రికి పరిపాలన చేయడం చేతకాక ఇలా రంగులు మారుస్తూ కోట్లాది రూపాయల ప్రజా దనం దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ వైద్యశాలకు వైసిపి పార్టీ రంగులు మార్చే వరకు టిడిపి తరుపున పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో 24 గంటలు అందుబాటులో ఉండేలా వైద్య సిబ్బ ందిని నియమించాలన్నారు. గైనకాలజిస్ట్ సేవలు నిరంతరం అందుబాటులో ఉండే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలకు ప్రత్యేకంగా అబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో బాపట్ల నియోజవకర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటాం

**బాపట్లరూరల్,. మార్చి27, ప్రభాతవార్త :** పోలీస్ సిబ్బ ంది కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక పోలీసుప్రధాన కార్యాలయంలో సోమవారం అనారోగ్యంతో మరణించిన ఎఎస్ఐ సతీమణి కె. లక్ష్మికి అడిషనల్ కార్పస్ పండ్‌ను అందించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 25వ తేదిన అనారోగ్యంతో మరణించిన ఎఎస్ఐ కె. బ్రహ్మయ్యకు సంబందించి రూ. 1లక్ష రూపాయల కార్పస్ పండ్ చెక్కును సతీమణికి అందించటం జరిగిందన్నారు. పోలీస్ శాఖలో అంకిత భావంతో విధులు నిర్వహించే సిబ్బ ంది మరణించటం బాధాకరం అన్నారు. అటువంటి వారి కుటుంబాలకు పోలీసు శాఖ అండగా ఉంటుందన్నారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను కలవవచ్చునన్నారు. పోలీస్ శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం నుంచి పొందవల్సిన ఇతర బెని ఫిట్స్‌ను త్వరిత గతిన అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిపివో బి. సెక్షన్ సూపర్నిడెంట్ కె. రాధిక, సిబ్బ ంది, తదితరులు పాల్గొన్నారు.

# స్పందన పిర్యాదులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలి

**బాపట్లరూరల్, మార్చి27, ప్రభాతవార్త :** స్పందన అర్జీలను నిర్ధిష్ట గడువులోగా చట్ట పరిదిలో పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజల సమస్యల పరిష్కారానికి స్పందన కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందన్నారు. ఈస్పందన కార్యక్రమంలో జిల్లాలోని పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిం చటం జరుగుతుందన్నారు.



ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా స్వేచ్చగా స ్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్పందన కార్యక్రమంలో వివిధ సమస్యలతో 36 పిర్యాలను స్వీకరించటం జరిగిందన్నారు. వీటన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించటం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో డిసిఆర్‌బి డిఎస్పీ జి. లక్ష్మయ్య, స్పందన సెల్ ఇన్స్‌పెక్టర్ మాలకొండయ్య, సిబ్బ ంది, తదితరులు పాల్గొన్నారు.

# సంగం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**పొన్నూరు, మార్చి 27, ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి సంగం మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో సోమవారం ముర్రా హిఫర్ ప్రాజెక్టు కింద వేలము పాటలు జరిగాయని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ తెలిపారు. ఈ వేలములో చేబ్రోలు, పొన్నూరు, వట్టిచెరుకూరు, ప్రత్తిపాడు మండలాల పరిధిలోని 15గ్రామాలకు సంబందించిన 35మంది రైతులు పాల్గొన్నారన్నారు. ఈ వేలములో ఆరు చూడిపడ్డలు, ఐదు పాడిగేదెలు అమ్ముడుపోయినట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు బొర్రు రామారావు, గుత్తికొండ లక్ష్మి జ్ఞానానంద భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండియు ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి

**పొన్నూరు, మార్చి 27, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా వున్నటువంటి ఎండియు ఆపరేటర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎండియు ఆపరేటర్లు సోమవారం తహశీల్దార్ ఎస్. శ్రీకాంత్ కేదార్‌నాథ్‌కు వినతిపత్రం అందజేశారు. బ్యాంకు ఆఫ్ బరోడా వారు ఇష్టానుసారం వ్యవహరిస్తూ తమకు నష్టం కలిగిస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విధులు నిర్వహిస్తూ మరణించి ఎండియు ఆపరేటర్ల కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించి ఆయా కుటుంబాలను ఆదుకోవాలన్నారు. గత రెండేళ్ళుగా పెండింగ్‌లో వున ్న జీతాలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. డీలర్లు ప్రతి బస్తాకు కాటా వేసి ఖచ్చితమైన తూకం వేసి రైస్ బస్తాలను ఎండియు ఆపరేట్లకు అందజేయాలన్నారు. గత ఐదు నెలలుగా రావాల్సిన కమిషన్‌ను వీలైనంత త్వరగా ఇప్పించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసినవారిలో ఆకుల హరి గోపి, హరినాథ్, ఆంజనేయులు, రవిచంద్ర, మంద్రు కిరణ్, బాపూజి తదితరులు పాల్గొన్నారు.




# వైఎస్సార్ బీమా పేదలకు ధీమా

**పొన్నూరు, మార్చి 27, ప్రభాతవార్త:** వైఎస్సార్ బీమా పేదలకు ధీమాగా నిలుస్తుందని సర్పంచి జాలాది యానాదిరావు అన్నారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో ఇటీవల సూదా వెంకటనరసయ్య మృతి చెందారు. మృతుడు వైఎస్సార్ బీమా సభ్యుడై ఉన్నారు. ఈ పథకం ద్వారా మృతుడి



కుటుంబానికి రూ. లక్ష ఆర్థిక సాయం అందుతుంది. అయితే తక్షణ సాయంగా రూ. 10వేలు సర్పంచి యానాదిరావు చేతుల మీదుగా అందించారు. మిగిలిన నగదు నేరుగా మృతుడి భార్య సుజాత ఖాతాలో జమ అవుతుందని సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సురేంద్ర తెలిపారు.

# పది పరీక్షలు పగడ్బందిగా నిర్వహించాలి

**బాపట్ల. మార్చి27, ప్రభాతవార్త :** తరగతి పబ్లిక్ పరిక్ష నిర్వహణలో ఎటువంటి అవాంతరాలు, అవాంచనీయ సంఘటనలు జరుగుకుండా పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపరు. పదవ తరగతి పరిక్షల నిర్వహణపై సంబంధింత శాఖ అధికారులతో సోమవారం కలెక్టర్ చాంబర్‌లో వీక్షణ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర ్భంగా అమె మాట్లాడుతూ పది పరిక్షల ఏరా ్పట్లలో విద్యార్ధులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరిక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పరిక్షా కేంద్రాల సమీపంలో జిరాక్సు మిషన్‌లను మూసి వేయించి పోలీసు బందోబస్తు ఏరా ్పటు చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పరిక్ష/ నిర్వహించాలన్నారు. పరిక్షలు ముగిసే వరకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. పరిక్షా కేంద్రాలు , పరిశరాలు, పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పరిక్షా కేంద్రానికి విద్యార్ధులు సకాలంలో చేరుకోవడానికి ఆర్టీసి బస్సులను నడపాలన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రాదమిక వైద్యం కోసం ప్రతి కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు ఐవి సెట్‌లు సిద్దంగా ఉంచుకోవాలన్నారు. పదవ తరగతి పరిక్షలు ముగిసిన అనంతరం బాపట్ల జిల్లాలోనే తొలిసారిగా జవాబు పత్రాల ముల్యాంఖనం నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. పోలీసు స్టేషన్‌లనుంచి ప్రశ్నా పత్రాలు తరలించే సమయంలో పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. సా ్ఫట్ అధికారులను ప్రత్యేకంగా నియమించాలన్నారు. చీఫ్ సూపర్నిడెంట్‌లు , డిపార్ట్ మెంట్ అధికారులు , రూట్ అధికారులు, అసిస్టెంట్ అధికారులు, ఫ్లయింగ్ స్వాడ్ అధికారులు , ఇన్విజిలేటర్‌లను అధికారులు నియమిస్తూ తక్షణమే ఉత్తర్వులు పంపాలన్నారు., బాపట్ల జిల్లాలో 17344 మంది విద్యార్ధులు పరిక్షలకు హాజరు అవుతున్నారన్నారు. 103 పరిక్షా కేంద్రాల్లో ,331 పాఠశాలల నుంచి విద్యార్ధులు పరిక్షలకు హాజరవుతున్నారన్నారు. ఏప్రియల్ 3వ తేది నుంచి 18వ తేది వరకు పరిక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 9.30 నుంచి మద్యాహ్నం 12,45 వరకు రెగ్యులర్ విద్యార్ధులకు, పరిక్షలు .జరుగుతాయన్నారు అదే విధంగా మధ్యాహ్నం 2.30 నుంచి సాయింత్రం 5.30 వరకు ఓపెన్ స్కూల్ పరిక్షలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జెసి కె. శ్రీనివాసులు, ఎఎస్‌పి మహేష్, డిఆర్‌వో కె. లక్ష్మిశివజ్యోతి, డీఈవో పివి రామారావు, వైద్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డిపిఓ శంకర్ నాయక్, అనుభంద శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

# మహిళా సంక్షేమమే వైకాపా ధ్యేయం

**బాపట్ల. మార్చి27, ప్రభాతవార్త :** రాజకీయాలు, కుల, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎపి లెజిస్లేటివ్ చీఫ్ విప్., శాసన మండలి సభ్యులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక వ్యవసాయ కళాశాలలోని బివినాద్ అడిటోరియంలో సోమవారం జగనన్న మూడవ విడత నగదు పంపిణి కార ్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమె ్మల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు ఎదగడానికి అన్ని అవకాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కల్పిస్తున్నారన్నారు. మహిళలు అర్ధికంగా ఎదగడానికి 32 పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నారన్నారు. ఆర్థిక రాజకీయ రంగంలో మహిళలకు సమాన హాక్కులు, హోదా కల్పించింది జగనేనన్నారు. మహిళలు వాటిని సద్వినియోగం చేసుకుని అడుగులు ముందుకు వేయాలన్నారు. మహిళల సంక్షేమంతోనే రాష్ట్రంలోని అన్ని కుటుంబాలు సంరక్షణలో ఉంటాయన్నారు. మంచి పాలన సాగిస్తూ తక్కువ కాలంలోనే దేశంలో ఒక ప్రత్యేకతను సంతరించుకున్నారన్నారు. ప్రజల మనుసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్దికంగా ఎదగాలన్నారు. మీ పిల్లల ఉన్నత భవిష్యత్తుకు చక్కని వేయడానికే ప్రభుత్వం ఆర్థిక సహాయాని ్న అందిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమ ంత్రి ఎన్నికల సమయంలో చెప్పిన హామీలను నూరు శాతం అమలు చేశారన్నారు. మహిళలు అర్థిక ఇబ్బందులు లేకుండా స్థిరపడాలనే లక్ష్యంతో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారన్నారు. మహిళల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఒక ప్రణాళికతో సంక్షేమ పదకాల అమలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. బాపట్ల శాసన సభ్యులు, మాజి డిపూ ్యటీ స్పీకర్ కోనా రఘుపతి మాట్ల ాడుతూ రాష్ట్రంలో నిజాయితి, నిబద్దతతో పాలన సాగిస్తున్న నాయకుడు వైఎస్ జగన్ అని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అనేక పథకాలకు సంబందించిన నగదును ఎవ్వరికి ఒక్క పైసా లంచం ఇవ్వకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే జమచేస్తున్నారన్నారు. మూడ విడత అసరా పదకంలో బాపట్ల నియోజకవర్గానికి రూ. 41 కోట్ల నిధులు విడుదల అయ్యాయన్నారు. దానిలో బాపట్ల మండలానికి రూ. 16 కోట్లు మూడవ విడత అసరా నగదు లబ్దిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందనిఆ ఆయన తెలిపారు. మహిళా పక్షపాతి వైఎస జగన్‌ను ఎవరైనా మర్చిపోతారా అని అన్నారు. వైఎస్ అసరా మూడవ విడత నగదు పంపిణి మహిల జీవితాలను మార్చేస్తుందన్నారు. మహిళ సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తూ మనస్సు ఉన్న ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. అనంతరం లబ్ధిదారులకు నగదు చెక్కు పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి అర్జున్‌రావు, ఎంపిటిసిలు, జడ్పీటీసి, సర ్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ఆర్ ఆసరా మూడవ విడత నగదు చెక్కును లబ్ధిదారులకు అందిస్తున్న మోపిదేవి, కోనా, ఉమ్మారెడ్డి

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడంలో సిద్ధహస్తుడు చంద్రబాబు

**మంగళగిరి, మార్చి 27, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడంతో చంద్రబాబు సిద్ధహస్తుడని ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి (ఆర్కే) ధ్వజమెత్తారు. నగరంలోని మార్కెట్ యార్డు ఆవరణలో సోమవారం ఆర్కే విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ చరిత్రలో చంద్రబాబు లాంటి దిగజారుడు రాజకీయలు చేసే నాయకుడు మరొకరు లేరని విమర్శించారు. ఒ క పార్టీ గుర్తుపై గెలిచి వేరే పార్టీ మారాలనుకునే వారు కనీసం ఇంగితజ్ఞానం, నైతికత, విలువలు పాటించి వారు పొందిన పదవులకు రాజీనామా చేసి పార్టీ మారడం కనీస రాజకీయ దర్మం అన్నారు. నాడు జగన్మోహనరెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడిన సమయంలో తనతోపాటు తనవెంట వచ్చిన వారితో రాజీనామాలు చేసి మరలా ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారని గుర్తుంచుకోవాలన్నారు. సిఏ జగన్మోహనరెడ్డి రాజకీయాల్లో నైతికత, విలువలు పాటించబట్టే జనం జగన్ వెంట నడిచారన్నారు. వైసీపీ తరుపున గెలిచి పార్టీకి ద్రోహం చేసిన నలుగురు ఎమ్మెల్యేలు వెంటనే తమ పదవులకు రాజీనామా చేస్తే వారు ఎలాంటి ప్రలోభాలకు గురికాలేదనుకోవచ్చునని అలా కాకుండా రూ. కోట్లకు అమ్ముడు పోయి ప్రలోభాలకు లొంగిపోయి అర్థం లేని విమర్శలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. చంద్రబాబు రాజకీయాల్లో ఎంతగా దిగజారుతారనే దదానికి నిదర్శనం ఎలాంటి బలం లేని తెలంగాణాలో ఎమ్మెల్సీని కొనుగోలు చేస్తూ పట్టుబడడమేనన్నారు. మంగళగిరిలో మూడు శాఖల మంత్రిగా ఉన్న కుమార్డు లోకేష్‌ను గెలిపించుకోలేని చంద్రబాబు తాను మరలా గెలిచి సీఎం అవుతాడనుకోవడం భ్రమేనని ప్రజలు సైతం గుర్తించారన్నారు. రాజధానిలో ఇన్‌సైడింగ్ ట్రేడింగ్‌తో కావాల్సిన వారికి కావాల్సినట్లు వేలాది ఎకరాలు రైతుల భూమిని కట్టబెటి ్ట కోట్ల రూపాయలు దోచుకున ్న చంద్రబాబు ఆ డబ్బుతో ప్రజాప్రతినిధులను ప్రలోభాలకు గురిచేయడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు మీద నమ్మకం లేదు కాబట్టే రాజధానిలోని తాడికొండ, మంగళగిరి నియోజకవర్గాల్లో 2019లో వైసీపీ ఘన విజయం సాధించిందన్నారు. చంద్రబాబుకు 2024 ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, ఇవే చివరి ఎన్నికలను చంద్రబాబుతో టిడిపి నాయకులు గుర్తుంచుకుంటే మంచిదని హితవు పలికారు.




# ఎస్ఆర్ఎం స్కూల్ డీన్‌గా ఆచార్య విష్ణుపథ్

**మంగళగిరి, మార్చి 27, ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లిబరల్ ఆర్ట్ ్స అండ్ సోషల్ సైన్సెస్ నూతన డీన్‌గా ఆచార్య విష్ణుపథ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రెండు దశాబ ్ధలకు పైగా భారత్, అమెరికా దేశాల్లోని వివిధ ప్రఖ్యాత యూనివర్సిటీల్లో పాఠ్యాంశాల బోధకునిగా పనిచేసిన విశేషానుభవం విష్ణుపథ్‌కు ఉంది. యూఎస్ఎలోని కొలంబియా యూనివర్సిటీ నుంచి ఆంత్రోపాలజీలో డాక్టరేట్ పొందిన ఆయన వివిధ విశ్వవిద్యాలయల నుంచి పరిశోధనా ఫెలోషిప్‌లు అవార్డులను అందుకున్నారు.



విద్యార్థులకు అవసరమైన సమగ్ర విజ్ఞానాన్ని వారికి అందించడంలో డాక్టర్ విష్ణుపథ్‌కు అపారమైన అనుభవం ఉందని ఎస్ఆర్ఎం వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా పేర్కొన్నారు. అంతర్జాతీయంగా పేరున్న విశ్వవిద్యాలయాలల్లో పనిచేసిన డాక్టర విష్ణుపథ్ ఏపి ఎస్ఆర్ఎం స్కూల్ ఆఫ్ లిబరల్ ఆర్ట్స్ డీన్‌గా నియమితులు కావడం ఆనందంగా ఉందని, యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి. సత్యనారాయణన్ పేర్కొన్నారు. సోమవారం బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ విష్ణుపథ్ ను పలువురు ప్రొఫెసర్లు సాధరంగా స్వాగతం పలికారు.

# తల్లిపిల్లల ఆరోగ్యమే లక్ష్యంగా పోషణ పక్వాడా

**కొల్లూరు, మార్చి 27, ప్రభాతవార్త:** తల్లి పిల్లల ఆరోగ్యమే లక్ష్యంగా పోషణ పక్వాడా కార్యక్రమాన్ని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్నామని అమృతలూరు సిడిపిఓ విజయలక్ష్మీ అన్నారు. సోమవారం స్థానిక గౌడపాలెం అంగన్‌వాడా కేంద్రంలో కొల్లూరు సెక్టార్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జామ, మునగ, కొర్రల పాయసం, మినుములతో సున్నుండలు, రాగి జావ, గారెలు, జొన్న, సజ్జ రొట్టెలను ఆహారంగా తీసుకుంటే తల్లులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పక్వాడా గురించి, టెలిగ్రామ్ యాప్ గురించి అంగన్‌వాడీలకు వివరించారు.



అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనా ్నరు. కేంద్రంలో రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిటిసి సభ్యులు మురాల నాగలక్ష్మీ, సూపర్‌వైజర్ విజయలక్ష్మీ, అంగన్‌వాడీ కార్యకర్తలు అపర్ణ, నీరజ, ఆదిలక్ష్మీ, నగరాజకుమారి, చెంచులక్ష్మీ, మాధవి, రాజ్యలక్ష్మీ, రత్నకుమారి, అరుణ తదితరులున్నారు.

# 80 మందికి కళ్లజోళ్ళు పంపిణీ

**కొల్లూరు, మార్చి 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్లూరులో సోమవారం 80 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి శాలెంరాజు నిర్వహించారు. గత నెలలో కంటి వైద్యశిభిరాన్ని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆ సందర్భంగా పలువురిని పరీక్షించగా 80 మందికి ఆపరేషన్లు చేయాలని వైద్యులు సూచించగా వారికి ఆపరేషన్లు నిర్వహించారు. ఆపరేషన్ చేయించుకున్న 80 మందికి కళ్ళజోళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమృతలూరు మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్, ఫౌండేషన్‌సభ్యులు యన్నం సురేష్, క్రాప నాని, ఎల్లమాటి దాసు, ఒంపుగాని గురవయ్య, కంచర్ల లక్ష్మణరావు, మునిపల్లి రవి పాల్గొన్నారు.



# 173వ రోజుకు చేరిన అన్న క్యాంటీన్



**సత్తెనపల్లి, మార్చి 27 ప్రభాతవార్త :** స్థానిక తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ భవన్ వద్ద మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ సోమవారం 173వ రోజుకు చేరింది. కార్యక్రమంలో నిరుపేదలకు, కూలీలు, పట్టణానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలకు ఉచితంగా నాణ్యమైన భోజనం అందిస్తున్నారు. అన్న క్యాంటీన్ పేదల ఆకలి తీరుస్తుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సమాజ సేవకు వృత్తి అడ్డంకి కాదు



**సత్తెనపల్లి, మార్చి 27 ప్రభాతవార్త :** సమాజ సేవకు వృత్తి అడ్డంకి కాదని ఆర్యవైశ్య సంఘం నాయకులు పెరుమాళ్ళ లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు కాపుగంటి రత్తయ్య ఆధ్వర్యంలో దివ్వెల శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. కరోనా సమయంలో రూ.2 లక్షల 25 వేలతో నిత్యావసర సరుకులను అందజేశారన్నారు. 500 రోజుల పాటు నిరుపేదలకు, వృద్ధులకు, యాచకులకు భోజన ప్యాకెట్లు అందించారని తెలియజేశారు. వీరి సేవలు పలువురికి ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ శివన్నారాయణ, వెంకటేశ్వరరావు, నాగవరలక్ష్మి, రంగా రమాదేవి, దేవరశెట్టి రవికుమార్, బాలాజీ, బసవయ్య, శ్రీనివాసరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికై 5న ఛలో ఢిల్లీ

**సత్తెనపల్లి, మార్చి 27 ప్రభాతవార్త :** భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి కార్మికులంతా తరలిరావాలని పల్నాడు భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షులు అవ్వారు ప్రసాదరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం స్థానిక విజయ బ్యాంక్ సెంటర్‌లో భవన నిర్మాణ కార్మికులతో కలిసి కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డును కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. వెంటనే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న క్లైముల పరిహారం కార్మికులకు తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వం దారి మళ్లించిన రూ.2500 కోట్ల సంక్షేమ బోర్డు నిధులను వెంటనే సంక్షేమ బోర్డుకు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రొంపిచర్ల పురుషోత్తం, చిమట భాస్కర్, గంప రామయ్య, ఎస్కే జానీభాష, పిన్నెల్లి కోటేశ్వరరావు, గంపా రవి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిష్ఠకు ధ్వజస్తంభం సిద్ధం



**సత్తెనపల్లి, మార్చి 27 ప్రభాతవార్త :** పట్టణంలోని 31వ వార్డులో గల కోదండ రామ సాయి ఆలయ ప్రాంగణంలో త్వరలో జరగబోయే రాతి ధ్వజస్తంభ ప్రతిష్ఠ ఏర్పాటు నిమిత్తం 41 అడుగుల ధ్వజస్తంభం తయారు చేసిన మాచవరం మండలం జింకలపాలెం తరలివెళ్ళి పూజా కార్యక్రమాలు చేసి సత్తెనపల్లికి తీసుకువచ్చారు. ఆలయానికి ధ్వజస్తంభం తయారు చేయించి బహూకరిస్తున్న స్థానిక 1వ వార్డు నివాసి శాత్రాజుపల్లి నిమ్మయ్య కుమారుడు మాణిక్యాలరావును పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి ప్రేమ్‌కుమార్, వరికల్లు కోటేశ్వరరావు, ఆకుల హనుమంతరావు, ఎన్.అమరేంద్ర, దరిపల్లి రామకోటయ్య, ఎస్.ఈశ్వరరావు, వరికల్లు కోటిలింగం, మద్దిగుంట బాలకోటయ్య, గంజి వీరాస్వామి, చిల్లాపల్లి వెంకట్రావు, మోదుగుల మల్లికార్జునరావు, ఎస్.రాఘవేంద్రరావు, నామేపల్లి పూర్ణయ్య, కె.హరి, జి.లింగేశ్వరరావు, రాజారపు కొండలు, దరిపల్లి రవి, ఎస్.హేమగణేష్, నందు తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ జన్మదిన వేడుకలు



**సత్తెనపల్లి, మార్చి 27 ప్రభాతవార్త :** ఆర్.సి.యువశక్తి టీమ్ ఆధ్వర్యంలో 6వ రోజు ఆదివారం సత్తెనపల్లి సత్య బ్లడ్ సెంటర్‌లో బ్లడ్ క్యాంప్, కేక్ కటింగ్ నిర్వహించారు. అలాగే పట్టణంలోని ఆదరణ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు రామ్‌చరణ్ యువశక్తి అధ్యక్షులు శిరిగిరి నరేంద్ర, సోమిశెట్టి సుబ్రహ్మణ్యం, శిరిగిరి మణికంఠ, షేక్.ఖాజా, మోహన్, అనీల్, పోతంశెట్టి హరీష్, పోతన గోపి, రవి, పాపారావు, నాగాగోపి, కుషాల్, రాయుడు, ఎస్.కె.గౌస్, బాలయ్య, షేక్.ఖాజా, అనీల్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పురస్కారాలు అందుకున్న వారికి సత్కారం

**సత్తెనపల్లి, మార్చి 27 ప్రభాతవార్త :** తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలను, తెలుగు భాష గొప్పతనాన్ని తమ ఉపన్యాసాలు, కవితలు, చిత్రలేఖనం ద్వారా దశదిశలా వ్యాపింపజేస్తున్న విశిష్ట వ్యక్తులను సన్మానించడం చాలా తృప్తిని, సంతోషాన్ని ఇస్తుందని లయన్స్‌క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి టౌన్ అధ్యక్షులు తవిటి బ.ా వ న్ా ్న ంా య ం ణ అన్నారు. పట్టణానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక, సాహితీవేత్త మంచికంటి వెంకటేశ్వరరావు, ప్రముఖ చిత్రకారులు జింకా రామారావులు ఇటీవల ప్రభుత్వ ఉగాది పురస్కారాలు అందుకున్న సందర్భంగా వారిరువురిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ సభ్యులు లయన్ కంబాల వెంకటేశ్వరరావు, లయన్ వై.పి.మురళీకృష్ణ, క్లబ్ కార్యదర్శి లయన్ వల్లూరి శ్రీనివాసరావు, లయన్ పెద్దింటి చంద్రయ్య, లయన్ డాక్టర్ కృష్ణమాచార్యులు, డాక్టర్ సాధు నరసింహారావు, పెద్దింటి వెంకటేశ్వర్లు, పెరుమాళ్ళ శ్రీనివాసరావు, కొప్పురావూరి గురుప్రసాద్, తిరుమల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సాహభరితంగా సాగుతున్న ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

**అచ్చంపేట, మార్చి 27 ప్రభాతవార్త :** వట్టికుంట చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని వేల్పూరు గ్రామంలో గత ఐదు రోజులుగా ఎడ్ల బల ప్రదర్శన పోటీలు జరుగుతున్నాయి. సోమవారం 6వ రోజు సీనియర్స్ విభాగంలో 12 ఎడ్ల జతలు పాల్గొనగా కానూరు, వేటపాలెం ఎడ్ల జతలు నువ్వా నేనా అన్నట్లుగా బల ప్రదర్శనలో పోటీ పడ్డాయి. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, రైతన్నలు పోటీలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ, వట్టికుంట చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, నియోజకవర్గ టిడిపి నాయకులు వట్టికుంట శేషగిరిరావులు హాజరయ్యారు. వారికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎడ్ల ప్రదర్శన పోటీలు కనుమరుగవుతున్న రోజుల్లో ఇలాంటి పోటీలు నిర్వహించడం, దానికి సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయమన్నారు. ఒంగోలు జాతి ఎడ్లను మరలా మరలా గుర్తుకు తెచ్చుకోవడం జరుగుతుందన్నారు. ఎడ్ల పోటీల నిర్వాహకులను ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ అభినందించారు. అనంతరం ఐదవ రోజు జరిగిన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాయపాటి విశ్వేశ్వరరావు, శ్రీను, శివయ్య, గన్నం కోటేశ్వరరావు, డాక్టర్ మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# కన్నా లక్ష్మీనారాయణ టిడిపిలో చేరటం శుభపరిణామం

**: మాజీమంత్రి ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట,మార్చి27,ప్రభాతవార్త:** కన్నా లక్ష్మీనారాయణ మన పార్టీలో చేరటం శుభపరిణామం అని, చంద్రబాబు నాయుడును సిఎంగా చేసి రాష్ట్రంలో సైకోపాలనను తరిమికొట్టాలి అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆదివారం రాత్రి గురజాల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా హజరైన సభా కార్యక్రమంలో ప్రత్తిపాటి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ రాష్ట్రంలో ఇసుక, మట్టి, మైనింగ్, మద్యం మాఫియాతోపాటు గంజాయి, డ్రగ్స్ వ్యాపారం విచ్చలవిడిగా జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో నాసిరకం మద్యం వలన తెలంగాణా మద్యం ఏరులై పారుతుందని తెలిపారు. రాష్ట్రంలో జరుగుచున్న దుర్మార్గాలకు విసుగుచెందిన పట్టభద్రుల తెలుగుదేశంకు పట్టం కట్టారన్నారు. వైసిపి ఎమ్మెల్యేలలోనే జగన్మోహన్‌రెడ్డిపై పూర్తి అసంతృప్తి ఉందన్నారు. పల్నాడు పార్లమెంట్‌లో ఆంజనేయులు గారి ఆధ్వర్యంలో 7 సీట్లకుగాను 7గెలిచి పల్నాడు పౌరుషాన్ని చూపించాలని ప్రత్తిపాటి అన్నారు. పల్నాడు జిల్లాలో ఎప్పుడు ఎన్నికలు వస్తాయా, ఎప్పుడు ఇక్కడ ఉన్న ఎమ్మెల్యేలను తరిమికొడదామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజలంతా జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి పంపించాలని, 147మంది వైసిపి ఎమ్మెల్యేలను తరిమికొట్టాలని ఎదురుచూస్తున్నారన్నారు. పల్నాడులో గురజాల, మాచర్లలో ఎన్నో అరాచకాలకు చేశారని, అరాచకాలను అడ్డుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ప్రత్తిపాటి తెలిపారు. ఏ ప్రాంతానికి పోయినా జగన్మోహన్‌రెడ్డి షాపులు మూయించడం, బస్సులలో బలవంతంగా తరలించడం జరుగుతుందన్నారు. మద్యపాన నిషేదం పేరుతో మహిళలను మోసం చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదేనని అన్నారు. వైసిపి పార్టీ వారు జేబులు నింపుకోవడం కోసం రూ60 ఉన్న బాటిల్‌ను రూ80కి, రూ150 ఉన్న బాటిల్ నేడు 250 రూపాయిలు అమ్ముతున్నారని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలవారిని మోసంచేశారని, నిరుద్యోగయవతను జాబ్ క్యాలెండర్ పేరుతో, అదేవిధంగా ఎస్సీ,ఎస్టీ,బీసి,మైనారిటీలను, బడుగు, బలహీన వార్గలను కూడా మోసం చేశారని ప్రత్తిపాటి విమర్శించారు.



# మరియదాసు భౌతికకాయానికి ఘననివాళి

**నాదెండ్ల,మార్చి27,ప్రభాతవార్త:** మండలంలోని కనపర్రు పంచాయితి మల్లాయపాలెం గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు ముచ్చు మరియదాసు ఆదివారం మృతిచెందారు. కాగా విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి మరియదాసు బౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. మర్రి రాజశేఖర్‌తోపాటు పార్టీ నాయకులు అయ్యప్ప,జంగాల రమేష్‌బాబు, ముచ్చు బాబూరావు, కోటేశ్వరరావు, బి బాబూరావు, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# క్రైస్తవులను ఎస్సీలలో చేర్చాలని ప్రవేశపెట్టిన తీర్మానాన్ని వెంటనే రద్దు చేసుకోవాలి

**చిలకలూరిపేట,మార్చి27,ప్రభాతవార్త:** క్రైస్తవులను ఎస్సీలలో చేర్చాలని ప్రవేశపెట్టిన తీర్మానాన్ని వెంటనే రద్దు చేసుకోవాలని కోరుతూ విజయవాడ ధర్నాచౌక్‌లో సోమవారం ఉదయం బీజేపి ఆధ్వర్యంలో ఎస్సీ మోర్చా నాయకత్వంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజుతో కలసి చిలకలూరిపేట నియోజకవర్గ బిజెపి కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, ఓబిసి మోర్చా కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, రూరల్ మండల కార్యదర్శి గోరంట్ల పిచ్చయ్య, ఉపాధ్యక్షులు డేవిడ్, సీనియర్ నాయకులు కాయల రాఘవబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ రాష్ట్ర అధ్యక్షులు గుడేసా దేవానంద్, పల్నాడు జిల్లా అధ్యక్షుడు ఆలోకం సుధాకరబాబు, ఇంచార్జి డి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# టెన్నీస్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేత

**నాదెండ్ల,మార్చి27,ప్రభాతవార్త:** క్రీడాపోటీలు ప్రతిభకు మెట్లు అని జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా అన్నారు. నాదెండ్ల మండలం జంగాలపల్లి గ్రామంలో జరుగుమల్లి ఆదిత్య, కమిటి ఆధ్వర్యంలో జరిగిన జెపిజె టెన్నీస్‌బాల్ క్రికెట్ ఓపెన్ టోర్నమెంట్ బహుమతి ప్రధానోత్సవ సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జాన్‌సైదా పోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్య క్రమంలో జంగాలపల్లి మాజీ సర్పంచ్ జరుగుమల్లి ఏసురత్నం, మాజీ ఎంపిపి కంజుల వీరారెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, గొంటు శ్రీనివాసరెడ్డి, కోటయ్య స్వామి, బీవి రెడ్డి, కె భాస్కర్‌రెడ్డి, అబ్దుల రవూఫ్, ఆదిబాబు, ఎన్ శ్రీకాంత్, వైఎస్ కరిముల్లా, జి హరికృష్ణలు పాల్గొన్నారు.



# కార్మిక ఉద్యోగసమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి కరువైంది

**: రాష్ట్ర ఏఐటియుసి కార్యదర్శి జి ఓబులేసు**

**చిలకలూరిపేట,మార్చి27,ప్రభాతవార్త:** కార్మిక ఉద్యోగసమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి కరువైందని రాష్ట్ర ఏఐటియుసి కార్యదర్శి జి ఓబులేసు అన్నారు. సోమవారం స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో గ్రామ, వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీలు, ఏఐటియుసి, సిపిఐ నాయకులతో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ,వార్డు సచివాలయలలోని హెల్త్ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు, ఏఎన్‌యంల సమస్యలపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజినికి వినతిప త్రం అందించటానికి వచ్చిన సందర్భంలో ఆమె అందుబాటులో లేకపోవడంతో రాష్ట్ర సచివాలయ ఉన్నతాధికారులను కలసి సమస్యలు చర్చించటానికి వెళుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఓబులేసు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కార్మికుల, ఉద్యోగుల శ్రమను దోచుకుంటున్నాయని, హక్కులను హరించివేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ ఆరోగ్య పథకాల అమలులో కీలకపాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్లు, మధ్యాహ్నభోజన పథక నిర్వాహకులు, ఎఎన్‌యంలు, అంగన్‌వాడీలు, సచివాలయ హెల్త్ కార్యదర్శులకు కనీస వేతనం అందటంలేదని, సుప్రీంకోర్టు ఆదేశించిన సమానపని కలి ్పంచడంలేదని విమర్శించారు. ఈ నెల 28వతేదీన ఢిల్లీలో ఈ సమస్యలపై ఆందోళన నిర్వహిస్తున ్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఏఐటియుసి గౌరవ అధ్యక్షుడు వి రాధాకృష్ణమూర్తి, సిపిఐ ఏరియా కార్యదర్శి నాగభైరు సుబా ్బయమ్మ, ఏఐటియుసి ఏరియా అధ్యక్షులు పేలూరి రామారావు, ఉద్యోగ సంఘ నాయకులు పి లీలావతి, సాంబశిరావు, యాస్మిన్, వి రాజకుమారి, సిపిఐ నాయకులు ఆరాధ్యుల రామకృష్ణ, భగత్‌సింగ్, సాంబశివరావులు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని కలిగి ఉండాలి



**వినుకొండ, మార్చి 27, ప్రభాతవార్త:** క్రమశిక్షణ, పట్టుదలతో విద్యార్థులు అనుకున్న లక్ష్యాలకు చేరుకోవాలని గంగినేని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగినేని రాఘవ అన్నారు. స్థానిక ఎన్ఎస్‌పి కాలనీలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో పదో తరగతి పరీక్షలు రాసేందుకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు గంగినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిళ్లు, జామిట్రీ బాక్సులు తదితర పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంగినేని రాఘవ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక గమ్యాన్ని నిర్ధేంచుకొని దాన్ని సాధించేందుకు శాయశక్తులా కృషి చేయాలన్నారు. పదో తరగతిలో 580 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులకు ఇంటర్ రెండేళ్ల తన సొంత ఖర్చులతో చదివిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గుత్తా గోవిందయ్య, పాఠశాల ప్రిన్సిపల్ ఎఫ్ రత్న శిరోమణి, అకౌంటెంట్ చాట్ల జ్యోతి, జాస్మిన్, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మన్ననలు అందుకుంటున్న ఎస్వీ ఛారిటి సేవలు



**బొల్లాపలి ్ల,మార్చి27,ప్రభాతవార్త:** మండలంలోని మూగ చింతలపాలెం గ్రామానికి చెందిన పోక వెంకట్రావు ఎస్వీ ఛారిటి ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మన్ననలు అందుకుంటున్నారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా మండలకేంద్రమైన బొల్లాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. 20వేలు విలువ గల బ్లూటూత్ స్పీకర్ అలాగే పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్‌లు, జామట్రీ బాక్సులు పంపిణీ చేశారు. ఇప్పటి వరకు మండలంలోని 7 గ్రామాల్లో 12 స్కూల్స్‌లో 1200 మందికి పైగా విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ ముంద్రు కోటి, పమిడి వెంకటేశ్వర్లు, పాలడుగు రామాంజనేయులు, గ్రామస్తులు, ఛారిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి



**ఈపూరు,మార్చి27,ప్రభాతవార్త:** పశుపెంపకందారులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈపూరు, బొల్లాపల్లి మండలాల్లోని గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా ఏప్రిల్ 24వ తేది వరకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 3వేల పశువులకు టీకాలు వేశామని పేర్కొన్నారు. పశుపోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

# పరీక్షలను బాధ్యతతో రాయాలి



**మాచర్ల, మార్చి 27 ప్రభాతవార్తః** విద్యార్థులు పరీక్షలకు బాధ్యతతో రాయాలని, భయంతో కాదని పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రతినిధులు అన్నారు. సోమవారం స్కూల్‌లోని పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని మండలంలోని విజయపురిసౌత్‌లో గల విజయ్‌విహార్‌లో నిర్వహించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు మంచి క్రమశిక్షణ ఉపాధ్యాయుల ద్వారానే వస్తుందన్నారు. గమ్యం అనేది అవకాశం కాదని, ఎంచుకోవాల్సిన లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి పాఠశాల తెలుగు రాష్ట్రాల చైర్మన్ రాజు, నాగరాజు, రామకృష్ణ, హనుమంతురావు, శ్రీధర్ గుప్తా, హరీష్ చంద్ర, సదాశివరాజు, గౌరీ, నాగజ్యోతి, బాజీ, శ్రీలక్ష్మిరెడ్డి, అంజినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందనకు అధికారులు డుమ్మా

**తహసీల్దార్ కార్యాలయంలో స్పందనలో తహసీల్దార్**



**కారంపూడి, మార్చి 27 ప్రభాతవార్తః** గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమానికి సోమవారం అధికారులు డుమ్మా కొట్టారు. జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో స్పందన కార్యక్రమాలు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ ఒక్కరే ఉండడం, మండల పరిషత్ కార్యాలయంలో ఏ శాఖాధికారి కూడా కనిపించడం పోవడం గమనార్హం. కలెక్టర్ శివశంకర్ ఆదేశాలను కూడా అధికారులు దిక్కరిస్తూ కొన్ని శాఖల అధికారులు సమన్వయ లోపం స్పందన కార్యక్రమంలో కనిపిస్తోంది. కారంపూడి ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులెవరూ కనపడలేదు.

# సామాన్యులకు అందని ద్రాక్షలా ఇసుక

**అక్రమ మార్గాన ఇసుక సరఫరా**

**కారంపూడి, మార్చి 27 ప్రభాతవార్తః** అక్రమ ఇసుక రవాణాకు కారంపూడి అడ్డాగా మారింది. అచ్చంపేట, క్రోసూరు తదితర ప్రాంతాల నుంచి ఇసుక అక్రమ మార్గాన కారంపూడికి తరలివస్తున్నా అధికారులు మాత్రం చర్యలు తీసుకున్న దాఖలాలు కనపడడం లేదు. సామాన్యులక మాత్రం ఇసుక అందని ద్రాక్షలా మిగిలింది. ప్రభుత్వం ఇసుకను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని, తక్కువ ధరకు అందించేందుకు చర్యలు తీసుకుంటోంది. దుర్గి మిర్చియార్డుకు రీచ్‌ల నుంచి తీసుకువచ్చి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారికి అందిస్తోంది. ప్రభుత్వ విధానానికి కొందరు తూట్లు పొడుస్తున్నట్లు తెలుస్తోంది. అధిక ధరలతో ఇసుకను అమ్ముతూ సామాన్యుడికి మాత్రం అందుబాటులో లేకుండా పోయిందని, ట్రక్కు ఇసుక ధర రూ. 5 వేల నుంచి రూ. 6 వేల వరకు అమ్మకాలు జరుపుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా ఇసుక సరఫరా అవుతున్నా అధికారలు మాత్రం చోద్యం చూస్తున్నారు. ఇసుక మీద ఇంటి యజమాని నుంచి బేల్దార్ మేస్త్రిలు, రాడ్ బెండింగ్ వర్కర్లు, సెంట్రింగ్ కూలీలు, పెయింట్ తదితర పనులు చేసే వాళ్ల ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఇసుక మాత్రం సామాన్యులకు అందుబాటులో లేదని వాపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమ ఇసుకకు అడ్డుకట్ట వేసి సామాన్యులకు అందుబాటులో ఉండేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

# సమస్యలన్నింటిని పరిష్కరిస్తాం

**మున్సిపల్ చైర్మన్ రఘురామిరెడ్డి**

**మాచర్ల, మార్చి 27 ప్రభాతవార్తః** పట్టణ పరిధిలో నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి అన్నారు. పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వార్డు కౌన్సిలర్లు తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలను సమావేశం దృష్టికి తెచ్చారు. తమ వార్డులో వసతులు కల్పించాలని 27వ వార్డు కౌన్సిలర్ మదార్‌సాహెబ్, పాతూరులోని కబర్‌స్తాన్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని 29వ వార్డు కౌన్సిలర్ సుభానిసాహెబ్‌లు కోరారు. ఆయా ప్రాంతాల్లో పర్యటించి తక్షణమే చర్యలు తీసుకుంటామని చైర్మన్ రఘురామిరెడ్డి హామీనిచ్చారు. పట్టణంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రతి ఇంటికి త్వరలోనే పైపులైన్ ద్వారా నీటిని అందిస్తామన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



# 'మెగా పవర్' ఫస్ట్‌లుక్

రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా మెగాపవర్' ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్‌ఆశీస్సులతో సత్య ఆర్ట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా ఇటీవల ప్రారంభమైన మెగాపవర్ చిత్రం ఫస్ట్‌లుక్‌ను సోమవారం విడుదల చేశారు.. శ్రీకల్యాణ్, శశిజంటగా



నటిస్తున్నారు. ఈచిత్రానికి గేదెల రవిచంద్ర దర్శకుడు.. అడబాల నాగబాబు, సాయినిర్మల, ఇల్లా అభిషేక్, సత్యమూర్తి గేదెల నిర్మాతలు.. మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా దర్శకుడు మెహర్ రమేష్, కెఎస్ రవీంద్ర(బాబీ) ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఈసందర్భంగా



దర్శక,నిర్మాతలు మాట్లాడారు.. రామచరణ్ పుట్టినరోజు సందర్భంగా మాసినిమా ఫస్ట్‌లుక్ విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. అలాగే మెగా ఫ్యామిలీ హీరోల సపోర్ట్‌తో ముందుకెళ్తున్నామన్నారు.. ఉగాది రోజున పూజా కార్యక్రమాలతో మొదలైన ఈచిత్రం మొదటి షెడ్యూల్ షూటింగ్ జరుగుతోందన్నారు. మదర్ సెంటిమెంట్‌తో సాగే యాక్షన్ ఎంటర్‌టైనర్ అన్నారు.. మంచిసినిమా అవుతుందనే నమ్మకం ఉందన్నారు. మెగా హీరోల అభిమానులు అందరి సపోర్ట్‌మాకు ఉంటుందని ఆశిస్తున్నామన్నారు.

# శ్రీనివాస్ బెల్లంకొండ ' ఛత్రపతి'

ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ పెన్ స్టూడియోస్ ప్రభాస్,రాజమౌళిల బ్లాక్ బస్టర్ మూవీ ఛత్రపతి రీమేక్‌తో హాపెనింగ్ తెలుగు హీరో శ్రీనివాస్ బెల్లంకొండను బాలీవుడ్‌లో లాంచ్ చేస్తోంది.. ఎన్నో బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన స్టార్ డైరెక్టర్ వివి వినాయక్ , శ్రీనివాస్ బాలీవుడ్ లాంచ్ ప్యాడ్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ప్రొడక్షన్ పనులు పూర్తిచేసుకున్న ఈచిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది.. సోమవారం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.. రిలీజ్ డేట్‌ను కూడ అనౌన్స్ చేశారు.. ఈచిత్రానికి ఛత్రపతి అని పేరు పెట్టారు.. సమ్మర్ స్పెషల్‌గా మే12న ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది.. ఫస్ట్‌లుక్ పోస్టర్ శ్రీనివాస్‌ను షర్ట్‌లేకుండా బీస్ట్ మోడ్‌లో ప్రజెంట్ చేసింది.. కండలు తిరిగిన దేహంతో శ్రీనివాస్



కన్పించారు.. ఒక చేతిలో రాగి చెంబుతో నీటిలో నిలబడి , వీపుపూ గాయాలతో కన్పించారు.. మెడ, చేతిపై పవిత్రమైన దారాలను ధరించారు.. పోస్టర్ భీకరమైన మేఘాలు శ్రీనివాస్ పాత్ర యొక్క అగ్రెసి వ్‌ను సూచిస్తున్నాయి.. ఈసినిమాలో పవర్ ప్యాక్‌తో కూడిన పాత్రను పోషించేందుకు శ్రీనివాస్ అద్భుతమైన ట్రాన్‌ఫర్మేషన్ అయ్యారు.. వివి వినాయక్, శ్రీనివాస్‌ని యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో ప్రెజెంట్ చేశారు. బెల్లంకొండ శ్రీనివాస్ ఇప్పటికే డిజిలర్ వరల్డ్ వైడ్ బిగ్గెస్ట్ స్టార్లలో ఒకరిగా నిలిచారు.. శ్రీనివాస్ ఖూంబర్ (జయ జనకి నాయక హిందీ డబ్బింగ్) రికార్డు 700 మిలియన్ల వ్యూస్‌ను అధిగమించింది.. విమర్శకుల ప్రశంసలతో పాటు కమర్షియల్‌గా విజయవంతమైన చిత్రాలను రూపొందించటంలో పేరుగాంచిన పెన్ స్టూడియోస్ కు చెందిన డాక్టర్ జయంతిలాల్ గడా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. పెన్ మరుధర్ సినీ ఎంటర్‌టైన్‌మెంట్ ధవల్ జయంతిలాల్ గడా, అక్షయ్ జయంతిలాల్ గడా ఈచిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. భారీ బడ్జెట్‌తో ఎక్కడా రాజీపడకుండా సినిమాను నిర్మిస్తున్నారు.. ఒరిజినల్ కథను అందించిన రాజమౌళి తండ్రి కెవి విజయేంద్రప్రసాద్ రీమేక్ వెర్షన్‌కు కూడ రచయిత.. పలు తెలుగు, తమిళ చిత్రాలకు పనిచేసిన ఆలీ షఫీ కెమెరా మెన్‌గా వ్యవహరిస్తున్నారు. బాలీవుడ్ అప్ కమింగ్ కంపోజర్ తనిష్క్, బాగ్చి సంగీతం అందిస్తున్నారు.

# 'పరారీ' నుంచి ఎల్ల ఎల్ల సాంగ్

శ్రీ శంకర ఆర్ట్స్ బ్యానర్‌లో గాలి ప్రత్యూష సమర్పణలో యోగేశ్వర్ అతిథి జంటగా, సాయి శివాజీ దర్శకత్వంలోరూపొందుతున్న చిత్రం పరారీ.. జివివి గిరి నిర్మిస్తున్నారు. ఈచిత్రంలోని



ఎల్లఎల్ల సాంగ్‌ను ప్రముఖ దర్శకుడు నక్కిన త్రినాధరావు విడుదల చేశారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. ఎల్ల ఎల్ల సాంగ్‌నురిలీజ్ చేయటం ఆనందంగా ఉందన్నారు. ఎపుడూ నా క్షేమం కోరే వ్యక్తుల్లో ఈ సినిమా నిర్మాత గిరి అన్న ఒకరు అన్నారు. వ్యాపారంలో రాజకీయాల్లో మంచి పేరు సంపాదించుకున్నారన్నారు. ఇపుడు వారి అబ్బాయి యోగిని హీరోగా పరిచయం చేయటం ఆనందంగా ఉందన్నారు. యోగి సరస్వతి పుత్రుడు అన్నారు. ఈచిత్రంలోప్రొడక్షన్ వ్యాల్యూస్ చాలా బాగున్నాయన్నారు. పాటలుకూడ ఓ రేంజ్‌లో ఉన్నాయన్నారు. సినిమా మార్చి 30న తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ అవుతుందన్నారు. కార్యక్రమంలో నిర్మాత జివివి గిరి, సంగీత దర్శకుడు మహిత్ నారాయణ్, హీరో యోగీశ్వర్ తదితరులు మాట్లాడారు




# రామ్‌చరణ్-శంకర్ మూవీ 'గేమ్ చేంజర్'

గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బడ్జెట్ పాన్‌ఇండియా మూవీ ఆర్‌సి15కి 'గేమ్ చేంజర్' అని టైటిల్‌ను ఖరారుచేశారు. ఎన్నో సూపర్‌హిట్ చిత్రాలను రూపొందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్‌లో ఈమూవీ రూపొందుతోంది.. భారీబడ్జెట్‌తో నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్ అంచనాలకు



ధీటుగా గేమ్ చేంజర్‌ను నిర్మిస్తున్నారు. రామ్‌చరణ్ పుట్టినరోజు మార్చి 27 సందర్భంగా గేమ్ చేంజర్ టైటిల్ రివీల్ వీడియోను యూనిట్ విడుదల చేసింది. మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ పాన్‌ఇండియా ఇమేజ్‌కు తగ్గ టైటిల్‌ను స్టార్ డైరెక్టర్ శంకర్ ఖరారుచేశారు.. టైటిల్ రివీల్ అయిన సదరు వీడియో చూస్తే హీరో క్యారెక్టరైజేషన్ లార్జర్ దాన్ లైఫ్‌గా ట్రాన్స్ పర్మేటివ్‌గా ఉందని తెలుస్తోంది. రామ్‌చరణ్ ఫస్ట్‌లుక్‌ను కూడవిడుదల చేయనున్నారు.

# 'పొన్నియిన్ సెల్వన్ 2' ఆడియో

ఇండియన్ ఏస్ డైరెక్టర్ మణిరత్నం ఆవిష్కరిస్తున్న విజువల్ వండర్ పొన్నియిన్ సెల్వన్ 2.. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ , మద్రాస్ టాకీస్ బ్యానర్లపై సుభాస్కరన్, మణి రత్నం ఈచిత్రాన్ని భారీస్థాయిలో భారీబడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.గత ఏడాది సెన్సేషనల్ హిట్ అయిన హిస్టారికల్ మూవీ పొన్నియిన్ సెల్వన్1కి కొనసాగింపుగా పొన్నియిన్ సెల్వన్2 తెరకెక్కు తోంది.. రెండో భాగంపై హై ఎక్స్‌పెక్టేషన్స్ నెలకొన్నాయి.. ఏప్రిల్ 28న ప్రపంచ వ్యాప్తంగా పాన్‌ఇండియా మూవీగా తెలుగు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో పొన్నియిన్ సెల్వన్ 2 విడుదల కానుంది.. ప్రేమ, పగ, ప్రతీకారం, రాజకీయం, రాజ్యాధికారం, వీరత్వం వంటి అంశాల చుటూటన



తిరిగే హిస్టారికల్ మూవీ కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన బిటిఎస్ వీడియో, ఆగనందే పాటకు మంచి స్పందన వచ్చింది.. ఈ మూవీ ట్రైలర్ ఆడియో లాంచ్‌ను చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంల్లఓ మార్చి 29న ఘనంగా నిర్వహించనున్నారు.. చిత్ర యూనిట్ సహా పలువురు స్టార్స్ ఈ వేడుకలో పాల్గొనున్నారు.. అత్యద్భుతమైన కోటలు, అంతకు మించిన కథ, కథనం, అందులో రాజతంత్రం, ఒకరికి ముగ్గురు హీరోలు, స్క్రీన్ నిండుగా హీరోయిన్లు అంటూ. వేరే లెవల్ ఎక్స్‌పెక్టేషన్స్‌తో తెరకెక్కుతోంది.. పొన్నియిన్ సెల్వన్ 2. విక్రమ్, జయం రవి, కార్తి ఐశ్వర్యారాయ్, త్రిష, జయరామ్ తదితరులు కీలకపాత్రల్లో కన్పించనూన్నరు. ఏప్రిల్ 28న ప్రపంచ వ్యాప్తంగా ఈ పాన్‌ఇండియా మూవీ తమిళ, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.

# ఇది నా ప్రామిస్: నాని

నాచురల్‌స్టార్ నాని మాసియస్ట్ పాన్‌ఇండియా మూవీ 'దసరా'.. ఈచిత్రం కోసం దేశవ్యాప్తంగా ప్రేక్షకులుఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. దసరా ట్రైలర్ జాతీయస్థాయిలో ట్రెండ్ అవుతోంది.. కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్‌బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీఎత్తున నిర్మిస్తున్నారు. ఈచిత్రం మార్చి 30నవిడుదల కానుంది.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఏకకాలంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో అనంతపురంలో ధూమ్‌ధామ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. ప్రీరిలీజ్ వేడుకలో నాని మాట్లాడారు.. దసరాతో మీ గుండెల్ని హత్తుకునే మాస్ చూపిస్తాను ఇది నా ప్రామిస్ అన్నారు. కళ్లల్లో చిన్న గ్లిట్టర్‌తో విజిల్స్ వేసే ఆనందం దసరాతో ఎక్స్‌పీరియన్స్ చేస్తారన్నారు. దసరా చాలా మనసుకు దగ్గరైనా సినిమా అన్నారు. ఏడాది కాలంపాటు దుమ్ముధూళి చాలా కష్టాలుపడి టీం




అంతా హార్డ్ వర్క్‌చేసిందన్నారు. దసరా లాంటి సినిమాను నిర్మించిన నిర్మాతలకు కృతజ్ఞతలు అని అన్నారు.. ఈసినిమా మన కెరీర్‌లో స్పెషల్ మూవీగా నిలిచిపోతుందన్నారు.. మార్చి 30 ప్రేక్షకుల ముందుకు రాబోతున్నామన్నారు. కీర్తి సురేష్ మాట్లాడుతూ, ధరణి కత్తిపట్టాడు మార్చి 30న అందరం చూద్దామన్నారు. నాని గొప్ప స్నేహితుడు, సహనటుడు అన్నారు.. ఈసినిమా తర్వాత మీ అందరికీ వెన్నెలగానే గుర్తుంటానని అన్నారు. దీక్షిత్ శెట్టి మాట్లాడుతూ, దసరా లాంటి వండర్‌ఫుల్ ప్రాజెక్టులో నన్ను రిఫర్ చేసిన దసరా కోడైరెక్టర్ వినయ్‌గారికి కృతజ్ఞతలు అన్నారు. దీప్తి మేడమ్‌కు కృతజ్ఞతలు అన్నారు. శ్రీకాంత్‌గారు దేశంలోనే టాప్ డైరెక్టర్‌గా ఎదుగుతారని అన్నారు.

# ఉదయ్‌శంకర్, మేఘా ఆకాష్ కొత్త చిత్రం

ఉదయ్‌శంకర్ హీరోగా కొత్త సినిమా హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ టెంపుల్‌లో ప్రారంభ మైంది. మన్మోహన్ డైరెక్టు చేస్తున్న ఈచిత్రాన్ని శ్రీరామ్ మూవీస్ బ్యానర్‌పై డాక్టర్ సౌజన్య అట్లూరి సమర్పణలో అట్లూరి నారాయణరావు నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన శ్రీరామ్ క్లాప్ ఇచ్చారు. దినేష్ చౌదరి కెమెరా స్విచ్చాన్ చేశారు. ఈసందర్భంగా హీరో



ఉదయ్ శంకర్ మాట్లాడారు.. హీరోగా తనకు ఇది రెండో సినిమా అన్నారు.. ఈ బ్యానర్‌లో రెండో సినిమా అన్నారు. నిర్మాతతో మరోసారి అసోసియేట్ కావటం చాలా ఆనందంగా ఉంద`న్నారు. ఓ రకంగా ఇది ఫ్యామిలీ మూవీ అన్నారు.. మధునందన్‌తో కలిసి నటించటం ఆనందంగా ఉందన్నారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా కూడ ఉంటుందన్నారు. అతిత్వరలో రెగ్యులర్ షూటింగ్ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నటుడు మధునందన్, దర్శకుడు మన్మోహన్, నిర్మాత నారాయణరావు తదితరులు మాట్లాడారు .ఏప్రిల్ నుంచి రెగ్యులర్ జరుగుతుందన్నారు.

# 'సిఐ భారతి' షూటింగ్ స్టార్ట్

కింగ్‌డమ్ మూవీస్ పతాకంపై ఘర్షణ శ్రీనివాస్ సమర్పణలో రమణారెడ్డి గడ్డం దర్శకత్వంలో విశాల పసుసూరి నిర్మిస్తున్న చిత్రం సిఐ భారతి.. నరేంద్ర, గరిమా హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. సోమవారం హైదరాబాద్‌లో ఈచిత్రం ప్రారంభోత్సవం గ్రాండ్‌గా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ మంత్రి మల్లారెడ్డి స్క్రిప్టు అందజేశారు. నటుడు ఆలీ తొలిసన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. అనంతరం దర్శకుడు రమణారెడ్డి మీడియాతో మాట్లాడారు.. రొటీన్‌కు భిన్నంగా



ఈచిత్రాన్ని తెరకెక్కించామన్నారు. సిఐ భారతి ఒక పవర్‌ఫుల్ స్టోరీ అన్నారు. ప్రస్తుతం ఆవులు పశుగ్రాసం లేక చెత్తకుప్పల వద్ద పేపర్లు తినే పరిస్థితి చూస్తున్నామనని, దీని గురించి మా చిత్రంలో ఒక ట్రాక్ పెట్టటం జరిగిందన్నారు. మా సినిమా ద్వారా వచ్చే రిటర్న్స్‌లోకొంత భాగం పశుగ్రాసం కోసం కేటాయిస్తామన్నారు.. గతంలో తాను రెండు సినిమాలు చేశానని, ఇక మీదట కూడ కంటి న్యూగా సినిమాలు చేయాలన్న ఆలోచనతో ఉన్నట్టు తెలిపారు. ఈచిత్రాన్ని ఏప్రిల్ 10 నుంచి సింగిల్ షెడ్యూల్‌లో షూటింగ్ పూర్తిచేస్తామన్నారు.. కార్యక్రమంలో సమర్పకుడు ఘర్షణ శ్రీనివాస్, హీరోనరేంద్ర, హీరోయిన్‌గరిమా తదితరులు మాట్లాడారు.

# దేశవ్యాప్తంగా రజకులకు ఎస్సీ హోదా కల్పించాలి




## -జంతర్‌మంతర్ వద్ద నేషనల్ ధోబీ మహాసంఘ్ ఆధ్వర్యంలో మహాధర్నా

**న్యూఢిల్లీ, మార్చి 27:** నేషనల్ ధోబీ మహాసంఘ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఇక్కడి జంతర్ మంతర్ వద్ద మహాధర్నా చేపట్టారు.. ఈ కార్యక్రమానికి నేషనల్ ధోబీ మహా సంఘ్ జాతీయ కన్వీనర్ డాక్టర్ అన్నవరపు నాగమల్లేశ్వరరావు, ఏపి బిసి సంక్షేమం సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావుతోపాటు 11 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ, రజకులు 18 రాష్ట్రాలు, 3కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్సీలు ఉన్నారని అన్నారు. దేశమంతా ఒకే వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తూ వివిధ రాష్ట్రాల్లో ఎస్సీలుగా, ఎస్టీలుగా, ఓబిసిలుగా ఉన్నారన్నారు.. బ్రిటీష్ కాలం నాటి 1931 జనాభా లెక్కల్లోనూ, అస్పృశ్యకుల జాబితాలో ఉన్నామన్నారు. 1950 కేంద్ర ఆర్డినెంట్ ప్రకారం, ఉమ్మడి మద్రాసు రాష్ట్రాల్లోనూ ఎస్సీలుగా ఉన్నామన్నారు. 1953లో ఎటువంటి కమిషన్ లేకుండా నిరాధారంగా ఓబిసిలుగా మార్చారన్నారు.. 1985 లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు కేంద్రానికి సిఫార్సు పంపినారని తెలిపారు. 2008లో హైదరాబాద్‌లో జరిగిన బహిరంగ సభలో రజకులను ఎస్సీ జాబితాలో చేరుస్తామని వైఎస్సార్ హామీనిచ్చారన్నారు.. 2014లో ఒరిస్సాలో రజకులను ఎస్సీలో చేర్చటం జరిగిందని, 2014లో తెదేపా ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి, 2018లో త్రిసభ్య కమిటీని వేయటం కూడ జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా తమది ఒకే నినాదమని,' ఒకే కులం ఒకే వృత్తి ఒకే దేశం ఒకే రిజర్వేషన్' మా నినాదమని పేర్కొన్నారు. కొంత కాలంగా రజకులపై దాడులు, హత్యలు, గ్రామబహిష్కరణలు, మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాలు, కులదూషణ ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రంలో 30 లక్షల జనాభా ఉండి కూడ సామాజిక అణచివేతకు గురవ్వా, విద్య,ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అత్యంత వెనుకబడిన రజకులకు ఎస్సీ హోదా కల్పించాలన్నారు.కార్యక్రమంలో తెదేపా ఎంపి కె.రామోహ్మన్‌నాయుడు, రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రబాబు, ఏపి ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, కాంగ్రెస్ మాజీ ఎంపి కమెండో, మహారాష్ట్ర నుంచి షిండే, కర్ణాటక నుంచి హనుమంతప్ప, హర్యానా నుంచి కొలవెరి, ఢిల్లీ రాజు దివాకర్, బిసి నేతలు క్రాంతికుమార్, ప్రజీలాల్, పూర్ణ, ముప్పన, బాలయ్య, డాక్టర్ జాన్‌బాబు, తిరుపతి మక్కెనరాజు,విజయలక్ష్మి, లక్ష్మీదేవి, నాగలక్ష్మి, పలు రాష్ట్రాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆయన్ను అవమానిస్తే ఊరుకోం



## రాహుల్‌కు ఉద్ధవ్ థాకరే వార్నింగ్!

**ముంబై, మార్చి 27:** నా పేరు సావర్కర్ కాదు..నేను క్షమా పణ చెప్పను అంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీగా అనర్హత వేటు పడిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేసిన సంగతి విదితమే. తమ దేవుడిని అవమానించడం మానుకోకపోతే తమ కూటమిలో పగుళ్ల వస్తాయని హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు మేం కలిసివస్తున్నామని రాహుల్‌తో చెప్పాలను కుంటున్నాను. మన బంధానికి బీటలు వారేలా ఎలాంటి ప్రకటనలు చేయొద్దు. వారు రెచ్చగొడుతూనే ఉంటారు. కానీ మన అదుపుతప్పితే, మన దేశం నియంతృత్వ పాలనలోకి జారిపోతుంది అని ఉద్ధవ్ వ్యాఖ్యానించారు. మేం సావర్కర్‌ను దేవుడిలా పరిగణిస్తాం. ఆయన్ను అవమానించడం మానుకోవాలి. భారత్ జోడో యాత్రలో భాగంగా కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేసిన సమయంలో మీ వెంట సంజయ్ రౌత్ ఉన్నారు. మేం మీతో ఉన్నాం.

మనం చేస్తోన్న పోరాటం ప్రజాస్వామ్య పరిరక్షణకే. సావర్కర్ మా దేవుడు. ఆయన్ను అవమానిస్తే సహించమని స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను అని ఉద్ధవ్ ఘాటుగానే స్పందించారు. మహారాష్ట్రలో కాంగ్రెస్, ఉద్ధవ్ వర్గం శివసేన, ఎన్సీపీ కూటమిగా ఉన్నాయి.

# బిల్కిస్‌బానో కేసును విచారించిన సుప్రీంకోర్టు

### కేంద్రం, గుజరాత్ ప్రభుత్వానికి నోటీసులు

### దోషులకు రెమిషన్ ఎలా ఇచ్చారో తెలపాలన్న కోర్టు

**న్యూఢిల్లీ, మార్చి 27:** తనపై అత్యాచారానికి పాల్పడ్డ దోషులను శిక్ష పూర్తి కాకుండానే విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ బాధితురాలు బిల్కిస్‌బానో వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరిపింది. దీనిపై స్పందన తెలియజేయాలని కేంద్రం, గుజరాత్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ కేసు అనేక సున్నితాంశాలతో ముడిపడి ఉన్నందున సవివరంగా విచారించాల్సిన అవసరమున్నదని జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ బివి నాగరత్నతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. దోషులకు రెమిషన్ చట్టప్రకారం జరిగిందా..? అని ధర్మాసనం ఈ సందర్భంగా ప్రశ్నించింది.' హత్యా నేరాలకు సంబంధించి ఎంతోమంది దోషులు రెమిషన్ లేక యేళ్ల తరబడి జైళ్లలో మగ్గుతున్న కేసులున్నాయి. ఇతర కేసుల మాదిరిగానే ఈ కేసులో దోషులకు రెమిషన్ మంజూరు చేసేందుకు ఉన్న నిబంధనలను పాటించారా..? అని కోర్టు ప్రశ్నించింది. దీనిపై తదుపరి విచారణను ఏప్రిల్ 18కి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. దోషులకు రెమిషన్ మంజూరుకు సంబంధించిన ఫైళ్లతో సిద్ధంగా ఉండాలని కేంద్రంతోపాటు గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ కేసులో భావోద్వేగాలకు లోబడి తీర్పు ఇవ్వలేం. చట్ట ప్రకారమే ముందుకు వెళ్తామని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 2002లో గోద్రా రైలు బోగీలను తగులబెట్టిన ఘటన అనంతరం గుజరాత్‌లో మతకలహాలు జరిగాయి. ఆ సమయంలో బిల్కిస్‌బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్యగావించారు. ఐదు నెలల గర్భిణిగా ఉన్న ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో 11మందిని దోషులుగా తేలుస్తూ సిబిఐ ప్రత్యేక కోర్టు 2008 జనవరి 21న తీర్పు వెల్లడించింది. దోషులకు జీవిత ఖైదు విధించింది. అయితే, 14 యేళ్లపాటు జైలుశిక్ష అనుభవించిన ఆ 11మందికి గతేడాది ఆగస్టు 15న గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. దాంతో, వారు జైలు నుంచి విడుదలయ్యారు. ఈ నేపథ్యంలో దోషులను రెమిషన్ మీద విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ బిల్కిస్‌బానోసహా పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.






## ఇప్పటి వరకు 96 లీటర్ల రక్తం దానం

## 80యేళ్ల మహిళ గిన్నిస్ రికార్డు

**కెనడా, మార్చి 27:** గత ఆరు దశాబ్దాలుగా రక్తం దానం చేస్తున్న ఓ కెనడా మహిళ అరుదైన రికార్డు సృష్టించారు. ఇప్పటివరకూ మొత్తం 96 లీటర్ల రక్తాన్ని దానం చేసిన జోసెఫీన్ మిచాలుక్ (80) తాజాగా గిన్నిస్ రికార్డు సొంతం చేసుకున్నారు. సోసెఫీన్‌పై గిన్నిస్ రికార్డ్స్ వారు పొగడ్తల వర్షం కురిపించారు. ఆమె ఇప్పటివరకూ లెక్కకు మిక్కిలి బాధితుల ప్రాణాలు కాపాడారని చెప్పుకొచ్చారు. 1995లో జోసెఫీన్ తనకు 22 యేళ్ల వయసున్నప్పుడు తొలిసారిగా రక్తదానం చేశారు. తన సోదరి ప్రోత్సాహంతో ఈ నిస్వార్థ చర్యకు పూనుకున్నారు. నాటి నుంచి క్రమంగా తప్పకుండా ఆమె రక్తదానం చేస్తూనే ఉన్నారు. ఇప్పటివరకూ సుమారు 203 యూనిట్ల రక్తాన్ని ఇచ్చారు. ఇది సుమారు 96 లీటర్లకు సమానం. ఎనభయ్యో పడిలో ఉన్నప్పటికీ ఆమె రక్తదానాన్ని కొనసాగిస్తున్నారు. రక్తదానానికి వయోపరిమితి లేకపోవడంతో పాటూ జోసెఫీన్ ఆరోగ్యం కూడా సహకరించడంతో ఆమె సమాజసేవను కొనసాగిస్తున్నారు. నా పేరిట ఓ రికార్డు ఉంటుందని నేనెప్పుడూ ఊహించలేదు. అసలు రికార్డుల కోసం నేను రక్తదానం చేయట్లేదు. అయితే ఇక ముందు కూడా ఇదే మార్గంలో పయనిస్తా' అని ఆమె చెప్పుకొచ్చారు. జోసెఫీన్ బ్లడ్ గ్రూప్ 'ఒ' పాజిటివ్. అమెరికా ఆసుపత్రుల్లో ఈ బ్లడ్ గ్రూప్‌కు బాగా డిమాండ్ ఉంది. అమెరికా రెడ్ క్రాస్ నివేదిక ప్రకారం, అమెరికా జనాభాలో 37శాతం మంది బ్లడ్ గ్రూప్ ఇదే.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1803, మృతి నలుగురు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,05,952

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1803 కేసులు నమోదయ్యాయి. మృతి నలుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,05,952కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,64,815 మంది కోలుకోగా 10,300 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,837కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,41,854కి చేరగా,79,91,302 మంది వరకు కోలుకున్నారు.1,48,435మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,33,904కి చేరింది.అందులో 67,59,831మంది కోలుకున్నారు. 71,602మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,76,348కి చేరింది.అందులో 40,35,235 మంది కోలుకున్నారు.40,321మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,96,209కి చేరింది.అందులో 35,57,551 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# ఇజ్రాయెల్‌లోనూ కొలీజియం తరహా పోరు

## వెనక్కి తగ్గాలని ప్రధానికి అధ్యక్షుడి ఆదేశం

**జెరూసలేం, మార్చి 27:** యూదు దేశం ఇజ్రాయెల్‌లోనూ భారత్ తరహాలోనే న్యాయనియామకాలు వివాదాస్పంద అవుతున్నాయి. దీంతో అక్కడి బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వం న్యాయ సంస్కరణలకు తెరదీసింది. దీన్ని నిరసిస్తూ జనం భారీగా రోడ్లపైకి వచ్చారు. ఈ నేపథ్యంలో న్యాయసంస్కరణలపై వెనక్కి తగ్గాలని ప్రధాని నెతన్యాహును అధ్యక్షుడు ఇసాక్ హెర్జోగ్ కోరారు. గత కొంతకాలంగా ఇజ్రాయెల్‌లో భారీ నిరసనలకు దారితీసిన న్యాయవ్యవస్థ వివాదాస్పద సవరణను వెంటనే ఆపాలని ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్ సోమవారం ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహును కోరారు.' ఇజ్రాయెల్ ప్రజల ఐక్యత కొరకు, బాధ్యత కొరకు, శాసన ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని మిమ్మల్ని కోరుతున్నాను" అని ట్విట్టర్‌లో అధ్యక్షుడు హెర్జోగ్ తెలిపారు. ఇజ్రాయెల్ చరిత్రలోనే అతిపెద్ద నిరసన తర్వాత హెర్జోగ్ ట్విట్టర్‌లో ఈ ట్వీట్ చేశారు. ప్రభుత్వం తీరు వల్ల భద్రత, ఆర్థిక వ్యవస్థ, సమాజం ముప్పుకు గురవుతున్నట్లు ఆయన తెలిపారు. ఇజ్రాయెల్ ప్రజలందరికి కళ్లూ నీ మీద ఉన్నాయని, యూదు ప్రజలందరి దృష్టి నీపైనే ఉందని, ప్రపంచం మొత్తం మీపైనే ఉందని ప్రధాని నెతన్యాహును ఉద్దేశించి అధ్యక్షుడు హెర్జోగ్ వ్యాఖ్యానించారు. మితవాద ప్రభుత్వ ప్రణాళికకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్‌లో ఈ వారాంతంలో రికార్డుస్థాయిలో 6,30,000 మంది ప్రజలు వీధుల్లోకి వచ్చారు. న్యాయ సంస్కరణలకు వ్యతిరేకంగా మాట్లాడిన తన కేబినెట్ మంత్రి గాలంట్‌ను కూడా నెతన్యాహు తప్పించారు. సుప్రీంకోర్టు నిర్ణయాలను తోసిపుచ్చడానికి, రాజకీయ నాయకులకు న్యాయ నియామకాలపై సమర్థవంతమైన నియంత్రణను ఇవ్వడానికి ఇజ్రాయెల్ పార్లమెంటు నెస్సెట్‌లో సాధారణ మెజారిటీని అనుమతించే బిల్లుపై పాలక కూటమిలో చీలక తలెత్తింది. ప్రస్తుతం ఇజ్రాయెల్ రాజ్యాంగాన్ని రూపొందించే ప్రాథమిక చట్టాలను ఉల్లంఘించినట్లు భావించే చట్టాన్ని కొట్టేసే అధికారం హైకోర్టుకు ఉంది. న్యాయనిపుణులు, చట్టసభ సభ్యుల మధ్య ఏకాభిప్రాయం తర్వాత న్యాయమూర్తులను నియమిస్తున్నారు. దీన్ని సవరించేందుకు నెతన్యాహు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు నిరసనలకు దారితీశాయి.

# ఇమ్రాన్‌ను సాగనంపాలి, లేకపోతే మేం పోవాలి: పాక్ మంత్రి



**ఇస్లామాబాద్, మార్చి 27:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను ఉద్దేశించి ఆ దేశ మంత్రి రాణా సనావుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇమ్రాన్ అధికార పార్టీకి శత్రువుగా మారారన్నారు. ఆయనైనా లేక తామైనా రాజకీయ రంగానికి దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.' ఇమ్రాన్ ఖాన్‌ను అయినా రాజకీయాలకు దూరం చేయాలి. లేదా మేమైనా దూరం కావాలి. పిటిఐ లేదా పిఎంఎల్ఎన్ పార్టీ, ఈ రెండింటిలో ఏదో ఒకటి మాత్రమే ఉండే స్థితికి ఇమ్రాన్ దేశ రాజకీయాలను దిగజార్చారు. పిఎంఎల్ఎన్ ఉనికి ప్రమాదంలో ఉంది. మా పార్టీని రక్షించుకునేందుకు మేం ఎంతవరకైనా వెళ్తాం. ఇమ్రాన్ రాజకీయాలను శత్రుత్వంగా మార్చారు. ఆయనే ఇప్పుడు మా శత్రువు. మేం ఆయన్ను అలాగే చూస్తాం' అని అన్నారు. కాగా ఈ వ్యాఖ్యలపై పిటిఐ పార్టీ ఘాటుగా స్పందించింది.' అధికార సంకీర్ణ ప్రభుత్వం నుంచి ఇమ్రాన్‌ఖాన్‌కు ప్రాణాపాయం ఉంది. వారు నేరుగా హత్య బెదిరింపులకు దిగారు. ఇమ్రాన్‌పై హత్యకు కుట్ర గురించి ఎవరికైనా అనుమానం ఉంటే, సనావుల్లా చేసిన బెదిరింపులు గమనించాలి. ఒక అధికార పార్టీ ఇలా బహిరంగ బెదిరింపులకు దిగడం గతంలో ఎన్నడూ చూడలేదు' అని పిటిఐ పార్టీ నేతలు మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలను సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. కొద్ది నెలల క్రితం ఇమ్రాన్ ఖాన్ చేపట్టిన ర్యాలీలో కాల్పుల ఘటన తీవ్ర కలకలం రేపింది. దేశంలో ముందస్తు ఎన్నికలు జరపాలన్న డిమాండ్‌తో లాంగ్‌మార్చ్ చేస్తోన్న సమయంలో ఇమ్రాన్‌ఖాన్ కంటెయినర్‌పై దుండగుడు కాల్పులు జరిపాడు. ర్యాలీలో ప్రజలనుద్దేశించి మాట్లాడేందుకు ఇమ్రాన్ కంటెయినర్ పైకి ఎక్కి నిలబడిన సమయంలో జరిపిన ఈ కాల్పుల్లో ఆయన కాలికి గాయాలయ్యాయి. తనపై జరిగిన హత్యాయత్నం వెనక రాణా సనావుల్లా ఉన్నట్లు ఇమ్రాన్ ఆరోపించారు.

# అనర్హతపై సుప్రీంకు లక్షద్వీప్ మాజీ ఎంపి

**న్యూఢిల్లీ, మార్చి 27:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై అనర్హత వేటు నిలబడుతుందా అవదా అన్నదానిపై సందిగ్ధత కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఓ కేసులో జైలు శిక్షపడి అనర్హతకు గురైన లక్షద్వీప్ మాజీ ఎంపీ మహమ్మద్ ఫైజల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై ముందస్తు విచారణ చేపట్టాలని కోరగా, సర్వోన్నత న్యాయస్థానం అందుకు అంగీకరించింది. ఫైజల్ పిటిషన్‌పై మంగళవారం విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. ఓ హత్యాయత్నం కేసులో ఈ యేడాది జనవరి 11వ తేదీన కవరత్తి సెషన్స్ కోర్టు ఫైజల్‌కు 10 యేళ్ల జైలు శిక్ష విధించింది. దీంతో అదే నెల 13వ తేదీన ఆయనపై లోక్ సభ సెక్రటేరియట్ అనర్హత వేటు వేస్తూ నోటిఫికేషన్ జారీచేసింది. ఆ తర్వాత ఆయన తన జైలు శిక్షను కేరళ హైకోర్టులో సవాల్ చేయగా, అక్కడ ఆయనకు ఊరట లభించింది. దీంతో అనర్హత వేటుపై ఆయన ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనకు విధించిన శిక్షపై కేరళ హైకోర్టు స్టే విధించినా, లోక్‌సభ సెక్రటేరియట్ తనపై అనర్హతను ఎత్తివేయలేదని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రతి రోజు పార్లమెంట్‌కు వచ్చినా, తనను భద్రతా సిబ్బంది సభ లోపలికి అనుమతించట్లేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. తనపై లోక్‌సభ సచివాలయం విధించిన అనర్హతను తొలగించేలా ఆదేశాలు జారీ చేయాలని న్యాయస్థానాన్ని కోరారు. కాగా తన పిటిషన్‌పై వెంటనే విచారన జరపాలని ఫైజల్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ ధర్మాసనం వద్ద ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన అభ్యర్థనను సుప్రీంకోర్టు అంగీకరించింది.

## అమెరికాలోని గురుద్వారాలో కాల్పులు పలువురికి గాయాలు



**కాలిఫోర్నియా, మార్చి 27:** అగ్రరాజ్యం అమెరికాలో మళ్లీ తుపాకీ మోత మోగింది. ఓ గురుద్వారాలో కాల్పుల కలకలం చోటు చేసుకుంది. కాలిఫోర్నియాలోని శాక్రమెంటో కౌంటీలో జరిగింది. దుండగులు ఇద్దరిపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రగాయాలైన వారిద్దరిని ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు, నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ముగ్గురు వ్యక్తులు కాల్పులు జరిపినట్లు అనుమానిస్తున్నారు. అయితే జాతి విద్వేష ఆరోపణలను పోలీసులు కొట్టిపారేశారు. ఇదిలా ఉండగా, ఖలిస్థానీ సానుభూతిపరుడు అమృత్‌పాల్‌ను అరెస్టు చేసేందుకు భారత్‌లో ముమ్మర ప్రయత్నాలు జరుగుతుండగా, పలు దేశాల్లో ఖలిస్థానీ అనుకూలవాదులు ఆందోళనలకు దిగుతున్న విషయం విదితమే. అమెరికాలనూ ఈ ఆందోళనకారులు వీరంగం సృష్టించారు. వాషింగ్టన్‌లో భారత రాయబార కార్యాలయంపై దాడి చేసేందుకు ఖలిస్థానీ అనుకూలవాదులు విఫలయత్నం చేసిన విషయం విదితమే. ఈ పరిణామాల వేళ, ఇప్పుడు గురుద్వారాలో కాల్పులు చోటు చేసుకోవడం కలకలం రేపుతోంది.

# యెడియూరప్ప ఇంటిపై రాళ్ల దాడి


### ఆందోళనకారులపై లాఠీచార్జి

### ఎస్సి అంతర్గత రిజర్వేషన్లకు నిరసనగా ఆందోళన

### నిరసనకారులపై కఠిన చర్యలొద్దని ఎస్పికి యెడియూరప్ప సూచన



శివమొగ్గ, మార్చి 27: కర్నాటక మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప నివాసం, కార్యాలయంపై రాళ్లదాడి జరిగింది. భారీ సంఖ్యలో ఆందోళనకారులు ఆయన నివాసం వద్దకు చేరుకొని రాళ్లు విసిరారు. సోమవారం మధ్యాహ్నం శివమొగ్గజిల్లా షికారిపురలోని ఆయన నివాసం వద్ద ఈ ఘటన జరిగింది. కర్నాటకలోని బిజెపి ప్రభుత్వం 17 శాతం ఉన్న ఎస్సి కోటాలో అంతర్గత రిజర్వేషన్లు తీసుకు రావడాన్ని వ్యతిరేకిస్తూ బంజారా, భోవి సామాజిక వర్గాలకు చెందినవారు ఈ ఆందోళన చేపట్టారు. ఇంటిపైకి రాళ్లు విసరడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు నిరసనకారుల్ని చెదరగొట్టేందుకు లాఠీచార్జ్ చేశారు. ఆ ప్రాంతంలో 144 సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధించారు. ఎస్సిలకు విద్య, ఉద్యోగాల్లో కల్పిస్తున్న రిజర్వేషన్లను వర్గీకరించాలని కర్నాటక ప్రభుత్వం ఇటీవల కేంద్రానికి సిఫారసు చేసింది. దాని ప్రకారం ఎస్సీలకు కల్పిస్తున్న 17 శాతం రిజర్వేషన్లను జాబితాలోని ఆయా కులాలకు విభజించి వర్గీకరిస్తారు. దీనికి సంబంధించి ఎజె సదాశివ కమిషన్‌ను బసవ రాజ్‌బొమ్మై ప్రభుత్వం నియ మించింది. కమిషన్ నివేదిక ఆధారంగానే వర్గీకరణ చేపట్టినట్లు భావిస్తుండగా.. అందులో కొన్ని మార్పులు చేశామని ప్రభుత్వం చెబుతోంది. కేబినెట్ సబ్‌కమిటీ సూచించిన ప్రకారం మార్పులు చేశామని అంటోంది. ఆ ప్రకారం బంజారా, భోవి వర్గాలకు నష్టం జరగదని చెబుతోంది. ఎస్సి రిజర్వేషన్లు 15 శాతం ఉండగా, 17 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని ప్రభుత్వం పేర్కొంది. ఆందోళనకారులపై కఠిన చర్యలు తీసుకోవద్దని జిల్లా ఎస్పితోపాటు కలెక్టర్‌కు తాను సూచించానని యడియూరప్ప తెలిపారు. బంజారా నేతలతో మాట్లాడ్తానని, సమాచార లోపం వల్లే వారు ఆందోళనకు దిగారని ఆయన అన్నారు. ఒకటి, రెండు రోజుల్లోనే వారి బాధల్ని తెలుసుకొని పరిష్కరిస్తానని, బంజారా నేతల్ని ముఖ్యమంత్రి వద్ద మాట్లాడిస్తానని యడియూరప్ప తెలిపారు.



# ప్రతిపక్షాల నిరసనలతో అట్టుడికిన ఉభయసభలు

- ప్రారంభమైన కొన్ని నిమిషాలకే వాయిదా
- నల్లదుస్తులతో హాజరైన కాంగ్రెస్ ఎంపీలు
- ఖర్గే చాంబర్‌లో ప్రతిపక్షాల భేటీ

**న్యూఢిల్లీ, మార్చి 27:** పార్లమెంట్ ఉభయసభల్లో సోమవారం కూడా వాయిదాల పర్వం కొనసాగింది. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన లోక్‌సభ ప్రతిపక్షాల ఆందోళనల మధ్య కొన్ని నిమిషాలకే వాయిదా పడింది. సాయంత్రం 4 గంటలకు సభ తిరిగి ప్రారంభమైనా, ప్రతిపక్ష సభ్యులు నిరసనకు దిగడంతో స్పీకర్ ఓంబిర్లా సభను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రాజ్యసభలోనూ ప్రతిపక్షాల నిరసనలు కొనసాగాయి. దాంతో, మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ప్రకటించారు. మధ్యాహ్నం సభ తిరిగి ప్రారంభమైనా, ప్రతిపక్షాల ఆందోళనలు ఆగకపోవడంతో మంగళవారం ఉదయం 11 గంటలకు వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దుకు నిరసనగా పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు ఆందోళనలను ఉధృతం చేశాయి. అదానీ వ్యవహారంపైనా ప్రతిపక్ష సభ్యులు గట్టిగా నినాదాలు చేశారు. ప్లకార్డులు చేతబట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనకు దిగారు. కొందరు సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. పరిస్థితి గందరగోళంగా మారడంతో ఉభయసభలు ప్రారంభమైన కొన్ని నిమిషాలకే వాయిదా పడ్డాయి. రాహుల్‌గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా కాంగ్రెస్ సభ్యులు నల్లదుస్తుల్లో పార్లమెంట్‌కు హాజరయ్యారు. ' ప్రజాస్వామ్యాన్ని రక్షించండ్షి అంటూ ప్రతిపక్షాల ఎంపీలు కూడా కాంగ్రెస్‌కు మద్దతు తెలిపారు. అదానీకి మోడీతో ఉన్న సంబంధాలపై రాహుల్‌గాంధీని మాట్లాడకుండా చేనయడానికే అధికార బిజెపి కుట్ర పన్నుతోందని కాంగ్రెస్ సభ్యులు ఆరోపిస్తున్నారు. పార్లమెంట్‌లోని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్‌ఖర్గే కార్యాలయంలో ప్రతిపక్షాల ఎంపీలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో తృణమూల్ కాంగ్రెస్ సభ్యులు కూడా పాల్గొన్నారు. రాహుల్ అనర్హతపై ఉమ్మడి వ్యూహం అనుసరించడంపై ప్రతిపక్షాలు చర్చించాయి. ఖర్గే కార్యాలయంలో సమావేశమైనవారిలో డిఎంకె, సమాజ్‌వాదీపార్టీ, ఆర్‌జెడి, జెడియు, సిపిఐ(ఎం), సిపిఐ, ఆమ్ ఆద్మీపార్టీ, ఎన్‌సిపి, శివసేన(ఉద్ధవ్ వర్గం), బిఆర్ఎస్ ఎంపీలున్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమికి దూరంగా ఉంటూ వచ్చిన టిఎంసితోపాటు బిఆర్ఎస్ ఎంపీలు ఈసారి కలిసి రావడం గమనార్హం. ఈ రెండు పార్టీలు కాంగ్రెస్‌తో అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. యుపిఎ చైర్‌పర్సన్ సోనియాగాంధీ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

# అంతా మీ దయ వల్లే! - ఢిల్లీ అభివృద్ధిపై బిజెపి ఎమ్మెల్యేలనుద్దేశించి కేజ్రీవాల్ వ్యంగ్యాస్త్రాలు



**న్యూఢిల్లీ, మార్చి 27:** ఢిల్లీలో 65 యేళ్లలో జరగని అభివృద్ధిని ఆప్ ప్రభుత్వం 8 యేళ్లలో చేసి చూపించిందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ప్రపంచంలోని పెద్ద నగరాల్లోని రవాణా వ్యవస్థ తరహాలో ఢిల్లీ రవాణా వ్యవస్థను అభివృద్ధి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీ మెట్రో ఏర్పాటులో కేంద్రం సహకారం గురించి బిజెపి ఎమ్మెల్యేలు ప్రస్తావించారు. వారికి కేజ్రీవాల్ వ్యంగ్యంగా సమాధానమిచ్చారు.' మీకో నమస్కారం..అంతా మీ దయ వల్లే జరిగింది. 2014 తర్వాతే ఆకాశం, భూమి, చంద్రుడు, నక్షత్రాలు, ఈ ప్రపంచం ఏర్పడ్డాయి..అంతా మీద్నే అని కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ అధికారం చేపట్టిన (2014) తర్వాతే దేశం వేగంగా పురోగతి సాధించిందంటూ బిజెపి సాగిస్తున్న ప్రచారాన్ని కేజ్రీవాల్ ఎద్దేవా చేశారు. ఢిల్లీలో 8 యేళ్లలో కొత్తగా 28 ఫ్లైఓవర్లతోపాటు మెట్రోను 390 కిలోమీటర్లమేర విస్తరించామని కేజ్రీవాల్ తెలిపారు. 1998 నుంచి 2015 వరకు 143 స్టేషన్లతో 198 కిలోమటర్లు మెట్రో నిర్మాణం జరిగితే..2015 నుంచి 2023 వరకు 286 స్టేషన్లతో 390 కిలోమీటర్ల మెట్రో విస్తరణ జరిగిందని వివరించారు. 747 కాలనీల్లో పారిశుధ్యం కోసం స్యూయేజ్ ట్రీట్‌మెంట్ సామర్థ్యాన్ని రెండింతలు చేశామని తెలిపారు. 8 యేళ్లలో 5138 కిలోమీటర్లమేర వాటర్ పైప్‌లైన్స్ ఏర్పాటు చేశామన్నారు.

# నమీబియా నుంచి తెచ్చిన ఆడ చీతా సాశా మృతి



**భోపాల్, మార్చి 27:** గతేడాది సెప్టెంబర్‌లో నమీబియా నుంచి మన దేశానికి తీసుకొచ్చిన 8 చీతాల్లో ఒకటి మరణించింది.' సాశా అనే ఆడ చీతా సోమవారం అనారోగ్యంతో మరణించిందని అటవీశాఖ అధికారి ఒకరు వెల్లడించారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో అది ప్రాణాలు కోల్పోయినట్లు ఆయన తెలిపారు. జనవరి 22న సాశా అస్వస్థతతో కనిపించింది. దాంతో, ఆరోగ్య పరీక్షల నిమిత్తం క్వారంటైన్‌లోకి తరలించాం. మూత్ర పిండాల సమస్య ఉన్నట్లు తేలింది.

భారత్‌కు తీసుకురావడానికి ముందే ఈ సమస్య ఉన్నట్లు తమ పరిశీలనలో తేలిందని ఆ అధికారి పేర్కొన్నారు. నమీబియా నుంచి 4..6 యేళ్ల వయసున్న ఐదు ఆడ, మూడు మగ చీతాలను తీసుకొచ్చారు.

# పుదుచ్చేరిలో బిజెపి స్థానికనేత హత్య

**పుదుచ్చేరి, మార్చి 27:** పుదుచ్చేరిలో బిజెపి స్థానిక నేత ఒకరు దారుణ హత్యకు గురయ్యారు. మంగళం నియోజకవర్గంలో బిజెపి పార్టీ వ్యవహారాలు చూసే సెంథిల్‌కుమారన్ ఆదివారం రాత్రి 9 గంటల 34 నిమిషాల సమయంలో హత్యకు గురైనట్లు సిసిటివి ఫుటేజ్‌లో రికార్డయింది. మూడు బైక్‌లపై వచ్చిన ఏడుగురు వ్యక్తులు మొదట పొగ బాంబుల్ని అతనిపైకి విసిరి, ఆ తర్వాత మారణాయుధాలతో హత్యగావించారు. పుదుచ్చేరిలోని విల్లియనూర్ సమీపంలో ఈ ఘటన జరిగింది. కన్నగి హైస్కూల్ సమీపంలోని శ్రీహరిహరన్ స్వీట్స్ దుకాణం ముందు దుండగులు సెంథిల్‌పై దాడికి పాల్పడ్డారు.

# రాక్షసపాలన పోవాలి సైకిల్ రావాలి

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



పాదయాత్రలో మాట్లాడుతున్న నారా లోకేష్ బహిరంగసభకు హాజరైన నాయకులు, కార్యకర్తలు

**గోరంట్ల, మార్చి 27 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో భాగంగా గోరంట్ల మండలంలోని రెడ్డిచెరువుకట్ట వద్ద విడిది కేంద్రం వద్ద ఉదయం అశేష జనం, తెలుగువేశం పార్టీ నియోజకవర్గం టిడిపి నాయకులు, శ్రీసత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె పార్థసారధి, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, హిందూపురం పార్లమెంట్ టిడిపి మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, జిల్లా నలుమూలల నుండి పలువురు టిడిపి ఎమ్మెల్యేలు, టిడిపి పార్టీ శ్రేణులు మరియు కార్యకర్తలు పాల్గొని పాదయాత్ర ప్రారంభించి రెడ్డిచెరువు కట్ట చలమయ్యగారిపల్లి జీనవాండ్లపల్లి వద్ద వరకు పాదయాత్ర కొనసాగిస్తూ తిప్పరాజుపల్లి వద్ద మధ్యాహ్నం భోజన విరామం తీసుకున్నారు. భోజన విరామం అనంతరం 3 గంటలకు అక్కడి నుండి గోరంట్ల పట్టణంలో ప్రారంభం కాగా పెద్ద పెద్ద గజమాలలతో గులాబీ పూల వర్షంతో పట్టణ ప్రజలు, నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప యాపిల్ గజమాలతో లోకేష్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుండి పట్టణంలోని చౌడేశ్వరి టెంపుల్ వద్ద గజమాలతో మరియు బస్టాండ్ సర్కిల్‌లో గజమాలతో కేరింతలతో భారీ బహిరంగసభ వరకు అశేష జనవాహిని మధ్య లోకేష్ పాదయాత్ర కొనసాగింది. పాదయాత్ర మొదట ప్రారంభించినప్పటి నుండి లోకేష్ అశేష జనవాహిని మధ్య నుండి చిరునవ్వుతో ప్రజలను అభివాదం చేస్తూ వచ్చారు. గుమ్మయ్యగారిపల్లి వద్ద టిడిపి కార్యకర్త నారాయణస్వామి ఇంటి వద్ద భారీ బహిరంగసభలో తొలుత టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారధి జగన్ ప్రభుత్వ అరాచక పాలనపై తన సొంత పార్టీ ఎమ్మెల్యేలకు పెడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే శంకర్‌నారాయణ అతని తమ్ముళ్లు గోరంట్ల మండలంలో సొంత పార్టీ నాయకులపైనే కేసులు బనాయించి జైలుకు పంపించిన ఘనత శంకర్‌నారాయణదేనని అతని సోదరుడు నియోజకవర్గం పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల నుండి ఒక్కొక్క లేఅవుట్‌కు సొమ్ము ముట్ట చెప్పండి లేఅవుట్ వేయడానికి వీలు లేకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. అనంతరం నారా లోకేష్ మాట్లాడుతూ పాదయాత్ర 700 మైలురాయి కూడా పూర్తి చేశామని పాదయాత్ర మొదలు పెట్టినప్పటి నుండి జగన్ ప్రభుత్వం ఎంత ఇబ్బందులు పెట్టి మైకులు స్టూళ్లు లాక్కున్నా యువగళం పాదయాత్ర ఆగదని, ఈ పాదయాత్ర దెబ్బకు తాడేపల్లి ఇళ్లు దద్దరిల్లిందని ఇది పాదయాత్ర కాదు ఇక నుండి దండయాత్ర అని గతంలో జరిగిన ఎన్నికలను బట్టి చూస్తే జగన్ ప్రభుత్వానికి పతనం మొదలైందని రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్న జగన్‌రెడ్డి పాలనకు బలం తగ్గిపోయిందని, తమ పార్టీ ఎమ్మెల్యేలు జగన్ పాలనకు విసుక్కుంటున్నారని, జగన్‌రెడ్డి బటన్ నొక్కినప్పుడూ రెండు బటన్లు నొక్కుతాడని పైన బటన్ నొక్కితే పది రూపాయలు ప్రజలకు అందితే బల్ల కింద బటన్ నొక్కితే అదే ప్రజల నుండి వంద రూపాయలు లాక్కుంటున్నాడని, జగన్ ప్రభుత్వ పాలనలో తిరుమలలో గంజాయి దొరికే పరిస్థితి ఏర్పడిందని, పండించిన పంటలకు గిట్టుబాటు లేకున్నా గంజాయిలోను అప్పుల్లోను ఆంధ్రప్రదేశ్ నెంబర్-1 స్థానంలో వుందని, జగనన్న కానీలల్లో అవినీతి ఎక్కువైందని, నిత్యావసరసరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని చివరికి క్వాటర్ బాటిల్ ధర కూడా పెంచేశాడని, ఇలాంటి జగన్ అవినీతి ప్రభుత్వ పాలనకు భరతం పట్టాలనే పాదయాత్ర మొదలు పెట్టానని

ఇక జగన్ పని అయిపోయిందని, జరిగిన ఎంఎల్‌సి ఎన్నికల్లోనే వీరి పతనం మొదలైందని బహిరంగసభలో లోకేష్ ప్రసంగం ఆద్యంతం జగన్‌పై వ్యంగ్యంగా విరుచుకుపడుతూ మనకు మన పార్టీ నాయకులకు జగన్ సంబంధించిన ఎమ్మెల్యేలు పెట్టిన ఇబ్బందులను వడ్డీతో చెల్లించే సమయం ఆసన్నమైందని ఎవరిని విడిచి పెట్టే పరిస్థితి లేదంటూ గట్టిగా హెచ్చరించారు. ఈ కార క్రమంలో పెద్దఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడంలో చంద్రబాబు సిద్ధహస్తుడు

## -పార్టీ మారినవారు తమ పదవులకు రాజీనామా చేసి మారాలి - నాడు జగన్మోహనరెడ్డి, ఎమ్మెల్యేలు రాజీనామా చేసి గెలిచిన విషయం గుర్తుంచుకోవాలి -ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి




**మంగళగిరి, మార్చి 27, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడంతో చంద్రబాబు సిద్ధహస్తుడని ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి (ఆర్కే) ధ్వజమెత్తారు. నగరంలోని మార్కెట్ యార్డు ఆవరణలో సోమవారం ఆర్కే విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ చరిత్రలో చంద్రబాబు లాంటి దిగజారుడు రాజకీయలు చేసే నాయకుడు మరొకరు లేరని విమర్శించారు. ఒ క పార్టీ గుర్తుపై గెలిచి వేరే పార్టీ మారాలనుకునే వారు కనీసం ఇంగితజ్ఞానం, నైతికత, విలువలు పాటించి వారు పొందిన పదవులకు రాజీనామా చేసి పార్టీ మారడం కనీస రాజకీయ దర్మం అన్నారు. నాడు జగన్మోహనరెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడిన సమయంలో తనతోపాటు తనవెంట వచ్చిన వారితో రాజీనామాలు చేసి మరలా ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారని గుర్తుంచుకోవాలన్నారు. సిఏ జగన్మోహనరెడ్డి రాజకీయాల్లో నైతికత, విలువలు పాటించబట్టే జనం జగన్ వెంట నడిచారన్నారు. వైసీపీ తరుపున గెలిచి పార్టీకి ద్రోహం చేసిన నలుగురు ఎమ్మెల్యేలు వెంటనే తమ పదవులకు రాజీనామా చేస్తే వారు ఎలాంటి ప్రలోభాలకు గురికాలేదనుకోవచ్చనని అలా కాకుండా రూ.కోట్లకు అమ్ముడు పోయి ప్రలోభాలకు లొంగిపోయి అర్థం లేని విమర్శలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. చంద్రబాబు రాజకీయాల్లో ఎంతగా దిగజారుతారనే దదానికి నిదర్శనం ఎలాంటి బలం లేని తెలంగణాలో ఎమ్మెల్సీని కొనుగోలు చేస్తూ పట్టుబడడమేనన్నారు. మంగళగిరిలో మూడు శాఖల మంత్రిగా ఉన్న కుమార్డు లోకేష్‌ను గెలిపించుకోలేని చంద్రబాబు తాను మరలా గెలిచి సీఎం అవుతాడనుకోవడం భ్రమేనని ప్రజలు సైతం గుర్తించారన్నారు. రాజధానిలో ఇన్‌సైడింగ్ ట్రేడింగ్‌తో కావాల్సిన వారికి కావాల్సినట్లు వేలాది ఎకరాలు రైతుల భూమిని కట్టబెట్టి కోట్ల రూపాయలు దోచుకున్న చంద్రబాబు ఆ డబ్బుతో ప్రజాప్రతినిధులను ప్రలోభాలకు గురిచేయడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు మీద నమ్మకం లేదు కాబట్టే రాజధానిలోని తాడికొండ, మంగళగిరి నియోజకవర్గాల్లో 2019లో వైసీపీ ఘన విజయం సాధించిందన్నారు. చంద్రబాబుకు 2024 ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, ఇవే చివరి ఎన్నికలను చంద్రబాబుతో టిడిపి నాయకులు గుర్తుంచుకుంటే మంచిదన్నారు.

# సీమలో రైల్వే డబ్లింగ్ మార్గాన్ని తనిఖీలు నిర్వహించిన భద్రత కమిషనర్

## తొలిసారిగా బేతంచెర్ల-మల్కాపురం - సెక్షన్‌లో 117 కి.మీ.లకు తాకిన వేగం



సీమలో పూర్తైన డబ్లింగ్ రైలు మార్గాన్ని తనిఖీలు నిర్వహిస్తున్న సిఆర్‌ఎస్ ప్రన్జీవ్ సక్సేనా

**గుంతకల్లు రైల్వే, మార్చి 27 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, గుంతకల్లు-డోన్-నంద్యాల సెక్షన్, నంద్యాల జిల్లాలోని బేతంచెర్ల-రంగాపురం-మల్కాపురం రైల్వే సెక్షన్‌లో రైళ్ల గరిష్ట వేగం 117కి.మీలకు చేరుకుని సరికొత్తరికార్డు నమోదు చేసింది. వివరాల్లోకి వెళితే.. గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గం 404 కిలోమీటర్ల డబ్లింగ్‌రైలు మార్గం ప్రాజెక్టును రైల్వే బోర్డు 2016-17 ఆర్థిక సంవత్సరంలో రూ.3,63 కోట్ల రూపాయలతో నిర్మించేందుకు మంజూరు చేసింది. ఇందులో భాగంగా ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ ప్రాజెక్టుకై రూ.364 కోట్ల రూపాయలను కేటాయించింది. రైల్వే నిర్మాణాల విభాగాలు సమిష్టి కృషి ఫలితంగా తాజాగా బేతంచెర్ల-రంగాపురం-మల్కాపురంరైల్వే స్టేషన్ల మధ్య 25.285 కిలోమీటర్ల బ్రాడ్ గేజీ డబ్లింగ్ రైలు మార్గాన్ని పూర్తి చేశారు. రైల్వే భద్రతా నిబంధనల మేరకు కేంద్ర పౌర విమానయాన శాఖకు చెందిన రైల్వే భద్రతా కమిషనర్ ప్రన్జీవ్ సక్సేనా, సంబంధిత జోనల్ ఉన్నతాధికారులు, గుంతకల్లు డిఆర్ఎం కె.వెంకట రమణారెడ్డి, అదనపు డిఆర్ఎం యు.సుధాకర్‌లతోపాటు డివిజన్‌కు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లతో కలిసి ఈ స్టేషన్ల మధ్య విస్తృతంగా పర్యటించి తనిఖీలు నిర్వహించారు. రైలు మార్గం పటిష్టత, బ్యాలెస్టు, లెవెల్ క్రాసింగ్‌లు, వంతెనలు, ఆర్‌యుబిలను స్వయంగా పరిశీలించి తగు సలహా సూచనలిచ్చారు. ఈ క్రమంలో నిర్వహించిన వేగ నిర్ధారణ పరీక్షలలో కనిష్ట వేగం 30 కిలోమీటర్ల నుంచి గరిష్ట వేగం 117 కిలోమీటర్లకు చేరుకుంది. దీంతో డబ్లింగ్ రైలు మార్గం పనుల నిర్వహణపై భద్రతా కమిషనర్ ప్రన్జీవ్ సక్సేనా సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నూతన డబ్లింగ్‌రైలు మార్గంపై రైళ్ల వేగాన్ని 30 కిలోమీటర్ల నుంచి చేపట్ట ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పర్యవేక్షిస్తూ వేగాన్ని దశల వారీగా గటలకు 50,80,100,110 కిలోమీటర్ల వరకు రైళ్లను నడిపేందుకు అనుమతులు, గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం శుభపరిణామం.

# ఆరోగ్యం అందరి హక్కు

## పద్మశ్రీ గ్రహీత డాక్టర్ ఖాదర్‌వలీ



**మంగళగిరి, మార్చి 27, ప్రభాతవార్త :** భవిష్యత్తులో తృణధాన్యాలే మానవులకు ఆహారంగా ఉండబోతునానయని ప్రముఖ ఆహార నిపుణులు పద్మశ్రీ డాక్టర్ ఖాదర్‌వలీ అన్నారు. సోమవారం ఉదయం కెఎల్ వర్సిటీలోని ఆర్ అండ్ డి హాల్లో నిర్వహించిన సదస్సులో ముఖ్యఅతిథులుగా హాజరైన డాక్టర్ ఖాదర్‌వలీ, వెంకటేశ్వరావులు. విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. ఫుడ్ టెక్నాలజీ, వ్యవసాయ, బయో టెక్నాలజీ, ఫార్మసీ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు ఆయా విభాగాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు పెద్దసంఖ్యలో పాల్గొని ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల గురించి తెలుసుకున్నారు. డాక్టర్ ఖాదర్ వలీ మాట్లాడుతూ ఆదునిక యుగంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు రకాల వ్యాధుల నివారణ గురించి అవగాహన కల్పించారు. మాంసాహారం, వరి, గోధుమల వినియోగాన్ని తగ్గించాలన్నారు. పాశ్చాత్య దేశాలవారు ప్రవేశపెట్టిన వరి, గోధుమల వినియోగం వలన ప్రజల అనారోగ్యం బారిన పడుతూన్నరెని ఆందోళన వ్యక్తంచేశారు. వరి, గోధుమలు ఆహారంగా తీసుకోవడ వలన ఒకేసారి శరీరంలోనికి గ్లూకోజ్ మోతాదుక మించి అధికంగా విడుదల అవడం వలన మన శరీరానికి హానీ జరుగుతుందన్నారు. వీలైనంతవరకు బియ్యం, గోదుమలను పాలను ప్రజలు వాడడం తగ్గించాలన్నారు. రానున కాలంలో మానవ మనుగడకు తృణధాన్యాలేనని స్పష్టం చేశారు. వ్యవసాయ విభాగ డైరెక్టర్ డాక్టర్ రత్నప్రసాద్ మాట్లాడుతూ భారతీయ ఆహారపు అలవాట్లలో జొన్నలు, రాగులు, అరికెలు పూర్వకాలం నుండి ఉన్నాయన్నారు. మానవుల ఆరోగ్యదృష్ట్యా వ్యవసాయంలో పలు మార్పులు చోటుచేసుకంటాయని అన్నారు. ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ ఖాదర్‌వలీ తృణ దాన్యాలపైన అనేక ప్రయోగాలు చేసినందుకు భారత ప్రభుత్వం తనకు పద్మశ్రీ అవార్డుతో గౌరవించిందని గుర్తుచేశారు. 2023ని మిల్లెట్ ఏడాదిగా ఐక్యరాజ్య సమితి ప్రకటించడం వెనుక డాక్టర్ ఖాదర్‌వలీ కృషి ఎంతో ఉందన్నారు. ఫుడ్ టెక్నాలజీ వ్యవసాయ విభాగాల విద్యార్థులు తమ ఆలోచనలను ఆ దిశగా మార్చుకోవాలన్నారు.

అనంతరం డాక్టర్ ఖాదర్‌వలీని కెఎల్ యూనివర్సిటీ అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలం ప్రొఫెసర్ ఉడాక్టర కెఎస్ జగన్నాథరావు, వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ, వ్యవసాయ విభాగ డైరెక్టర్ డాక్టర్ రత్నప్రసాద్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# 68వ, అఖిల భారత రైల్వే టెన్నిస్ ఛాంపియన్‌షిప్ విజేత గుంతకల్లు డివిజన్

## - విజేతలకు డిఆర్ఎం రమణారెడ్డి అభినందనలు



ఆల్ ఇండియా రైల్వే టెన్నిస్ చాంపియన్ షిప్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించిన డిసిఎం రాజేంద్ర ప్రసాద్, శ్రీనివాసరావులను అభినందిస్తున్న డిఆర్ఎం రమణారెడ్డి

**గుంతకల్లు రైల్వే, మార్చి 27 ప్రభాతవార్త:** అరవై ఎనిమిదవ ఆల్ ఇండియా రైల్వే వెటరన్స్ డబుల్ కేటగిరీ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ క్రీడా పోటీల్లో గుంతకల్లు రైల్వే డివిజన్ విన్నర్స్‌గా నిలిచి జయ పతాకాన్ని ఎగురవేసింది. దక్షిణ మధ్య రైల్వేజోనల్ ప్రధాన కేంద్రమైన సికింద్రాబాద్‌లోని రైల్వే క్రీడా మైదానంలో ఈ నెల 17 నుంచి 23 వరకు జరిగింది. 68వ, అఃల భారత రైల్వే వెటరన్స్ కేటగిరి టెన్నిస్ ఛాంపియన్‌షిప్ క్రీడా పోటీల్లో గుంతకల్లు రైల్వే డివిజన్‌లో డిసిఎంగా పని చేస్తున్న కె.రాజేంద్రప్రసాద్, విజయవాడలో సీనియర్ టెక్నీషియన్‌గా పని చేస్తున్న ఎ.నివాసరావుల జంట విజేతగా నిలిచి స్వర్ణ పతకాన్ని సాధించింది. అలాగే గుత్తి సి అండ్‌డబ్ల్యు డిపోలో సీనియర్ టెక్నీషియన్‌గా పని చేస్తున్న యస్ఎండి, ఇసక్, గుంతకల్లు మాజీ ట్రైన్ మేనేజర్‌గా పని చేసిన మునీర్ పాషాలు రన్నర్స్‌గా నిలిచారు. సోమవారం డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి, డివిజన్ స్పోర్ట్స్ అధికారి బి.ప్రశాంత్‌కుమార్‌లు మాట్లాడుతూ.. క్రీడలను, క్రీడాకారులను రైల్వే ఎంతో ప్రోత్సాహిస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకుని రాబోయే రోజుల్లో జరిగే ప్రతి క్రీడాపోటీల్లో, ఈవెంట్స్‌లలోను జయ పతకాన్ని ఎగురవేసి విజయాన్ని సాధించాలని పేర్కొంటూ విజేతలను ప్రశంసించారు.

# అనంత జిల్లాలో ఇద్దరు కీలక నేతలకు అరెస్టు వారెంట్

**అనంతపురం, మార్చి 27 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, హిందూపురం మాజీ ఎంపి నిమ్మల కిష్టప్పకు అరెస్టు వారెంట్ జారీ చేసినట్లు తెలుస్తోంది. 2019లో ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పరువు నష్టం కేసు వేశారు. పరువు నష్టం కేసులో వాయిదాలకు హాజరు కాకపోవడంతో విజయవాడ ప్రజా ప్రతినిధులను విచారణ చేసే కోర్టు అనంతపురం టూ టౌన్ పిఎస్, గోరంట్ల పోలీస్‌స్టేషన్‌కు అరెస్టు వారెంట్లను కోర్టు రెఫెర్ చేసింది.

# పోలవరం ప్రాజెక్టు ఎత్తు 47,72 మీటర్లు స్పష్టం చేసిన కేంద్రం



**విజయవాడ, మార్చి27, ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు ఎత్తుపై కేంద్రం కీలక ప్రకటన చేసింది. పోలవరం ఎత్తు 45,72 మీటర్లని కేంద్రం స్పష్టం చేసింది. ఎత్తు తగ్గింపుపై రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ప్రతిపాదన చేయలేదని తెల్చిచెప్పింది. పోలవంం ఎత్తుపై అనుమానాలను వ్యక్తం చేస్తూ రాజ్యసభలో తెలుగుదేశం ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ సహయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు లిఃత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. 198 నాటి గోదావరి ట్రిబున్యల్ అవార్డును అనుసరించి పూర్తి రిజర్వాయర్ ఎత్తు 45,72 మీటర్లు అని కేంద్రమంత్రి పేర్కొన్నారు. పోలవరం ఎత్తు తగ్గింపుపై తమ వద్ద ఎటువంటి సమాచారం లేదని కేంద్రమంత్రి తెలిపారు. ప్రాజెక్టు ఎత్తు తగ్గించే అవకాశం లేదని వివరించారు. ఇటీవల సామాజిక, ప్రచురణ, ప్రసార మాధ్యమాల్లో పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గిస్తున్నట్లు కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. కేంద్ర జలశకి శాఖే పోలవరం ప్రాజెక్టు ఎత్తు ప్రస్తుతానికి 41.2మీటర్లు మాత్రమే ఉంటుందని ప్రకటించినట్లు సమాచారం తెలిపినట్లు కథనాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో ఆ కథనాలకు భిన్నంగా పోలవరం ఎత్తు తగ్గి ంచే అవకాశం లేనేలేదని కేంద్రం పార్లమెంటు సాక్షిగా వెల్లడించింది. దీంతో పోలవరం ప్రాజెక్టు ఎత్తుపై అనుమానాలకు కేంద్రం వివరణ ఇచ్చినట్లయింది. ప్రాజెక్టు ఎత్తు తగ్గించే అవకాశం లేదని స్పష్టమైంది.

# ఆలయాల పవిత్రతకు భంగం కల్గించవద్దు అన్ని ఏర్పాట్లతోనే తొలగించాం

## ఎమ్మెల్యే అసెంబ్లీలో ఉంటే విమర్శలా - ధర్మకర్తల మండలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దర్మకర్తల మండలి

**శ్రీకాళహస్తి, మార్చి 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం పవిత్రమైన ఆలయం ఇక్కడ పూజా విధానాలు, ఆగమశాస్త్రం ప్రకారం జరుగుతాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న పురాతన ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణాన్ని దేవాదాయశాఖ స్థపతి ఆదేశాలతో చేపట్టినట్లు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో సభ్యులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోవివరణ ఇచ్చారు. ఈ ఆలయానికి సంబందించి పలు అంశాలను, ఏకపక్షనిర్ణయాలపై తెలుగుదేశం నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి శివమెత్తారు. తీవ్ర ఆరోపణలు చేసారు. ప్రతిపక్షాలకు ఆహ్వానించక తమ ఇష్టారాజ్యంగా తమ తాబేదారులుగా మారిన అధికార గణం పర్యవేక్షణలో ఆలయం తొలగించటం అలాగే విగ్రహం కింద ఏం ఉన్నాయో ఏమో అనే అనుమానాలు వ్యక్తం చేసారు. ఈ ఆరోపణలపై వైకాపా వర్గాలు భగ్గుమంటున్నాయి. దేశం ఆరోపణలపై శివమెత్తారు. అన్ని ముందుజాగ్రత్త చర్యలతో . .. వరదరాజస్వామి ఆలయ జీర్ణోద్ధారణ తదితర అంశాలకు సంబంధించి అంజూరుశ్రీనివాసులు సారధ్యంలోధర్మకర్తల మండలి సభ్యులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయం అనుబంధ ఆలయాల పవిత్రను దెబ్బతీసే విధంగా అసత్య ఆరోపణలు చేస్తూరాజకీయం చేయటం తగదని హెచ్చరించారు. ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలపై బురదచల్లె కుహోనా రాజకీయాలకు స్వస్తి చెప్పాలన్నారు. ఈ అంశంలో శాసనసభ్యునిపై అసత్య ఆరోపణలు చేయటం తగదన్నారు. వారి వద్ద ఆదారాలుంటే శ్రీకాళహస్తీశ్వరాలయం లేదా కాణిపాకం వద్ద ప్రమాణానికి సిద్దమా? అని ఛాలెంజ్ విసిరారు. భగవంతుని సేవలో ధర్మకర్తల మండలి నడుచుకుంటుందని నీతి నిజాయితిగా అభివృద్ధి కార్యక్రమాలకుశ్రీకారంచుట్టామన్నారు. తాము చేపట్టే ప్రతి పనికి పారదర్శకత ఉంది. తాము వెచ్చిస్తున్న ప్రతిపైసాకు జవాబుదారం తనం ఉందన్నారు. శ్రీకాళహస్తి పరువుల తీయవద్దని దేశం నాయకునికి హెచ్చరిస్తున్నామన్నారు. బొజ్జల సుధీర్‌రెడ్డి ప్రజల దృష్టిని మార్చుకొని తమకు అనుకూలంగా మలచుకొనుటకు అధికార పార్టీపై లేని పోని నిందలు మోపుతున్నారని వారి ఎత్తుగడలు ఇక్కడి ప్రజలు సాగనివ్వరన్నారు. ప్రసన్న వరదరాజస్వామి ఆలయ విగ్రహం కింద ఎన్ని నాణ్యాలు లభించాయని? వాటిలో ఎంఎల్‌ఏ కొన్ని తీసుకెళ్ళి హైదరాబాదులో అమ్ముకోవటానికి ప్రయత్నిస్తున్నారంటూ ఆరోపణలు చేయటాన్ని ధర్మకర్తల మండలి ఖండించింది. ఇక్కడి పునర్నిర్మాణం పనులు స్థపతి ఆదేశాలతోనే చేపట్టినట్లు వివరించారు. మూలవిరాట్ తొలగింపుకు సంబంధించి ఈ నెల 13న చేపట్టనున్నట్లు విస్తృత ప్రచారం చేశామని అన్ని రాజకీయ పార్టీలకు, మఠాధిపతులకు, ధార్మిక సంస్థలకు సమాచారం ఇచ్చామన్నారు. 17న భక్తులు, పురప్రముఖుల సమక్షంలో ధర్మకర్తల మండలి అధికారుల సాక్షిగా పంచనామా చేసామన్నారు. సిసి కెమెరాలతో చిత్రీకరించామన్నారు. తెలుగుదేశం నాయకులకు ఏదైనా సందేహాలుంటే దేవస్థానం వద్దకు వచ్చి పరిశీలించుకోవచ్చునని ఛాలెంజ్ విసిరారు. ఇక ఈ కార్యక్రమాలు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పర్యవేక్షణలో జరిగినట్లు ఆరోపించారు. కానీ ఆ రోజు ఎంఎల్‌ఏ అసెంబ్లీ సమావేశాల్లో ఉన్నారటానికి సాక్షాలున్నాయన్నారు. తాము పారదర్శకతతో పనులు చేస్తున్నామని వరదరాజస్వామి ఆలయంలోని మూల విరాట్టును తొలగించిన సందర్భంగా తీసిన సిసి ఫుటేజిలు, పంచనామా కావాలంటే ఇస్తామన్నారు. తన వద్ద ఆధారాలున్నాయని ప్రకటించిన బొజ్జల సుదీర్‌రెడ్డి ఆధారాలను ఆలయంలోని గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ప్రమాణం చేయగలరా?అని ఛాలెంజ్ విసిరారు. పస్తులు ఉండటానికి అయినా సిద్ధమే కాని దేవుని సొత్తు రూపాయి తినే బతుకులు తమవి కాదని అంజూరు శ్రీనివాసులు స్పష్టం చేసారు. శ్రీకాళహస్తి వాసిగా ఈ ప్రాంతం పరువు ప్రతిష్టలను కాపాడాల్సిన బొజ్జల సుధీర్‌రెడ్డి పరువు తీసేలా వ్యవహారించటం తగదన్నారు. శాసనసభ్యుడు పది మందికి దాన ధర్మాలు చేయటమే తప్ప దేవుని సొత్తును అపహారించాల్సిన దుస్తితిలో లేదని వివరించారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మార్చి 27 ప్రభాతవార్త:** ఏప్రిల్ నెలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక యశోదనగర్‌లోని సిపిఎం కార్యాలయంలో నగర కార్యదర్శి టి.సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నష్టాలలో ఉన్న అదానీని గట్టెంక్కించడానికి సహజ వనరులను అప్పనంగా అప్పగిస్తూ, దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలపై భారాలు పడే బడ్జెట్ అని, అనేక పథకాలకు నిధులు కోత విధించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో కొట్టుమిట్టాడుతోందని, ఉద్యోగులకు సైతం ప్రతి నెలా జీతాలు సక్రమంగా ఇవ్వలేని స్థితిలో ఉండటం శోచనీయమన్నారు.

# పోలవరం ముంపుపై దాఖలైన పిటిషన్లపై విచారణను మూడు నెలల పాటు వాయిదా వేయండి

## - సుప్రీం కోర్టుకు కేంద్రం వినతి

**విజయవాడ, మార్చి27, ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ముంపుపై దాఖలైన పిటిషన్లపై విచారణను మూడు నెలల పాటు వాయిదా వేయాలని సుప్రీం కోర్టును కేంద్ర ప్రభుత్వం కోరింది. ఆ మేరకు వినతి పత్రాన్ని సోమవారం సుప్రీం కోర్టుకు సమర్పించింది. పోలవరం ప్రాజెక్టు వల్ల వరద ముంపు తలెత్తున్నందున దానికి పరిష్కార మార్గాలను చూపాలని ఒడిశా, ఛత్తీస్‌గఢ్ తెలంగాణా ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లు మరోసారి విచారణకు రానున్న క్రమంలో కేంద్రం సుప్రీం కోర్టుకు లేఖ రాసింది. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా సమాచారం, వాస్తవ పరిస్థితుల విశ్లేషణపై నివేదికను రూపొందించే దిశలో చర్యలు చేపట్టినట్లు కేంద్ర ప్రభుత్వం తన వినతి పత్రంలో అత్యున్నత న్యాయస్థానానికి వివరించింది, ఇందుకు సంబంధించి తుది నివేదికను అందించడానికిఇ కొంత సమయం పడుతుందని తెలిపింది. ఆ దిశలో మూడు నెలల వరకు పిటిషన్లపై విచారణ వాయిదా వేయాలని కోరినట్లు కేంద్రం అభ్యర్థించింది. ముఖ్యమంత్రులు, కేంద్ర జలశక్తి శాఖా మంత్రి సంయుక్త సమావేశం ఇంకా సంప్రదింపుల స్థాయిలోనే ఉందని సుప్రీం కోర్టుకు కేంద్రం తెలిపింది. పొరుగు రాష్ట్రాల్లో ముంపుపై కేంద్రం జోక్యం చేసుకోవాలని, భాగస్వాములతో సమావేశాలు నిర్వహించాలని గత ఏడాది సెప్టెంబర్ 6న సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అవసరాన్ని బట్టి ప్రాజెక్టు ప్రభావిత రాష్ట్రాల సీఎంలు కూర్చుని మిగిలిపోయిన సమస్యలు పరిష్కరించుకోవాలని సుప్రీం కోర్టు సూచించింది.

# నాసిరకం గన్నీ సంచులతో లెవీ బియ్యం తిరస్కరిస్తున్న ఎఫ్‌సిఐ

**హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త:** గన్నీ సంచులు నాసిరకంగా ఉన్నాయనే కారణంతో లెవీ బియ్యాన్ని భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) తిరస్కరిస్తోంది. గన్నీ సంచులు గట్టిగా లేకుండా పేలికల్లా ఉంటూ నాసిరకంగా ఉన్నాయని అందువల్ల లెవీగా పంపిన బియ్యం లీకవుతున్నాయని ఎఫ్‌సిఐ తిప్పి పంపుతోంది. ఇలా తెలంగాణ వ్యాప్తంగా గిడ్డంగులకు వచ్చిన వేలాది టన్నుల బియ్యం బస్తాలు వెనక్కి వస్తున్నాయని మిల్లర్లు చెబుతున్నారు. ఇటీవల హన్మకొండ, జనగామ జిల్లాలకు సరఫరా చేసిన గన్నీ సంచుల్లో 90 శాతం నాసిరకం ఉండ టంతో ఆ బియ్యం బస్తాను కాజీపేట్ ఎఫ్‌సిఐలో తిరస్కరించారు.

## 23వ వార్డులో పల్లెనిద్ర కార్యక్రమం



**సత్తెనపల్లి, మార్చి 27 ప్రభాతవార్త :** పట్టణంలోని 23వ వార్డులో పట్టణ సి.ఐ.శోభన్‌బాబు పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వార్డులోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా కలిసిమెలిసి జీవించాలని ఆయన సూచించారు. అలాగే వార్డులోని ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్డులోని సచివాలయంలో ఆయన బస చేశారు.

## రూపెనగుంట్లలో పంట నష్టం నమోదు

**నకరికల్లు, మార్చి 27 ప్రభాతవార్త :** మండలంలోని రూపెనగుంట్ల గ్రామంలో పంటనష్టం నమోదు ప్రక్రియను సోమవారం నిర్వహించారు. ఇటీవల కురిసిన గాలివానకు పడిపోయిన మొక్కజొన్న పంట పొలాలను 33 శాతం దాటితే అందుకు నష్టపరిహారం అందించే విధంగా వివరాలు నమోదు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పంటలు నష్టపోయిన రైతులందరూ రైతు భరోసా కేంద్రంలో ఉన్న సిబ్బందికి వివరాలు తెలియజేయాలన్నారు. ఈ నెల 30వతేదీలోపు ఈ కార్యక్రమం జరగాలని వ్యవసాయ అధికారి కె.దేవదాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఇఓ కె.హనుమంతరావు, పి.ఎస్.అబ్దుల్, విఆర్ఓ రామకృష్ణ పాల్గొన్నారు.

## బహిరంగ వేలంపాట 28కి వాయిదా

**నరసరావుపేట, మార్చి 27 ప్రభాతవార్త :** పట్టణంలోని సంత్రీ మార్కెట్‌కు సంబంధించిన బహిరంగ వేలంపాట మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ఇన్‌చార్జి కమిషనర్ డి.శ్రీనివాసరావు తెలియజేశారు. సోమవారం కార్యాలయ ఆవరణలో సంత్రీ మార్కెట్‌కు బహిరంగ వేలంపాటను ఏర్పాటు చేశారు. 2023-2024 ఆర్థిక సంవత్సరానికి 23వతేదీన బహిరంగ వేలం పాట జరిగిందన్నారు. సోమవారం నిర్వహించినప్పటికీ ఎవరూ పాటలో పాల్గొనలేదని ఈ సందర్భంగా ఇన్‌చార్జి కమిషనర్ డి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## కార్పొరేషన్ రుణాల సబ్సిడీ నగదును ఎకౌంట్‌లలో జమ చేయాలి

**నరసరావుపేట టౌన్, మార్చి 27 ప్రభాతవార్త :** ఎస్సీ కార్పొరేషన్ రుణాల తాలూకా ప్రభుత్వ సబ్సిడీ నగదును లబ్దిదారుల ఎకౌంట్‌లలో జమ చేయాలని ఎమ్మార్పీయస్ జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య కోరారు. ఈ మేరకు కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్సీలకు సంబంధించి ప్రభుత్వంతో మాట్లాడి సబ్సిడీ బిల్లు అందే విధంగా చూస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారని మీరయ్య తెలిపారు. 2019లో ఈ పథకాలకు సంబంధించి నగదు రావాల్సి ఉందన్నారు. ఎస్సీలలోని 59 ఉప కులాలకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.రమేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో హుండీ లెక్కింపు



**నరసరావుపేట, మార్చి 27 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో హుండీ లెక్కింపులను ఆలయ ఈఓ టి.సుధాకరరెడ్డి పర్యవేక్షణలో సోమవారం లెక్కించారు. ఆలయానికి రూ.7 లక్షల 41 వెయ్యి 461లు ఆదాయం వచ్చిందని ఆయన తెలియజేశారు. 50 రోజులకు గాను ఆదాయం లభించిందన్నారు. హుండీల ద్వారా రూ.5 లక్షల 74వేల 110లు, అన్నదానానికి రూ.లక్షా 67 వేల 351లు ఆదాయం వచ్చిందన్నారు. లెక్కింపుల కార్యక్రమంలో అధికారులు పుణ్యాల వెంకటరెడ్డి, ఆర్.వెంకటేశ్వరరావు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారని ఆలయ అధికారి టి.సుధాకరరెడ్డి తెలియజేశారు.

## ముస్లింలకు మేలు చేసింది వైఎస్సార్ కుటుంబం

**నరసరావుపేట టౌన్, మార్చి 27 ప్రభాతవార్త :** ముస్లిం సోదరులకు వారి సంక్షేమానికి పెద్దపీట వేసి వారికి అండగా నిలిచింది అప్పటి దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి కుటుంబమని మైనార్టీ నాయకులు అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నాయకులు షేక్.ఖాజావలి, షేక్.ఖాదర్‌బాషా, షేక్.ఆలీం బాయ్, షేక్.ఖాజా, షేక్.సున్నీ, కరిముల్లా, సయ్యద్ ఖాదర్‌బాషా తదితరులు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నరసరావుపేట నియోజకవర్గంలో ముస్లింలను తన సొంత కుటుంబసభ్యులుగా భావించి వారికి పదవులను, రాజకీయ స్థానాలను, ఆర్థిక ప్రోత్సాహాన్ని వివిధ రూపాలలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అందిస్తున్నారని వారు తెలిపారు. అదే విధంగా బస్టాండ్ వద్ద మసీదును నూతనంగా నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా షాలేంనగర్ వద్ద ఉన్న మసీదుకు లక్షల రూపాయల సొంత నిధులను ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అందించారని తెలిపారు. దీంతో పాటు ఆరామక్షేత్రాన్ని మైనార్టీలకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన ముస్లిం కుటుంబాలకు సైతం ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించిన ఘనత తమ పార్టీదేనన్నారు. అదే విధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్నో పథకాల ద్వారా ముస్లింలు అత్యధికంగా లాభపడుతున్నారని తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నాలుగు ఎమ్మెల్యే పదవులను, నాలుగు ఎమ్మెల్సీ పదవులను ఇవ్వడం జరిగిందన్నారు. ఏకంగా ఉప ముఖ్యమంత్రి పదవిని సైతం మైనార్టీలకు ఇచ్చారని ఈ సందర్భంగా ముస్లిం నాయకులు తెలియజేశారు.



## దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలి

**నరసరావుపేట, మార్చి 27 ప్రభాతవార్త :** దెబ్బతిన్న పంట పొలాలకు నష్టపరిహారం అందించాలని, అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌ను టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు. స్పందన కార్యక్రమంలో ఈ మేరకు ఆయన వినతిపత్రాన్ని అందజేశారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద బలవంతంగా తొలగించిన వ్యాపారులకు ముద్ర లోన్లు, తోపుడు బండ్లు అందించాలన్నారు. అదే విధంగా అకాల వర్షాలతో చేతికి వచ్చిన పంటలు పూర్తిగా రైతులు నష్టపోయారని తెలిపారు. వారికి నష్టపరిహారం ఇవ్వాలన్నారు. అయితే అధికారులు నష్టాన్ని అంచనా వేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. ఒక్కొక్క ఎకరాకు రైతులు రూ.40 వేలకు పైగా పెట్టుబడులు పెట్టారని తెలిపారు. అదే విధంగా అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్నవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. వడ్లమూడివారిపాలెం గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వుతున్నారన్నారు. తుంగపాడు, ములకలూరు, కోటప్పకొండలలో అక్రమ మైనింగ్ జరుగుతుందని చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా ప్రతిపక్ష నాయకులను కలెక్టర్ శివశంకర్ ఎంతో గౌరవిస్తున్నారని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, రమేష్, కార్యకర్తలు ఉన్నారు.



## రైతులను ఆదుకోవడంలో పెద్ద మనస్సుతో వ్యవహరించండి

### : ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, మార్చి 27 ప్రభాతవార్త :**
అకాల వర్షాలకు పంటలను కోల్పోయిన రైతులను ఆదుకోవడంలో పెద్ద మనస్సుతో వ్యవహరించాలని, రైతులకు ఎంత చేసినా తక్కువేనని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలోని అకాల వర్షాలకు జరిగిన పంట నష్టంపై స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి హాజరయ్యారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళి, హార్టి కల్చరల్ అధికారి బెన్నీ, తహశీల్దార్ ఆర్.వి.రమణానాయక్, ఏడిఏ మస్తానమ్మ, అధికారులు నవీన్, నరేంద్రబాబు, బ్రహ్మయ్య, గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతులను ఆదుకోవడంలో అధికారులు పెద్ద మనస్సుతో ఉండాలన్నారు. ఈక్రాప్ చేయనటువంటి పంట పొలాలతో పాటు ఈక్రాప్ పరిధిలోకి రానటువంటి రైతులను ఆదుకునే ప్రయత్నం చేయాలన్నారు. రొంపిచర్ల మండలంలో వెయ్యి ఎకరాల వరకు, నరసరావుపేట మండలంలో 300 ఎకరాలకు పైగా అరటి, మిర్చి, వరి, మొక్కజొన్న తదితర పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. అకాల వర్షాలతో మరో 10-15 రోజుల్లో చేతికి వచ్చే పంటలను రైతులు తమ కళ్ళ ముందే కోల్పోయారన్నారు. ఎకరాకు రూ.20 వేల నుండి రూ.లక్షకు పైగా రైతులు నష్టపోయారని పేర్కొన్నారు. మరో వారం పది రోజుల్లో పూర్తిస్థాయిలో నివేదికలను తీసుకోవాలన్నారు. హార్టి కల్చర్, వ్యవసాయశాఖ అధికారులు, ఆర్బీకే సిబ్బంది, విఆర్ఓలు, విఆర్ఏలు క్షేత్రస్థాయిలో పంట నష్టం వివరాలు సేకరించే సమయంలో రైతుల పట్ల పెద్ద మనస్సుతో వ్యవహరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి సూచించారు.



## ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

**నరసరావుపేట, మార్చి 27 ప్రభాతవార్త :**
ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలను ఏపి సోర్స్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. బిఫార్మసీ, ఫార్మా-డి చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగ ఎంపికలు జరిగాయని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రసాదరావు తెలిపారు. వివిధ కళాశాలల నుండి 150 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. సంస్థ ప్రతినిధులు రియాజ్, రిత్విక్, ఆర్.యజ్ఞేశ్వరరావు, లక్ష్మణ్, ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ వి.సత్యనారాయణ పాల్గొన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎంఆర్ శేషగిరిరావు మాట్లాడుతూ 50 మంది ట్రైనీ, మెడికల్, కోడర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను చైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు అభినందించారు.

## పట్టాభిరామస్వామి దేవాలయంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

**నరసరావుపేట టౌన్, మార్చి 27 ప్రభాతవార్త :** పట్టణంలోని పట్టాభిరామస్వామి దేవస్థానంలో సోమవారం వైభవంగా సీతారాముల స్వామి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. దేవస్థానం ధర్మకర్త, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా - అనురాధ దంపతులు ప్రత్యేక పూజలను ప్రారంభిం చారు. విఘ్నేశ్వర స్వామి పూజను నిర్వహించారు. ఉత్సవమూర్తులకు తిరుమం జనం నవకలశస్నపనం నిర్వ హించారు. సీతారామ లక్ష్మణస్వాముల ఉత్సవమూర్తులను ఆకర్షణీయంగా అలంకరించారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మకర్త సుబ్బరాయగుప్తా మాట్లాడుతూ ఈ నెల 27,28,29 తేదీలలో ప్రత్యేక పూజలు, స్వామివారికి నిత్య కైంకర్యాలు జరుగుతాయన్నారు. 30వతేదీన కళ్యాణ మండపంలో సీతారామస్వాముల కళ్యాణోత్సవం వైభవంగా జరుగుతుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని కనులారా దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు.



## పశువుల కన్నా హీనంగా ఎమ్మెల్యేలను చంద్రబాబు కొనుగోలు చేశారు

### : ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, మార్చి 27 ప్రభాతవార్త :** పశువుల కన్నా హీనంగా ఎమ్మెల్యేలను టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు కొనుగోలు చేశారని, చంద్రబాబు చాతుర్యం, సీనియార్టి, చక్రం తిప్పడం అంటే ఇదేనని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణలో ఓటుకు నోటు కేసులో పారిపోయి వచ్చిన చంద్రబాబు తిరిగి అదే కథ, స్క్రిప్ట్, దర్శకత్వంతో వైకాపా ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రజాస్వామ్యాన్ని కూని చేశారన్నారు. ఇదే తన విజన్‌గా, విజయంగా ఎల్లో మీడియా డప్పు కొట్టుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రలోభాలకు గురైన ఎమ్మెల్యేలను ప్రజలు ఎంతమాత్రం క్షమించరన్నారు. చంద్రబాబుతో పాటు వైకాపా బహిష్కరించిన ఎమ్మెల్యేలకు తగిన బుద్ధిని ఎన్నికల్లో చెప్తారని ఆయన అన్నారు. చంద్రబాబు నీచ రాజకీయాలను ప్రజలు ఛీదరించుకుంటున్నారన్నారు. సిఎం వై.ఎస్.జగన్‌కు ద్రోహం చేసిన ఎమ్మెల్యేలు బాగుపడరని, ప్రజా కోర్టులోనూ, దేవుని ముందు వారికి శిక్ష పడుతుందన్నారు. ఎమ్మెల్సీ ఓటింగ్‌కు వెళ్ళే ముందు సైతం స్పష్టంగా సీటు ఇవ్వలేనని అందుకు బదులుగా మంచి స్థానాన్ని, పదవిని కల్పిస్తానని ధైర్యంగా విలువలతో కూడిన రాజకీయంతో సిఎం జగన్ చెప్పడం జరిగిందన్నారు. మరో వైపు మోసపు వాగ్ధానాలు, కుట్రతో డబ్బు కొనుగోళ్ళతో చంద్రబాబు నయవంచన రాజకీయాలు చేశారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు.



## ఏఎంరెడ్డి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఫ్లాష్‌మాబ్

**నరసరావుపేట, మార్చి 27 ప్రభాతవార్త :** ఏఎంరెడ్డి విద్యాసంస్థల ఆధ్వర్యంలో సోమవారం ఫ్లాష్‌మాబ్‌ను నిర్వహించారు. విద్యాసంస్థల ఫెస్ట్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని మోర్ సెంటర్‌లో నిర్వహించారు. ఇంజనీరింగ్, ఫార్మసీ, డిప్లమో చదువుతున్న విద్యార్థులు వివిధ సినిమా పాటలకు డ్యాన్స్ చేసి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్స్ డాక్టర్ భార్గవభూషణ్, డాక్టర్ జయకృష్ణ, కె.కృష్ణారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.



## మస్తాన్‌రెడ్డి మృతి బాధాకరం : ఎమ్మెల్యేలు

**రొంపిచర్ల, మార్చి 27 ప్రభాతవార్త :** రొంపిచర్ల మండల వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కల్లి చిన్నమస్తాన్‌రెడ్డి మృతి బాధాకరమని ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసు మహేష్‌రెడ్డిలు అన్నారు. ఆయన భౌతికకాయాన్ని పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, చపారపు గోపాల్‌రెడ్డి తదితరులతో కలిసి సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన అంతిమయాత్రలో స్వయంగా ట్రాక్టర్ నడిపి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఆదర్శ రైతుగా, రాజకీయ నాయకునిగా ఆయన సేవలను మండల ప్రజలు ఎల్లప్పుడు గుర్తుంచుకుంటారని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు.

## గురుకుల పాఠశాలకు ఫ్యాన్‌లు బహుకరణ

**అద్దంకి , మార్చి, 27 ప్రభాతవార్త :** అద్దంకిలోని ఎస్‌బిఐ కాలనీలో వున్న ఏపి ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలకు అద్దంకి పట్టణానికి చెందిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, అద్దంకి పట్టణ తెలుగుదేశం పార్టీ అద్యక్షులు, రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ సభ్యులు చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు 5 సీలింగ్ ఫ్యాన్‌లను బహుకరించారు. అదే విధంగా 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో ఉపయోగపడే విధంగా జామెట్రీ బాక్స్‌లు, రైటింగ్ ప్యాడ్స్‌ను కూడ శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సింగరకొండ అధ్యక్ష, కార్యదర్శి, ట్రెజరర్ సందిరెడ్డి శ్రీనివాసరావు, చిన్ని మురళీ కృష్ణ, తమ్మన శ్రీనివాసరావు, పాఠశాల ప్రిన్సిపాల్ పురుషోత్తం, ఉపాధ్యాయులు సురేష్, నర్రా శ్రీలక్ష్మి, ఉబ్బా దేవపాలన, చుండూరి మురళీ సుధాకర్, చప్పిడి వీరయ్య, తదితరులు హాజరై దాత చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావును దుశ్శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఇందుకు సహకరించిన చిన్ని హనుమా కూడ వీరు అభినందనలు తెలియజేశారు.



## అవార్డు గ్రహీత మహాలక్ష్మికి కలెక్టర్ అభినందన



**నరసరావుపేట, మార్చి 27 ప్రభాతవార్త :** కేంద్ర తెలుగు సాహిత్య అకాడమీ సభ్యులు డాక్టర్ భారతీ ఆధ్వర్యంలో నంది పురస్కారాన్ని అందుకున్న మహిళా ఫోటోగ్రాఫర్ కారచోల మహాలక్ష్మిని సోమవారం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగంలో నంది అవార్డును గెలుచుకోవడం మహిళా లోకానికి ఆదర్శంగా నిలిచారన్నారు. అదే విధంగా ఉగాది పర్వదినం సందర్భంగా ఈ అవార్డు రావడం కూడా అభినందనీయమని కలెక్టర్ శివశంకర్ తెలియజేశారు. తనకు అభినందనలు తెలిపిన కలెక్టర్ శివశంకర్‌కు మహాలక్ష్మి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## రాజస్థాన్ ప్రభుత్వ మెడికల్ జీవోపై ఐఎంఏ ఆగ్రహం

**నరసరావుపేట, మార్చి 27 ప్రభాతవార్త :** రాజస్థాన్ ప్రభుత్వం తెచ్చిన నూతన మెడికల్ జీవోపై ఐఎంఏ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నరసరావుపేట ఐఎంఏ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రామలింగారెడ్డి, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు డాక్టర్ కొండపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి, డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి, డాక్టర్ రాజేంద్రనాథ్‌రెడ్డి, డాక్టర్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ నాగోతు ప్రకాష్, డాక్టర్ పువ్వాడ సూర్యనారాయణ, డాక్టర్ వివేకానందరెడ్డి, డాక్టర్ పోపూరి గోపాలకృష్ణమూర్తి, డాక్టర్ రమారాణి, డాక్టర్ బొల్లు సాయిరాం, డాక్టర్ నంద్యాల రామ్‌ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొని తమ నిరసనను తెలియజేశారు. రాజస్థాన్ ప్రభుత్వ జీవోకు వ్యతిరేకంగా బ్లాక్ డే అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైట్ టూ హెల్త్‌కు వైద్యులందరూ అనుకూలమన్నారు. రాజ్యాంగం ప్రతి మనిషికి ఆరోగ్యాన్ని హక్కుగా ఇవ్వడం జరిగిందన్నారు. అయితే రాజస్థాన్‌లో మెడికల్ జీవో దుర్మార్గంగా ఉందన్నారు. అత్యవసర పరిస్థితులలో మెడికల్ విభాగాలకు సంబంధం లేకుండా ఏ హాస్పటల్‌లోనైనా రోగి చేరవచ్చని జీవోలో ఉందన్నారు. అంతేకాకుండా సదరు హాస్పటల్‌లో రోగికి సంబంధించిన వైద్య విభాగం లేకుంటే హాస్పటల్ యాజమాన్యం తమ ఖర్చులతో అవసరమైన హాస్పటల్‌కు తరలించాలనే నిబంధన దారుణంగా ఉందన్నారు. ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పుకొని హాస్పటల్స్‌పై ఆ భారాన్ని మోపేందుకు ప్రయత్నించడం శోచనీయమన్నారు. రోగి వైద్యసేవలపై బిల్లు చెల్లింపులు సైతం ఏ విధంగా ఉంటాయో తెలియకుండా ప్రైవేట్ ప్రాక్టీస్‌పై కత్తి పెట్టడం అన్యాయమన్నారు. అంతేగాక ఆసుపత్రుల నిర్వహణ, వైద్యసేవల పర్యవేక్షణపై స్థానిక రాజకీయ నాయకులతో కమిటిని ఏర్పాటు చేసి క్రమశిక్షణా చర్యలు కమిటీ తీసుకునే విధంగా జీవో లో పేర్కొనడం ప్రమాదకరమన్నారు. హాస్పటల్స్‌కు, వైద్యులకు ఇది గొడ్డలి పెట్టు అన్నారు. ఇండియన్ మెడికల్ కౌన్సిల్‌తో పాటు కనీసం వైద్యుల సూచనలు, సలహాలు తీసుకోకుండా, చర్చ లేకుండా బిల్లు తీసుకురావడం దారుణంగా ఉందని ఐఎంఏ నాయకులు పేర్కొన్నారు.



## ఆరోగ్యం అందరి జన్మహక్కు ...

### పద్మశ్రీ గ్రహీత డాక్టర్ ఖాదర్‌వలీ

**మంగళగిరి, మార్చి 27, ప్రభాతవార్త :** భవిష్యత్తులో తృణధానా ్యలే మానవులకు ఆహారంగా ఉండబోతునానయని ప్రముఖ ఆహార నిపుణులు పద్మశ్రీ డాక్టర్ ఖాదర్‌వలీ అన్నారు.సోమవారం ఉదయం కెఎల్ వర్సిటీలోని ఆర్ అండ్ డి హాల్లో నిర్వహించిన సదస్సులో ముఖ్యఅతిధులుగా హాజరైన డాక్టర్ ఖాదర్‌వలీ,వెంకటేశ్వరావులు. విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు.ఫుడ్ టెక్నాలజీ,వ్యవసాయ,బయో టెక్నాలజీ,ఫార్మసీ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన సదసు ్సకు ఆయా విభాగాలకు చెందిన విద్యార్థులు,అధ్యాపకులు పెద్దసంఖ్యలో పాలొ ్గని ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల గురించి తెలుసుకున్నారు.డాక్టర్ ఖాదర్ వలీ మాట్లాడుతూ ఆదునిక యుగంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు రకాల వ్యాధుల నివారణ గురించి అవగాహన కల్పించారు.మాంసాహారం,వరి,గోధుమల వినియోగాన్ని తగ్గించాలన్నారు.పాశ్చాత్య దేశాలవారు ప్రవేశపెట్టిన వరి,గోధుమల వినియోగం వలన ప్రజల అనారోగ్యం బారిన పడుతూన్నరెని ఆందోళన వ్యక్తంచేశారు.వరి,గోధుమలు ఆహారంగా తీసుకోవడ వలన ఒకేసారి శరీరంలోనికి గ్లూకోజ్ మోతాదుక మించి అధికంగా విడుదల అవడం వలన మన శరీరానికి హానీ జరుగుతుందన్నారు.వీలైనంతవరకు బియ్యం,గోదుమలను పాలను ప్రజలు వాడడం తగ్గించాలన్నారు.రానున కాలంలో మానవ మనుగడకు తృణధాన్యాలేనని స్పష్టం చేశారు.వ్యవసాయ విభాగ డైరెక్టర్ డాక్టర్ రత్నప్రసాద్ మాట్లాడుతూ భారతీయ ఆహారపు అలవాట్లలో జొన్నలు,రాగులు,అరికెలు పూర్వకాలం నుండి ఉన్నాయన్నారు.మానవుల ఆరోగ్యదృష్ట్యా వ్యవసాయంలో పలు మార్పులు చోటుచేసుకుంటాయని అన్నారు.ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ ఖాదర్‌వలీ తృణదాన్యాలపైన అనేక ప్రయోగాలు చేసినందుకు భారత ప్రభుత్వం తనకు పద్మశ్రీ అవార్డుతో గౌరవించిందని గుర్తుచేశారు.2023ని మిల్లెట్ ఏడాదిగా ఐక్యరాజ్య సమితి ప్రకటించడం వెనుక డాక్టర్ ఖాదర్‌వలీ కృషి ఎంతో ఉందన్నారు.ఫుడ్ టెక్నాలజీ వ్యవసాయ విభాగాల విద్యార్థులు తమ ఆలోచనలను ఆ దిశగా మార్చుకోవాలన్నారు.అనంతరం డాక్టర్ ఖాదర్‌వలీని కెఎల్ యూనివరి ్సటీ అధ్యాపకులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఒడాక్టర కెఎస్ జగన్నాధరావు,వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ,వ్యవసాయ విభాగ డైరెక్టర్ డాక్టర్ రత్నప్రసాద్,ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



## వాలంటీర్స్ నియామకానికి నోటిఫికేషన్ జారీ

**అద్దంకి , మార్చి, 27 ప్రభాతవార్త :** అద్దంకి మండలంలోని నాలుగు గ్రామ పంచాయతీల పరిధిలో ఖాళీగా వున్న 5 వాలంటీర్ల పోస్టుల భర్తీ కొరకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసినట్లు అద్దంకి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్యుమ్న కుమార్ తెలిపారు. చక్రాయపాలెంలో 1, మోదేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పేరాయపాలెం 1, కుంకుబాడు 2, వెంకటాపురం 1, ఆయా గ్రామాలలో 5 వాలంటీర్ల పోస్టు ఖాళీగా వున్నట్లు ఎంపిడిఓ తెలిపారు. వీటి భర్తీకొరకు నోటిఫికేషన్ జారీ కాగ, ఎఫ్రియల్ 11లోపు ఆన్‌లైన్‌లో అర్హులైన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని ఎఫ్రియల్ 17వ తేదిన అర్హులైన అభ్యర్థులను ఇంటర్వ్యూ చేయనున్నట్లు, ఎఫ్రియల్ 25వ తేదిన అభ్యర్థులను ఎంపిక చేసి, మే 3వ తేదిన ఎంపిక చేసిన అభ్యర్థులకు కాల్ లెటర్‌లు ఇవ్వనున్నట్లు ఆయా ఖాళీ పోస్టులకు ఎంపిక చేయబడిన వారు మే 4వ తేదిన విధులలో చేరవలసి వుంటుందని ఎంపిడిఓ తెలిపారు.

## ప్రతి గడపకు సంక్షేమాన్ని అందించిన ఘనత వైకాపాదే

**కొరిశపాడు , మార్చి, 27 ప్రభాతవార్త :** ప్రతి గడపకు సంక్షేమాన్ని అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని పి. గుడిపాడు గ్రామములో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన బాచిన కృష్ణచైతన్య గ్రామములో గడప గడప కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ఆయా గృహాల వారికి ప్రభుత్వం నుండి వివిధ పథకాల ద్వారా చేకూరిన లబ్దిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ సర్పంచ్ తాడి ఆదిలక్ష్మి, ఎంపిపిసాధినేని ప్రసన్నాకుమారి, వైసిపి నాయకులు జంపు హరిబాబు, రావి శ్రీధర్, కృష్ణ, సోమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, కొనసాగింపుకు జగనన్నను మరో సారి సిఎంను చేయాలి

**జె.పంగులూరు , మార్చి, 27 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలను కొనసాగించేందుకు మరోసారి జగనన్నను ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసే బాధ్యత అక్క చెల్లిలదేనని అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పంగులూరులో మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా పథకాన్ని సంబంధించిన చెక్కును బాచిన కృష్ణచైతన్య మహిళలకు అందజేశారు. 99శాతం హామీలను అమలు చేసి, దేశంలోనే జగనన్న ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలబడ్డారని ఆయన అన్నారు. మాజీ శాసనసభ్యులు డాక్టర్ బాచిన చెంచు గరటయ్య, పార్టీ కన్వీనర్ యర్రం శ్రీనివాసరెడ్డి, కె. రవికుమార్, గాయత్రి, జడ్‌పిటిసి సభ్యులు రాయిన ప్రమీల, ఎంపిపి టి. నాగమ్మ, పాల్గొన్నారు.





## నేను చేసిన పనికి మా నాన్న హెచ్‌ఐవి టెస్ట్ చేయించాడు - శిఖర్ ధావన్

**న్యూఢిల్లీ:** టీనేజ్ వయసులో తాను చేసిన ఓ తింగరి పనికి తన తండ్రి చితక్కొట్టాడని టీమిండియా వెటరన్ ఓపెనర్ శిఖర్ ధావన్ అన్నాడు. హెచ్‌ఐవి టెస్ట్ కూడా చేయించాడని గుర్తు చేసుకున్నాడు. పేలవ ఫామ్, యువ ఆటగాళ్లు సత్తా కనబరచడంతో టీమిండియాకు దూరమైన శిఖర్ ధావన్ ఐపిఎల్ 2023 సీజన్ పైనే నమ్మకం పెట్టుకున్నాడు. ఈ సీజన్‌లో సత్తా చాటి మళ్లీ టీమిండియాలోకి రీ ఎంట్రీ ఇవ్వాలని, వన్డే ప్రపంచకప్ ఆడి ఆటకు వీడ్కోలు పలకాలని ప్రణాళికలు రచిస్తున్నాడు. తాజాగా ఓ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో శిఖర్ ధావన్ ఆటతో పాటు వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. తనకు టాటూస్ వేసుకోవడం చిన్నప్పటి నుంచి ఇష్టమని, ఓసారి తన తల్లిదండ్రులకు తెలియకుండా టాటూ వేసుకున్నందుకు తన తండ్రి చితక్కొట్టాడని తెలిపాడు. టాటూల వల్ల లేని పోని రోగాలు వస్తాయని, హెచ్‌ఐవి టెస్ట్ కూడా చేయించాడని గుర్తు చేసుకున్నాడు. నాకు 14,15 ఏళ్ల వయసు ఉన్నప్పుడు మా కుటుంబ సభ్యులకు తెలియకుండా నా వీపు మీద టాటూ వేయించుకున్నాను. 3,4 నెలలు గడిచిన తర్వాత ఓ రోజు నా టాటూను మా నాన్న చూశాడు. తీవ్ర ఆగ్రహానికి గురైన ఆయన చితక్కొట్టాడు. టాటూల వల్ల లేని పోని రోగాలు వస్తాయని భయపెట్టాడు. ఆయన మాటలతో నేను కూడా చాలా భయపడ్డాను. నేను భయపడుతున్నది తెలుసుకున్న మా నాన్న హెచ్‌ఐవి టెస్ట్ చేయించారు. అదృష్ట వశాత్తు నెగటివ్ వచ్చింది. ఇక నేను మొదటగా వేసుకున్న టాటూ తేలు బొమ్మ. అప్పుడు నా ఆలోచన అలాగే ఉండేది. ఆ తర్వాత దాని మీద డిజైన్ వేయించాను. నా చేతి మీద శివుడి టాటూ వేయించుకున్నాను. అలానే అర్జునుడి టాటూకూడా వేయించుకున్నానని తెలిపారు.

# భారీ ఈవెంట్ ప్లాన్ చేస్తున్న కెకెఆర్



## కొత్త కెప్టెన్ పేరు ప్రకటన కూడా అప్పుడే

**ముంబయి:** అభిమానులతో ఐపిఎల్ ముందే ఇంటరాక్ట్ అవడం కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రత్యేకంగా ఈవెంట్ నిర్వహించింది. ఈ విషయం మరిచిపోయేలోపే మరో ఫ్రాంఛైజీ కూడా భారీ ప్రోగ్రాం కోసం ఏర్పాట్లు చేస్తోందని తెలుస్తోంది. అదే కోల్‌కతా నైట్ రైడర్స్. ఈ జట్టు కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ వెన్నునొప్పితో బాధ పడుతున్న సంగతి తెలిసిందే. ఈ నొప్పి కారణంగా అతను ఐపిఎల్‌కు కూడా దూరమయ్యేలా ఉంది పరిస్థితి. దీంతో ఆ జట్టుకు కొత్త కెప్టెన్ అవసరం ఏర్పడింది. అయ్యర్ వెన్ను నొప్పికి సర్జరీ అవసరం అని వైద్యులు చెప్తున్నారట. దీంతో అతను కనుక సర్జరీ చేయించుకుంటే కనీసం ఆరేడు నెలలు ఆటకు దూరమయ్యే అవకాశం ఉంది. అప్పుడు కేవలం ఐపిఎల్ మాత్రమే కాదు, డబ్ల్యూటిసి ఫైనల్ కూడా అతను ఆడటం జరగదు. ఈ ఏడాది చివర్లో జరిగే వన్డే వరల్డ్ కప్‌లో ఆడటం కూడా అనుమానమే. ఈ క్రమంలోనే అయ్యర్ సర్జరీకి దూరంగా ఉండాలని అనుకుంటున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. ఏదేమైనా అయ్యర్ ఈ ఏడాది ఐపిఎల్ మొత్తం ఆడటం మాత్రం జరిగేలా లేదు. సర్జరీ చేయించుకుంటే పూర్తిగా ఐపిఎల్‌కు దూరం అవుతాడు. లేదంటే తొలి సగం మ్యాచుల్లో ఆడటం కుదరదు. ఈ క్రమంలోనే కెకెఆర్ కొత్త కెప్టెన్‌గా ఎవర్ని నియమించాలని ఆ ఫ్రాంఛైజీ తెగ ఆలోచిస్తోంది. టీమిండియా ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్, విండీస్ ప్లేయర్లు సునీల్ నరైన్, ఆండ్రీ రస్సెల్ పేర్లను కెకెఆర్ యాజమాన్యం పరిగణనలోకి తీసుకుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో తమ జట్టు కొత్త కెప్టెన్ ఎవరో ప్రకటించేందుకు కెకెఆర్ ఒక భారీ ఈవెంట్ ప్లాన్ చేస్తోందని తెలుస్తోంది. ఈ కార్యక్రమంలోనే కెకెఆర్ కొత్త కెప్టెన్ పేరును ప్రకటిస్తారట. ఈ వేడుకలకు కెకెఆర్ యజమాని, బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ కూడా హాజరవుతారని వార్తలు వినిపిస్తున్నాయి. చాలాకాలం గ్యాప్‌తర్వాత మళ్లీ హోం, ఎవే ఫార్మాట్లో ఐపిఎల్ జరుగుతోంది. దీంతో అభిమానులు కూడా తమ ఫేవరెట్ టీమ్స్‌ను వాళ్ల హోం గ్రౌండ్‌లో చూసేందుకు ఉత్సాహం చూపుతున్నారు.

## చేపాక్‌లో సీట్లకు పెయింట్ వేస్తున్న ధోనీ



**చెన్నై:** దాదాపు ఏడాది గ్యాప్ తర్వాత టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ మళ్లీ మైదానంలో అడుగు పెట్టేందుకు రెడీ అవుతున్నాడు. 2019 తర్వాత మళ్లీ ఈ సారి ఐపిఎల్‌ను హోం, ఎవే ఫార్మాట్‌లో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో మళ్లీ తన అభిమాన చెపాక్ స్టేడియంలో బరిలో దిగేందుకు ధోనీ చాలా ఉత్సాహంగా ఉన్నాడు. ఈ క్రమంలో అతను చేస్తున్న చిన్న చిన్న తమాషా పనులను చెన్నై సూపర్ కింగ్స్ తమ ట్విటర్‌లో పంచుకుంటోంది. ఐపిఎల్ కోసం అందరికన్నా ముందు ప్రాక్టీస్ మొదలుపెట్టిన ప్లేయర్ ధోనీనే. ఈ క్రమంలోనే స్టేడియంలోని కొన్ని సీట్లకు ధోనీనే స్వయంగా ఎల్లో పెయింట్ వేశాడు. చిన్న పెయింట్ డబ్బా తీసుకుని, సీట్లకు స్ప్రే పెయింట్ వేస్తూ కనిపించాడు. ఈ వీడియోను తమ సోషల్ మీడియాలో పంచుకున్న చెన్నై సూపర్ కింగ్స్ ఇది కచ్చితంగా ఎల్లోవే ఏప్రిల్ మూడు కోసం వెయిట్ చేస్తున్నాం అని ట్వీట్ చేసింది. ఈ ఐపిఎల్ సీజన్‌లో తొలి మ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్, గుజరాత్ టైటాన్స్ జట్లు పోటీ పడనున్నాయి. అయితే ఈ మ్యాచ్ జరిగేది చెన్నైలో కాదు అహ్మదాబాద్‌లో. మార్చి 1న జరిగే ఈ మ్యాచ్‌లో ధోనీ బరిలోదిగినా కూడా అది తమ చెన్నై ఫ్యాన్స్ ముందుకాదు. ఆ తర్వాత అంటే ఏప్రిల్ 3న చెన్నై జట్టు లక్నో సూపర్ జెయింట్స్‌తో చెపాక్‌లో తలపడుతుంది. ఈ మ్యాచ్ కోసమే స్టేడియాన్ని ముస్తాబు చేస్తున్నారు. ధోనీ కూడా సీట్లకు పెయింట్ వేసి తనకు ఇచ్చిన స్ప్రే పెయింట్ డబ్బా పని చేస్తోందని చెప్పడం వీడియోలో కనిపిస్తుంది. ధోనీ గతేడాది చెన్నై తరఫున ఫర్వాలేదనిపించాడు. మొత్తం 14 మ్యాచ్‌లు ఆడిన అతను 123.40 స్ట్రైకరేటు, 33.14 సగటుతో 232 పరుగులు చేశాడు.



## మా ఇద్దరిలో విరాట్ డాన్స్ అదరగొడతాడు: అనుష్క

**న్యూఢిల్లీ:** స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి డ్యాన్స్ అదరగొడతాడని ఆయన సతీమణి అనుష్కశర్మ వెల్లడించింది. ఇటీవల ముంబయిలో జరిగిన ఇండియన్ స్పోర్ట్స్ ఆనర్స్ కార్యక్రమంలోపాల్గొన్నారు విరాట్, అనుష్క. ఆ కార్యక్రమంలో వారిద్దరు ఆసక్తికర రాపిడ్‌ఫైర్‌ను ఎదుర్కొన్నారు. డ్యాన్స్ ఫ్లోర్‌పై ఎవరి ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది అని ప్రశ్నించగా విరాట్‌ను చూపించింది అనుష్క. ఆమె సమాధానానికి కోహ్లి ఆశ్చర్యపోయాడు. నేను డ్యాన్స్ బాగా చేస్తానా? అని అడిగాడు. దానికి ఆమె అవునని చెప్పింది. ఈ సందర్భంగా తన పాత రోజులను గుర్తుచేసుకున్నాడు విరాట్. ఏదైనా పార్టీకి వెళ్లాక మద్యం సేవిస్తే డ్యాన్స్ చేస్తాను. కానీ పార్టీకి హాజరైన వారు నేను అక్కడ ఉండాలని కోరుకోరు. దాన్ని నేను పట్టించుకోను. ఇకపై మాత్రం తాగను అని తెలిపాడు. నార్వేకు చెందిన అబ్బాయిల డ్యాన్స్ గ్రూప్ క్విక్‌స్టైల్‌తో ఇటీవల విరాట్ బ్యాట్ పట్టి చేసిన డ్యాన్స్ నెట్టింట వైరల్‌గా మారిన విషయం తెలిసిందే.





## రాజస్థాన్ బౌలింగ్ దళంలో ప్రసిద్ధ్ స్థానంలో సందీప్ శర్మ

**ముంబయి:** పదహారో సీజన్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు ముందు రాజస్థాన్ రాయల్స్ బౌలింగ్ యూనిట్‌ను పటిష్టం చేసుకుంది. స్టార్ పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ స్థానంలో అనుభవజ్ఞుడైన స్వింగ్ బౌలర్ సందీప్‌శర్మను తీసుకుంది. ప్రసిద్ గాయం కారణంగా ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. దాంతో అతని ప్లేస్‌లో కుడి చేతివాటం ఫాస్ట్‌బౌలర్ అయిన సందీప్‌ను జట్టులోకి తీసుకుంది. సందీప్‌కు ఐపిఎల్‌లో పది సీజన్లు ఆడిన అనుభవం ఉంది. గతంలో అతను పంజాబ్‌కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లకు ఆడాడు. పవర్ ప్లేలో తన స్వింగ్ బౌలింగ్‌తో బ్యాటర్లను ఇబ్బంది పెడతాడు. 2014లో సందీప్ మెరుగైన ప్రదర్శన చేశాడు. పంజాబ్ కింగ్స్‌కు ఆడిన అతను ఆ సీజన్‌లో 18 వికెట్లు నేలకూల్చాడు. 2016, 17 సీజన్లలోనూ ఈ పేసర్ 15,17 వికెట్లతో సత్తా చాటాడు. 2022 మినీ వేలంలో రూ.10 కోట్లకు ప్రసిద్‌ను కొనుగోలు చేసింది. గత సీజన్‌లో అతను రాజస్థాన్ తరఫున అత్యధిక వికెట్లు తీశాడు. 17 మ్యాచ్‌ల్లో ప్రసిధ్ 19 వికెట్లు పడగొట్టాడు. ఈ సీజన్ ఆరంభం నుంచే సత్తా చాలాలనుకుంటున్న రాజస్థాన్‌కు షాకింగ్ న్యూస్. బంగ్లాదేశ్ క్రికెటర్లు లిట్టన్‌దాస్, షకిబుల్ హసన్ ఈ సీజన్‌లో ఆడేది అనుమానమే. కారణం ఏమిటంటే వీళ్లకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇంకా ఇవ్వలేదు. ఏప్రిల్ 4,8 మధ్య ఐర్లాండ్‌తో టెస్టు మ్యాచ్ ఉన్నందున ఈ స్టార్ ప్లేయర్స్‌కు ఎన్‌వోసి ఇవ్వడం లేదని బిసిబి ప్రెసిడెంట్ నజ్ముల్ హసన్ తెలిపారు. దాంతో మ్యాచ్ విన్నర్ అయిన ఆల్‌రౌండర్ షకిబ్ సేవల్ని రాజస్థాన్ కోల్పోయే ఛాన్స్ ఉంది. పదిహేనో సీజన్‌లో సంజూశాంసన్ కెప్టెన్సీలో అదరగొట్టిన రాజస్థాన్ రాయల్స్ రన్నరప్‌గా నిలిచింది. హార్దిక్ పాండ్యా సారథ్యంలోని గుజరాత్ టైటన్స్ చేతిలో ఫైనల్లో అనూహ్యంగా ఓటమిపాలైంది. దాంతో ఈ సారి కప్పు కొట్టాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతోంది. పదహారో సిజన్ ఐపిఎల్ మార్చి 31న మొదలుకానుంది. డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ జట్ల మధ్య తొలి మ్యాచ్ జరగనుంది.

## పసివాడిని కాపాడిన కెప్టెన్

**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో గాయాలు చాలా సహజం. కానీ ఒక్కోసారి ఆటగాళ్లు తప్పనిసరి పరిస్థితుల్లో గాయాలపాలు అవ్వాల్సి వస్తుంది. తాజాగా సౌతాఫ్రికా, వెస్టిండీస్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇలాంటి ఘటనే జరిగింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ జట్టు 20 ఓవర్లలో 258 పరుగుల భారీ స్కోరు చేసింది. భారీ లక్ష్య ఛేదనలో బరిలో దిగిన సఫారీలకు కూడా అదిరిపోయే ఆరంభం లభించింది. క్వింటన్ డీకాక్ 43 బంతుల్లో సెంచరీతో చెలరేగాడు. ఈ క్రమంలో ఇన్నింగ్స్ మూడో ఓవర్లో అకీల్ హొస్సేన్ వేసిన బంతిని లాంగాఫ్ వైపుగా డీకాక్ బాదాడు. దీన్ని ఆపేందుకు విండీస్ కెప్టెన్ రావ్‌మెన్ పావెల్ వేగంగా పరుగు తీశాడు. డైవ్ చేస్తే బంతి బౌండరీ వెళ్లకుండా ఆపే అవకాశం కనిపించింది. కానీ పావెల్ డైవ్ చేయలేదు. ఎందుకంటే బంతిని పట్టుకోవడానికి ఐదేళ్ల పసివాడు బౌండరీ లైన్ దగ్గరకు వచ్చి ఉన్నాడు. తను డైవ్ చేస్తే ఆ పసివాడిని ఢీకొట్టడం ఖాయమని పావెల్‌కు అర్థమైంది. దీంతో డైవ్ చేయకుండా పరుగును ఆపే ప్రయత్నం చేశాడు. కానీ అప్పటికే చాలా వేగంగా వస్తుండటంతో అతను పూర్తిగా కంట్రోల్ చేసుకోలేకపోయాడు. అయితే పిల్లవాడికి తగలకుండా పసివాడి పైనుంచి ముందుకు దూకాడు. ఈ క్రమంలో వెనుక ఉన్న ఎల్‌ఇడిలను బలంగా తాకాడు. అక్కడితో ఆగకుండా వాటిపై నుంచి అవతలకు వెళ్లి, అక్కడ ఉన్న స్టీల్ పైపులకు కూడా ఢీకొట్టాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది.

## స్వల్పంగా తగ్గిన పసిడి ధరలు

**ముంబై, మార్చి 27:** విపరీతంగా పెరుగుతున్న బంగారం ధరలు అప్పుడప్పుడు కాస్త తగ్గుముఖం కూడా పడుతున్నాయి. తాజాగా బంగారం ధరలలో సోమవారం కాస్త తగ్గుదల నమోదైంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.140తగ్గగా, 24క్యారెట్లకు రూ.150తగ్గింది. భారతదేశంలో బంగారం ధర 10 గ్రాములు 22 క్యారెట్లకు రూ.54,710 వద్ద ట్రేడవుతోంది. 10 గ్రాముల 24 క్యారెట్లకు రూ.59,690 వద్ద ట్రేడవుతోంది. ఇక హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,710గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,690గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,900లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,880గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,710గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,690గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,800లుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.59,780గా ఉంది. ఇక కోల్‌కతాలో 10 గ్రాముల 22 క్యారెట్లధర రూ.54,710గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,690గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,710గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,690గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.55,350గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.60,400లుగా ఉంది. అదే విధంగా తమిళనాడులోని కోయంబత్తూరు, మధురై, సేలం, వేలూరు, తిరుచ్చి, ఈరోడ్ 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.60,400లుగా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.55,350గా ఉంది.



## ఫస్ట్ సిటిజన్స్ చేతికి సిలికాన్ వ్యాలీ బ్యాంకు!

**వాషింగ్టన్, మార్చి 27:** యావత్ ప్రపంచాన్ని ఒక్కసారిగా ఆందోళనలోకి నెట్టింది అమెరికాకు చెందిన సిలికాన్ వ్యాలీ బ్యాంకు. అయితే దీనిని కాపాడేందుకు అమెరికా సెంట్రల్ బ్యాంకు అనేక చర్యలు చేపట్టిన విషయం విదితమే. డిపాజిటర్ల సొమ్ముకు కూడా గ్యారెంటీ ఇచ్చింది అక్కడి ప్రభుత్వం. ఈ క్రమంలో కంపెనీ చేతులు మారుతోంది. స్టార్టప్‌కంపెనీలతో ఎక్కువగా వ్యాపారాన్ని నిర్వహిస్తున్న అమెరికాలో 16వ అతిపెద్ద సిలికాన్ వ్యాలీ చేతులు మారిపోయింది. నిధుల కొరతతో కుప్ప కూలిన ఈ బ్యాంకును ఫస్ట్ సిటిజన్స్ చేజిక్కించుకుంది. దీనికి ముందు రెండు సంస్థల మధ్య చర్చలు తారా స్థాయికి చేరాయని, త్వరలోనే డీల్ జరగవచ్చని కూడా తెలిసింది. తాజా డీల్ సిలికాన్ వ్యాలీ బ్యాంకు ఖాతాదారుల్లో కొత్త ఆనందాన్ని కలిగిస్తోంది. ఫస్ట్ సిటిజన్, సిలికాన్ వ్యాలీ బ్యాంకుల మధ్య జరిగిన డీల్ ప్రకారం కుప్పకూలిన ఎస్‌విబి డిపాజిట్లు, రుణాలను చేతులు మారాయి. సిలికాన్ వ్యాలీ బ్యాంకు దివాలా తీసిన తర్వాత దానిని సొంతం చేసుకునేందుకు ఫస్ట్ సిటిజన్స్ బ్యాంకు తన బిడ్‌ను సమర్పించింది. తాజా చర్చల తర్వాత సమస్యాత్మక సిలికాన్ వ్యాలీ బ్యాంకు ఫైనాన్షియల్ గ్రూప్‌కు చెందిన అన్ని డిపాజిట్లు, రుణాలను పొందేందుకు ఫస్ట్ సిటిజన్స్ బ్యాంకు అండ్ ట్రస్ట్ అంగీకరించిందని కూడా ఒక నివేదిక వెల్లడించింది. సిలికాన్ వ్యాలీ బ్యాంకుకు చెందిన సుమారు 72 బిలియన్ డాలర్ల ఆస్తులను 16.5 బిలియన్ల తగ్గింపుతో కొనుగోలు ఒప్పందం జరిగిందని సమాచారం. మార్చి 10 నాటికి సిలికాన్ వ్యాలీ బ్యాంకు, నేషనల్ అసోసియేషన్ దాదాపుగా 167 బిలియన్ డాలర్ల విలువైన ఆస్తులతో పాటు 119 బిలియన్ డాలర్ల డిపాజిట్లకు కలిగి ఉన్నాయి. ప్రస్తుతం సిలికాన్ వ్యాలీ బ్యాంకును సొంతం చేసుకున్న అమెరికా బ్యాంకు ఫస్ట్ సిటిజన్స్ దేశంలో 30వ అతిపెద్ద బ్యాంకుగా తెలుస్తోంది. దీనికి అమెరికాలోని 22 రాష్ట్రాల్లో మొత్తంగా 500 కంటే ఎక్కువ బ్యాంకు శాఖలున్నాయి.




## దూసుకెళ్తున్న ఆకాశ ఎయిర్‌లైన్స్

**ముంబై, మార్చి 27:** దివంగత భారత స్టాక్ మార్కెట్ బిగ్ బుల్ రాకేష్ ఝున్‌ఝున్‌వాలా డ్రీమ్ ప్రాజెక్ట్ ఆకాశ ఎయిర్. తక్కువ ఖర్చులో విమానాయానం చేయాలనుకునే బడ్జెట్ ప్రయాణికుల కోసం దీనిని ప్రారంభించిన విషయం విదితమే. భారత విమానయాన రంగంలో అడుగుపెట్టిన యేడాదిలోనే సంస్థ తనదైన గుర్తింపును తెచ్చుకుంటోంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ విడుదల చేసిన ఫిబ్రవరి నెలవారీ గణాంకాల ప్రకారం, ఆకాశ ఎయిర్ మార్కెట్ వాటా 3 శాతానికి చేరుకుంది. మార్చి చివరి నాటికి 18 ఎయిర్‌క్రాఫ్ట్‌లను చేర్చాలని భావించిన ఎయిర్‌లైన్ సంస్థ ప్రస్తుతం 19వ విమానాలను కలిగి ఉంది. ప్రస్తుతం దేశీయ విమానయానంలో అగ్రగామిగా ఉన్న ఇండిగో ఆగస్టు 4, 2006లో ప్రారంభం కాగా, ఆకాశ ఆగస్టు 7, 2022లో కార్యకలాపాలను ప్రారంభించాయి. అప్పట్లో ఇండిగోలో స్టార్టప్ టీమ్‌లో భాగమై ఆదిత్య ఘోష్ ఇప్పుడు ఆకాశలో పనిచేస్తున్నారు. కార్యకలాపాలు ప్రారంభించిన కొత్తలో తొలి యేడాది ఇండిగో కేవలం 2.6 శాతం మార్కెట్ వాటాను సంపాదించుకోగలిగింది. తాజాగా ఆకాశ దానిని అధిగమించి మొదటి యేడాదిలోనే కస్టమర్లకు మరింతగా చేరువైందని గణాంకాలు చెబుతున్నాయి. ఇండిగో ప్రస్తుతం 75 కంటే ఎక్కువ దేశీయ గమ్యస్థానాలకు, ప్రపంచవ్యాప్తంగా మొత్తం 100 గమ్యస్థానాలకు తన విమానాలను నడుపుతోంది. భారత విమానయాన రంగాన్ని మార్చి 2007 నుంచి ఒక్కసారి వెనక్కి తిరిగి గమనిస్తే, ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఎయిర్ ఇండియాతో విలీనం చేయబడింది. ప్రస్తుతం ఆ సంస్థ తిరిగి తమ ఒరిజినల్ ఓనర్ అయిన టాటాల చేతికి తిరిగి చేరుకుంది.

## సగానికి పడిపోయిన ట్విట్టర్ విలువ

**వాషింగ్టన్, మార్చి 27:** టెస్లా అధినేత, ప్రపంచకుబేరుల్లో ఒకడైన ఎలాన్ మస్క్ ఐదు నెలల క్రితం సామాజిక మాధ్యమ వేదిక అయిన ట్విట్టర్‌లో మెజారిటీ వాటా కొనుగోలు చేశారు. నాడు ట్విట్టర్‌కు 44 బిలియన్ డాలర్లు అంటే రూ.3.6 లక్షల కోట్లు విలువ కట్టారు. ఒక్కో షేరుకు 54.20 డాలర్లు ఆఫర్ చేశారు. టెస్లా మాదిరే ట్విట్టర్ దశ తిరిగిపోతుందని కొందరు భావిస్తే, మస్క్ మనస్తత్వానికి ట్విట్టర్ తగదని కొందరు నిపుణులు నాడు అభిప్రాయం వ్యక్తం చేశారు. ట్విట్టర్ కొనుగోలు చేసిన మొదటి రోజు నుంచే మస్క్ దాన్ని పూర్తి ప్రక్షాళనపై దృష్టిపెట్టారు. సగానికి పైగా ఉద్యోగులను గెంటేశారు. ఒక్కరితోనే రెండింతల పని చేయించుకోవడం మొదలుపెట్టారు. భారత్‌లో ఒకటి మినహా, మిగిలిన కార్యాలయాలను మూసివేశారు. మొత్తంగా నష్టాలను తగ్గించే చర్యలు తీసుకున్నారు. దీంతో కీలకమైన మానవ వనరులు కూడా దూరమయ్యాయి. ఐదు నెలలు తిరిగేసరికి ట్విట్టర్ విలువ ప్రస్తుతం 20 బిలియన్ డాలర్లు అని స్వయంగా ఎలాన్ మస్క్ ప్రకటించారంటే ఆసక్తి కలగకమానదు. అంటే నాడు మస్క్ చెల్లించిన దానితోపోలిస్తే సగానికిపైగా విలువ హరించుకుపోయింది. నిపుణుడైన సిఇఒను నియమించకుండా ట్విట్టర్ బాధ్యతలన్నీ తన నెత్తినే వేసుకుని, ఒంటెత్తు పోకడలు పోతున్న మస్క్‌కు మార్కెట్ సరైన సమాధానం చెప్పిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ట్విట్టర్ ప్రస్తుత విలువ 20 బిలియన్ డాలర్లు అంటూ ఉద్యోగులకు పంపిన మెయిల్‌లో మస్క్ పేర్కొన్నట్లు పేర్కొంది. స్టాక్ ఆప్షన్ కార్యక్రమాన్ని ప్రకటిస్తూ, సంస్థ విలువ గురించి మస్క్ ప్రస్తావించారు. మస్క్ ట్విట్టర్‌ను సొంతం చేసుకున్న తర్వాత పెద్ద పెద్ద ప్రకటనదారులు దూరమయ్యారు. దీంతో సంస్థకు భారీ ఆదాయం రాకుండా గండిపడింది. కష్టమే అయినా, ట్విట్టర్‌ను 250 బిలియన్ డాలర్ల విలువకు తీసుకెళ్లే మార్గంలోనే ఉన్నట్లు మస్క్ ప్రకటించారు. అంటే ఇక్కడి నుంచి ట్విట్టర్ షేరు పది రెట్లకుపైగా పెరగాల్సి ఉంటుంది.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ట్రేడింగ్‌ను ప్రారంభించిన మార్కెట్లు కాసేపటికే కొనుగోళ్ల అండతో లాభాల్లోకి మళ్లాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు సూచీలపై ప్రభావం చూపాయి. ఐరోపా మార్కెట్లు మధ్యాహ్నం లాభాలతో ప్రారంభమయ్యాయి. మరోవైపు సిలికాన్ వ్యాలీ బ్యాంకును ఫస్ట్ సిటిజన్ బ్యాంకు కొనుగోలుచేయనుందన్న వార్తలు కూడా మార్కెట్‌కు ఊతమిచ్చింది. చివరికి సెన్సెక్స్ 126.76 పాయింట్లు లాభపడి 57,653.86 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 40.65 పాయింట్లు లాభపడి 16,985.70 పాయింట్ల వద్ద నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, ఎస్‌బిఐ, కోటక్ మహీంద్రా బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. విద్యుత్ సరఫరా, పంపిణీకి సంబంధించి ఎల్‌అండ్‌టికి రూ.2,500 కోట్లు విలువ చేసే ప్రాజెక్టులు లభించాయి. దీంతో ఆరంభంలో షేరు భారీగా పెరిగింది. చివరికి లాభాల స్వీకరణతో షేరు విలువ రూ.15.25 నష్టపోయి రూ.2,150 వద్ద నిలిచింది.



# వాణిజ్యం

## బ్యాంకులకు సుప్రీం ఝలక్

**న్యూఢిల్లీ, మార్చి 27:** బ్యాంకులు ఏదైనా ఖాతాను మోసపూరితమైనదిగా వర్గీకరించడానికి ముందు రుణగ్రహీతకు తన వాదనలు వినిపించే హక్కు ఉందని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఈ విషయంలో సహజ న్యాయ సూత్రాలను బ్యాంకులు తప్పక పాటించాలని, మోసానికి సంబంధించి ఇప్పటికే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా జారీ చేసిన మాస్టర్ సర్క్యులర్ చదవాలని ఈ సందర్భంగా పేర్కొంది. బ్యాంకులు ఎవరి ఖాతానైనా ఫ్రాడ్‌గా వర్గీకరించినట్లయితే, అది వారిపై క్రిమినల్ చర్యలకు దారితీస్తుందని, తద్వారా ఆ రుణగ్రహీత ఎక్కడా లోన్స్ పొందేందుకు వీలులేకుండా 'బ్లాక్‌లిస్ట్' కావడానికి దారితీస్తుందని కోర్టు పేర్కొంది. అందువల్ల రుణగ్రహీతలకు ప్రధాన ఆదేశాల ప్రకారం విచారణ అవకాశం ఇవ్వాలని సుప్రీం ధర్మాసనం వెల్లడించింది. అయితే నమోదు చేయడానికి ముందు అవకాశం ఇవ్వవలసిన అవసరం లేదన్న కోర్టు అకౌంట్‌ను మోసపూరితమైనదిగా వర్గీకరించడానికి, ఏకపక్షంగా వ్యవహరించకుండా ఉండేందుకు బ్యాంకులు తమ నిర్ణయంపై సహేతుకమైన ఉత్తర్వులను తప్పనిసరిగా జారీచేయాలని తన తీర్పులో పేర్కొంది. బ్యాంకింగ్ రెగ్యులేటర్ ఆర్‌బిఐ దీనికి సంబంధించి 2016లో ఒక మాస్టర్ సర్క్యులర్ జారీచేసింది. ఉద్దేశపూర్వక ఎగవేతదారుల ఖాతాలను మోసపూరితమైనదిగా ఏకపక్షంగా వర్గీకరించడానికి బ్యాంకులను అనుమతించడంతో దీనిని వివిధ హైకోర్టుల్లో సవాలు చేశారు. అయితే 2021లో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఒక తీర్పుపై సుప్రీంకు అప్పీలుకు వెళ్లగా తాజా చర్చ వచ్చింది. బ్యాంకింగ్ రంగంలో మోసాలను గుర్తించేందుకు జారీచేసిన రిజర్వ్ బ్యాంకు సర్క్యులర్‌లోని క్లాజుల్లో సహజ న్యాయసూత్రాలు ఉండేలా చూడాలని తెలంగాణ హైకోర్టు ఆర్‌బిఐని ఆదేశించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14